మరవరాని మన చరిత్ర
రూ॥40/-
పేజీలు:40

నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిలప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్),
హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(అబిడ్స్),హిమాయత్‌నగర్,
కొండాపూర్, బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్
హన్మకొండ.

www.prajapaksham.in

ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★

సంపుటి 27, సంచిక: 32 | మంగళవారం | 16-07-2024 | హైదరాబాద్ Published from: Hyderabad, Khammam, Karimnagar, Mahabubnagar పేజీలు: 12 | ఖమ్మం : 8+8 | కరీంనగర్ : 8+8 | మహబూబ్‌నగర్ : 12 | వెల రూ. 5.00

విద్యుత్ సరఫరాకు అంతరాయం రావద్దు

రాష్ట్రంలో కుంభవృష్టి కురిసినా విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయాలు లేకుండా చూసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విద్యుత్ అధికారులకు స్పష్టం చేశారు. ఈదురుగాలులకు చెట్లు విరిగిపడే అవకాశం ఉండడంతో ముందుగానే వాటిని గుర్తించి తొలగించాలని డిప్యూటీ సిఎం ఆదేశించారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో విద్యుత్‌పై సమీక్ష సమావేశంలో ఉప ముఖ్యమంత్రితో పాటు ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, ఎన్‌పిడిసిఎల్ సిఎండి వరుణ్‌రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

● 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 13వ వరకు తీసుకున్న రుణాలకు వర్తింపు ● పంట రుణమాఫీ కోసం ప్రత్యేక వెబ్‌పోర్టల్ ● నేరుగా లబ్ధిదారుల ఖాతాలోనే నగదు జమ ● ఎన్‌హెచ్‌జి, జెఎల్‌జి, ఆర్‌ఎంజి, ఎల్‌ఇసిఎస్ రుణాలకు, రీషెడ్యూల్ చేసిన రుణాలకు మాఫీ వర్తించదు ● ఒక కుటుంబానికి రూ.2 లక్షలకు మించి రుణం ఉంటే ముందుగా బ్యాంకులకు చెల్లించాల్సిందే ● పంట రుణమాఫీ మార్గదర్శకాలు విడుదల

రూ.2లక్షల పంట రుణమాఫీకి...

మార్గదర్శకాలొచ్చాయ్

● రేషన్ కార్డు ప్రామాణికం ● కుటుంబానికి రూ.2 లక్షలు రుణమాఫీ

ప్రజాపక్షం / హైదరాబాద్

రైతుల పంట రుణాల మాఫీ మార్గదర్శకాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఒక్కో కుటుంబానికి రూ.2 లక్షల వరకు రుణ మాఫీ వర్తిస్తుందని ప్రకటించింది.2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 13వ తేదీ వరకు తీసుకున్న పంట రుణాలకు రుణ మాఫీ వర్తిస్తుందని వెల్లడించింది. రైతు కుటుంబం గుర్తింపునకు రేషన్ కార్డు ప్రామాణికమని స్పష్టం చేసింది. ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ సోమవారం ఉత్తర్వుల (జిఓ ఆర్‌టి 567) ను జారీ చేసింది. పంట రుణమాఫీ కోసం ప్రత్యేక వెబ్ పోర్టల్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. రుణమాఫీ నగదు నేరుగా లబ్ధిదారుల రుణ ఖాతాల్లోనే జమ కానుంది. ఆరోహణ క్రమంలో రుణమాఫీ సొమ్మును విడుదల చేస్తారు. ఎన్‌హెచ్‌జి, జెఎల్‌జి, ఆర్‌ఎంజి, ఎల్‌ఈసిఎస్ రుణాలకు, రీషెడ్యూల్ చేసిన రుణాలకు రుణ మాఫీ వర్తించదు. రుణమాఫీపై రైతుల సందేహాలను తీర్చడానికి ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయనున్నారు. రైతు సమస్యలు ఉంటే 30 రోజుల్లో పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ తరువాయి 2లో

గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పటిష్టపరచడానికి, వ్యవసాయ అభివృద్ధికి, రైతుల సంక్షేమాన్ని మెరుగుపర్చడానికి, పంట రుణాల మాఫీని ఒక అత్యవసర పెట్టుబడిగా ప్రభుత్వం గుర్తించింది. పంట రుణమాఫీ రైతులపై ఉన్న ఆర్థిక భారాన్ని తగ్గించి, వారు బ్యాంకుల నుండి తక్కువ వడ్డీపై కొత్త రుణాలు తీసు కోవడానికి, అధిక వడ్డీపై బయట రుణాలు తీసుకోకుండా ఉపయోగపడుతుంది. అధిక వడ్డీ రేట్ల ద్వారా తీవ్రతరం అయ్యే శాశ్వత రుణగ్రస్థత నుండి రైతులను కాపాడుతుంది.

భారీ నుంచి అతి భారీ వర్షాలు

వాతావరణ శాఖ హెచ్చరిక

ప్రజాపక్షం/హైదరాబాద్

తెలంగాణ వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. ఆగ్నేయ, పశ్చిమ బంగాళాఖాతంలో అల్పపీడనంతో పాటు షియర్ జోన్ ఏర్పడిన కారణంగా రాగల 5 రోజుల పాటు ఉత్తర, ఈశాన్య తెలంగాణ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, ఖమ్మం, తరువాయి 2లో

16 నుంచి 31 వరకు విద్యాశాఖలో బదిలీలు

ప్రజాపక్షం/హైదరాబాద్

విద్యాశాఖలో ఈ నెల 16 నుంచి 31 వరకు ఉద్యోగ,ఉపాధ్యాయ బదిలీ ప్రక్రియను ముగించనున్నారు. దీనికి సంబంధించి మార్గదర్శకాలను విడుదల చేస్తూ రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బి.వెంకటేశం సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. జూన్ 30, 2024 వరకు ఐదు సంవత్సరాలు ఒకే చోట పనిచేసినవారిని, కనీసంగా రెండు సంవత్సరాలుగా ఒకే చోట పనిచేస్తున్న వారిని బదిలీ చేయనున్నారు. 317 బాధితులకు పాత స్టేషన్ తరువాయి 2లో

'బిసి' కోటా పెంపుపై కార్యాచరణ

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వాహణకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలి

కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు నిలిచిపోకుండా చూడాలి

అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు

పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్ల అమలుకు ఇప్పటి వరకు అనుసరించిన విధానాలపై కాలక్రమ పట్టిక రూపొందించాలి. ఏవైనా సందేహాలు వస్తే మాజీ మంత్రి జానారెడ్డితో పాటు పంచాయతీరాజ్ శాఖ నిపుణులు, మాజీ ఉన్నతాధికారుల సలహాలు తీసుకోవాలి. చట్టపరమైన విషయాల్లో అడ్వకేట్ జనరల్‌తో చర్చించాలి. మిగతా రాష్ట్రాలు రిజర్వేషన్ల విషయంలో అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలి

- సిఎం రేవంత్‌రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్

బిసి రిజర్వేషన్ల పెంపు, స్థానిక సంస్థలకు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు నిలిచిపోకుండా త్వరగా ఎన్నికలను నిర్వహించే ందుకు అవసరమైన ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించా రు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి రిజర్వేషన్ల పెంపునకు సంబంధించి కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలన్నారు. పంచాయతీల ఎన్నికలకు సంబంధించి బిసి రిజర్వేషన్ల పెంపు అంశంపైన హైదరాబాద్‌లోని సచివాలయంలో సిఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ. సమావేశంలో రిజర్వేషన్ల పెంపు అంశంపై సుదీర్ఘ చర్చ జరిగింది. ఈ సందర్భంగా పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్ల అమలు, రాబోయే ఎన్నికల్లో వాటి పెంపునకు సంబంధించిన తదితర అంశాలను వెల్లడించాలని అధికారులకు సిఎం సూచించారు. గత పంచాయతీ ఎన్నికల అనుసరించిన విధానం, రానున్న పంచాయతీ ఎన్నికలకు సన్నద్ధమవుతున్న తీరును అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇప్పటికే కుల గణనకు ఆమోదం తెలిపినందున, దీని ఆధారంగా పంచాయతీ ఎన్నికలకు వెళ్తే ఎలా ఉంటుందని, అందుకు ఎంత సమయం తీసుకుంటారనే పలు అం శాలను సిఎం రేవంత్ రెడ్డి అధికారులను అడిగి తెలుసుకున్నారు. కర్నాటకలో 2015లో, బీహార్‌లో 2023లో కుల గణన చేశారని, ఆంధ్రప్రదేశ్‌లో కుల గణన తరువాయి 2లో

కాంగ్రెస్‌లోకి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

బిఆర్‌ఎస్ నేత గాలి అనిల్ కుమార్‌తో పాటు సిఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో చేరిక

ప్రజాపక్షం/హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీలోకి మరో బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే చేరారు. పటన్‌చెరువు నియోజకవర్గం బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సోమవారం సిఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. మహిపాల్‌రెడ్డితో పాటు జహీరాబాద్ లోక్ సభ నియోజకవర్గం నుంచి గత ఎన్నికల్లో పోటీ చేసిన గాలి అనిల్ కుమార్ కూడా చేరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో వారు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. సిఎం వారికి జెండాను కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాటా శ్రీనివాస్‌పై గూడెం మహిపాల్ రెడ్డి 7 వేల పైచిలుకు ఓట్ల మెజార్టీతో గెలిచారు. అలాగే, గత లోక్ సభ ఎన్నికల్లో జహీరాబాద్ నుంచి గాలి అనిల్ కుమార్ కుమార్ బిఆర్‌ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి మూడో స్థానంలో నిలిచారు.

03 ప్రభుత్వాన్ని కూల్చుతామంటే చూస్తూ ఊరుకోవాలా?: పొన్నం

'సెక్రటేరియట్ ముట్టడి' ఉద్రిక్తం

● పలువురి ఎఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకుల అరెస్ట్ ● పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్‌మెంట్ నిధులు విడుదల చేయాలని డిమాండ్

ప్రజాపక్షం / హైదరాబాద్

పెండింగ్ స్కాలర్‌షిప్స్, ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఎఐఎస్ఎఫ్ నిర్వహించిన 'చలో సెక్రటేరియట్ ముట్టడి' కార్యక్రమం ఉద్రిక్తతకు దారితీసింది. సచివాలయం సమీపానికి తరలివచ్చిన విద్యార్థి నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులకు, పోలీసులకు మధ్య తీవ్ర తోపులాట జరిగింది. అనంతరం వారిని అరెస్ట్ చేసి వివిధ పోలీస్‌స్టేషన్‌లకు తరలించారు. సచివాలయం చుట్టుపక్కల పెద్దఎత్తున పోలీసులు మోహరించినప్పటికీ ఆందోళనకారులు బిఆర్‌కెఆర్ భవన్ వద్దకు పలువురు రాగా, మరి కొందరు మింట్ కాంపౌండ్ వైపు నుంచి సచివాలయం వెనుక గేట్ వద్దకు రావడంతో వారందరినీ పోలీసులు అరెస్టు చేశారు. ఎన్నికల్లో గెలిచాక వెంటనే మొత్తం నిధులు విడుదల చేస్తామని చెప్పిన సిఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి వెంటనే పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు మొత్తం ఒకే సారి విడుదల చేయాలని, లేనట్లయితే అసెంబ్లీ సమావేశాలను సైతం అడ్డుకుంటామని ఎఐఎస్ఎఫ్ నాయకులు హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల కాకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. బకాయిలు మూడేళ్లుగా పెండింగ్‌లోనే ఉన్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొత్తం తరువాయి 8లో

అఫిడవిట్లు దాఖలు చేయండి

జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ ఆదేశం

విచారణకు మాజీ సిఎస్ సోమేశ్ కుమార్, స్మితా సబర్వాల్ సహా పలువురు ఐఎఎస్‌ల హాజరు

ప్రజాపక్షం / హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టులోని మూడు ఆనకట్టలకు సంబంధించిన అంశాలపై విచారణ చేస్తున్న జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ విధానపరమైన అంశాలపై దృష్టి సారించింది. ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన విధానపర నిర్ణయాలు, అమలు తీరు, నిర్మాణం, సంబంధిత అంశాలపై బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోని అప్పటి అధికారుల నుంచి కమిషన్ వివరాలు సేకరిస్తోంది. అందులో భాగంగా గతంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులుగా, నీటిపారుదల, ఆర్థికశాఖ బాధ్యతలు నిర్వర్తించిన అధికారులను జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ విచారణ చేసింది. ఇందులో భాగంగా సోమవారం నాడు కమిషన్ ముందు మాజీ సిఎస్ సోమేశ్ కుమార్, విశ్రాంత ఐఏఎస్ అధికారి రజత్ కుమార్, ఐఏఎస్ అధికారులు రామకృష్ణారావు, వికాస్‌రాజ్, స్మితా సబర్వాల్ హాజరయ్యారు. కాగా మాజీ సిఎస్ ఎస్‌కే జోషి వర్చువల్ విధానంలో హాజరయ్యారు. అప్పటి ప్రభుత్వ నిర్ణయాలు, సంబంధిత అంశాలపై అధికారుల నుంచి జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ వివరాలు తీసుకొంది. కొందరు నేరుగా తెలుపగా, మరి కొందరు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరాలు ఇచ్చారు. దీంతో వారందరినీ కూడా ఆయా వివరాలతో అఫిడవిట్లు దాఖలు చేయాలని జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ ఆదేశించింది. త్వరలోనే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఉన్నందున తనకు కొంత సమయం కావాలని ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు కమిషన్‌ను కోరారు. దీంతో ఆయనకు ఆగస్టు 5వ తేదీ వరకు గడువు ఇచ్చారు. కాగా ఇంకా మరి కొంత మంది అధికారులు కూడా కమిషన్ ముందు హాజరయ్యే అవకాశం ఉంది.

మేడిగడ్డ వద్ద కాళేశ్వరం ఎత్తిపోతలు వద్దన్నా వినలేదు : విద్యుత్ రంగ నిపుణులు రఘు

ఇదిలా ఉండగా.. ప్రాణహితచేవెళ్ల ప్రాజెక్టు తలపెట్టిన తుమ్మడిహట్టిని కాదని, మేడిగడ్డ వద్ద కాళేశ్వరం ఎత్తిపోతలకు చేపట్టడమే ప్రధాన తప్పు అని విద్యుత్ రంగ నిపుణులు, ఇంజనీర్ కె.రఘు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని ఆనకట్టలపై విచారణ చేస్తున్న జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ ముందు హాజరైన ఆయన 45 నిమిషాల పాటు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రాణహిత చేవెళ్ల మార్పు, మూడు బ్యారేజీల నిర్మాణం, నాణ్యత అంశాలు, పంప్ హౌస్‌లు మునక గురించి వివరించినట్లు తెలిపారు. ప్రాజెక్టు మార్పు వల్ల తెలంగాణ ప్రజలపై చాలా భారం పడిందని, ప్రతి ఏటా నిర్వహణ కూడా భారమే అని వివరించారు. మార్పుతో రెండు లక్షల ఎకరాల ఆయకట్టు కోల్పోయామని, వేల ఎకరాలు ప్రతి ఏటా ముంపునకు గురవుతోందని ఇంజనీర్ కె.రఘు వివరించారు. డిపిఆర్ ఆమోదానికి ముందే బ్యారేజీల నిర్మాణంతో డిజైన్లలో లోపాలు వచ్చాయని, బ్యారేజీ స్థలాల ఎంపికలో కూడా చాలా లోపాలు ఉన్నాయని సూచించామన్నారు. ఈపిసి తరువాయి 2లో

తగ్గిన ఎన్‌డిఎ బలం

రాజ్యసభలో 86కు పడిపోయిన బిజెపి సభ్యుల సంఖ్య

ఇండియా కూటమికి 87 మంది సభ్యుల మద్దతు

న్యూఢిల్లీ : రాజ్యసభలో అధికార బిజెపి బలం పడిపోయింది. గత శనివారం నలుగురు నామినేటెడ్ సభ్యుడు పదవీ విరమణ చేశారు. దీంతో అధికార పార్టీ సభ్యుల సంఖ్య 86కు తగ్గింది. మరికొన్ని రోజుల్లో పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. పూర్తిస్థాయి బడ్జెట్‌తో పాటు మరి కొన్ని కీలక బిల్లులను ఈ సమావేశాల్లో ప్రవేశపెట్టేందుకు కేంద్రం సన్నాహాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో బిజెపి బలం తగ్గడం ఆ పార్టీకి కొంత తలనొప్పిగా మారనుంది. రాకేశ్ సిన్హా, రామ్ షకల్, సోనాల్ మనసింగ్, మహేశ్ జఠ్మలానీ పదవీ కాలం పూర్తవగా.. గతవారం వీరంతా పదవీ విరమణ చేశారు. వీరిని నాన్ అలైన్డ్ సభ్యులుగా రాష్ట్రపతి నామినేట్ చేసినప్పటికీ.. ఆ తర్వాత మోదీ ప్రభుత్వానికి అధికారికంగా మద్దతు ప్రకటించారు. వీరి పదవీకాలం పూర్తవడంతో ఇప్పుడు బిజెపి సంఖ్యాబలం 86కు పడిపోగా.. ఎన్‌డిఎ బలం 101 గా ఉంది. 245 మంది సభ్యులుండే రాజ్యసభలో ప్రస్తుతం 19 ఖాళీలు ఉన్నాయి. దీంతో మొత్తం సభ్యుల సంఖ్య 226కు చేరగా.. మెజార్టీ మార్క్ 113. ప్రస్తుతం ఎన్‌డిఎ సంఖ్యా బలం దీనికంటే తక్కువగా ఉంది. ఏడుగురు నామినేటెడ్, ఇద్దరు స్వతంత్రుల మద్దతు అధికార పక్షానికి ఉన్నప్పటికీ వారితో కలిపినా తరువాయి 8లో

ప్రత్యేక హోదా కోసం నితీశ్ సమ్మె చేయాలి

హోదాను సాధించుకునే స్థితిలో బీహార్ సిఎం ఉన్నారు : కాంగ్రెస్

న్యూఢిల్లీ : బీహార్‌కు ప్రత్యేకహోదాపై కాంగ్రెస్ పార్టీ స్పందించింది. రాష్ట్రానికి ప్రత్యేక హోదాపై ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ఏం చేయాలనుకుంటున్నారో చెప్పాలని డిమాండ్ చేసింది. సమ్మె చేయాలని సూచించింది. హోదా సాధించుకునే స్థితిలో నితీశ్ ఉన్నారని గుర్తుచేసింది. నీతి ఆయోగ్ సస్టయినబుల్ గోల్స్ (ఎస్‌డిజి) ఇండియా ఇండెక్స్ 2023–24 తాజా నివేదికలో రాష్ట్ర దీర్ఘకాల డిమాండ్‌ను సమర్థించినట్లు బీహార్ మంత్రులు పేర్కొనడంపై ప్రతిపక్ష పార్టీ పైవిధంగా వ్యాఖ్యానించింది. దేశ స్థిరమైన అభివృద్ధి అంచనాపై ఈనెల 12న నీతి ఆయోగ్ ఎస్‌డిజి ఇండియా ఇండెక్స్ 2023–24ను విడుదల చేసింది. కొన్ని కొలబద్ధలలో మెరుగుదలలు ఉన్నప్పటికీ ఆ ఇండెక్స్‌లో బీహార్ అట్టడుగునే ఉంది. నీతి ఆయోగ్ తాజా గణాంకాలు బీహార్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాలన్న డిమాండ్‌ను బలపరుస్తున్నాయని రాష్ట్ర మంత్రులు వాదిస్తున్నారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ తరువాయి 8లో

డ్రగ్స్ ముఠా అరెస్టు

పోలీసుల అదుపులో ఐదుగురు నిందితులు

పరారీలో మరో ఇద్దరు

ప్రజాపక్షం/ రాజేంద్ర నగర్

డ్రగ్స్ కేసులో నటి రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడు అమన్ ప్రీత్ సింగ్‌తో పాటు మొత్తం ఐదుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి సుమారు 2కోట్ల విలువైన 199కిలోల కోకైన్ (డ్రగ్)ను స్వాధీనం చేసుకున్నారు. ఈఘటనలో అరెస్టయిన నిందితుల నుంచి 35లక్షల నగదు, 2బైకులను, 2పాసుపోర్ట్స్,10సెల్ ఫోన్‌లను పోలీసులు స్వాధీనం చేసుకోగా మరో ఇద్దరు ప్రధాన నిందితులు పారారిలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.అరెస్టయిన ఐదుగురి ఇద్దరు నైజీరియన్ దేశస్తులుగా, ఇద్దరు ఇక్కడి వారుగా పోలీసులు గుర్తించారు. యాంటీ నార్కోబ్యూరో, ఎస్‌వోటీ, నార్సింగి పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం బండ్లగూడ జాగీర్ హైదర్‌షాకోట్ విశాల్ నగర్ జనాబ్ పోర్టు వ్యు అపార్టుమెంట్ ఫ్లాట్ నెంబర్ తరువాయి 2లో

ఇమ్రాన్‌ఖాన్ పార్టీని నిషేధిస్తాం

పాకిస్తాన్ ప్రభుత్వం

ఇస్లామాబాద్ : ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడతున్నదనే ఆరోపణలపై పాకిస్తాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్‌ఖాన్ స్థాపించిన పాకిస్తాన్ తెహ్రీక్ ఎ ఇన్సాఫ్ (పిటిఐ) పార్టీని నిషేధిస్తామని పాకిస్తాన్ ప్రభుత్వం ప్రకటించింది. దేశ వ్యతిరేక కార్యకలాపాల పాల్పడుతున్నారనే ఆరోపణలపై ఇమ్రాన్ ఖాన్ తో పాటు పిటిఐకి చెందిన ఇద్దరు సీనియర్ పార్టీ నాయకులపై కేసులు నమోదు చేసిం ది. జాతీయ అసెంబ్లీలో జాతీయ స్థాయి, నాలుగు రాష్ట్రాల నుండి మహిళలు, మైనారిటీల రిజర్వు చేసిన స్థానాలకు పిటిఐకి అర్హత ఉందని వారం రోజుల క్రితం సుప్రీం కోర్టు కీలక తీర్పు ఇచ్చింది. ఈ తీర్పుతో ఇమ్రాన్ ఖాన్ పార్టీనే జాతీయ అసెంబ్లీలో 109 స్థానాలతో అతిపెద్ద పార్టీగా అవతరించనుంది. అలాగే ఆయన పెళ్ళి అక్రమం అనే కేసును కూడా కోర్టు కొట్టివేసింది. ఈ నేపథ్యంలో పాకిస్తాన్ తాజా ప్రకటన సంచలనం సృష్టిస్తుంది. 'మే 9వ తేదీన అల్లర్లకు విదేశీ నిధులను వినియోగించడం తదితర విశ్వసనీయ సమాచారం ఆధారంగా పిటిఐని నిషేధిస్తున్నట్లు పాకిస్తాన్ సమాచార మంత్రి అత్తావుల్లా తరార్ సోమవారం నాడు మీడియా సమావేశంలో ప్రకటించారు. రావల్పిండిలోని అదియలా జైలులో పలు కేసుల కారణంగా 2022 నుండి ఇమ్రాన్ ఖాన్ (71) జైలు జీవితం అనుభవిస్తున్నారు. ఆర్టికల్ 6 ప్రకారం దేశ ద్రోహం కింద పిటిఐపై నిషేధం విధించడంతో పాటు పిటిఐ వ్యవస్థాపకుడు, మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్, మాజీ అధ్యక్షుడు ఆరిఫ్ అల్వీలపై కేసులను కూడా నమోదు చేసినట్లు జియో న్యూస్ వెల్లడిఆంచింది. పిటిఐ ఉనికిలో ఉంటే దేశం సరైన దిశలో ముందుకు వెళ్ళలేదని తరార్ అన్నారు. తమ ప్రభుత్వ ఓపిక, సహనాన్ని బలహీనతగా భావించారని, పిటిఐ, పాకిస్తాన్ సహజీవనం చేయలేవని అన్నారు. దేశాన్ని రాజకీయంగా, ఆర్థికంగా నిలకడగా ఉంచేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే, ఆ చర్యలను భగ్నం చేసే ప్రయత్నాలు సాగుతున్నాయన్నారు. పిటిఐ నిషేధాన్ని కోరుతూ త్వరలోనే సర్వోన్నత న్యాయస్థానంలో ప్రభుత్వం పిటిషన్ వేయబోతున్నట్లు మంత్రి తరార్ తెలిపారు. జాతీయ అసెంబ్లీలో పిటిఐకి స్థానాలను రిజర్వు చేస్తూ సుప్రీం కోర్టు తీసుకున్న నిర్ణయంపై పాకిస్తాన్ ముస్లిం లీగ్–నవాజ్(పిఎంఎల్–ఎన్) నేతృత్వంలోని ప్రభుత్వం,భాగస్వామ్య పక్షాలు కూడా కోర్టులో రివ్యూ అప్పీల్ దాఖలు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. గత ఏడాది మే 9న చోటు చేసుకున్న ఘటనలపై నాటి అధికార పిటిఐ మాజీ లేదా ప్రస్తుత నాయకులు అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్)తో ఒప్పందాన్ని దెబ్బ తీసేందుకు కుట్ర చేసినట్లు జియో న్యూస్ తెలిపింది.

సోమాలియాలో క్యాబ్ బాంబు పేలి తొమ్మిదిమంది మృతి

మొగదిషు : సోమాలియా రాజధాని మొగదిషులో క్యాబ్ బాంబ్ పేలడంతో తొమ్మిదిమంది మరణించారు. యూరో2024 ఆట తిలకించేందుకు ఫ్యాన్స్ భారీ సంఖ్యలో మొగదిషులోని ఒక కేఫ్‌లో గుమిగూడిన సమయంలో క్యాబ్ బాంబు పేలింది. రెస్టారెంట్ లోపల నలుగురు మరణించగా, రోడ్డుమీద వెళుతున్న కారు డ్రైవర్లు, ప్రయాణికులు మరో ఐదుగురు మరణించారు. ఆదివారం నాడు జరిగిన ఈ ఘటనలో మృతులసంఖ్య సోమవారంనాటికి ఐదు నుండి తొమ్మిదికి పెరిగింది. కాగా సోమాలియా అధికార వార్తాసంస్థ మాత్రం అల్ ఖైదా అనుబంధ అల్ షబాబ్ జీహాదిస్టులే ఈ దాడికి కారణమని ప్రకటించగా తామే బాధ్యులమని ఏ ఉగ్రవాద సంస్థా కూడా చెప్పుకోలేదు.

నేపాల్ ప్రధానిగా కె.పి.శర్మ ఓలీ ప్రమాణం

క్యాబినెట్‌లో ఇద్దరు ఉప ప్రధానులు, 19 మంది మంత్రులు

ఖట్మండూ: నేపాల్ ప్రధాన మంత్రిగా కె.పి.శర్మ ఓలీ నాలుగవ సారి ప్రమాణ స్వీకారం చేశారు. విశ్వాస పరీక్షలో ప్రచండ ఓటమితో ఓలీని ప్రధానిగా నేపాల్ అధ్యక్షలు రామచంద్ర పౌదల్ నియమించారు. హిమాలయ దేశంలో రాజకీయ అస్థిరతనే నూతన ప్రభుత్వం ముందున్న అతి పెద్ద సవాలు. ఆ దేశంలో అతి పెద్ద కమ్యూనిస్టు పార్టీ నేపాలీ కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ నేపాల్ – యునైటెడ్ మార్క్సిస్ట్ లెనినిస్ట్, నేపాలీ కాంగ్రెస్ పార్టీల సంకీర్ణానికి ఓలీ నేతృత్వం వహిస్తున్నారు. రాష్ట్రపతి భవన్‌లోని ప్రధాన భవనం శీతల్ నివాస్‌లో ప్రధానిగా శర్మతో అధ్యక్షుడు పౌదల్ సోమవారం ప్రమాణ స్వీకారం చేయించారు. కాగా నూతన మంత్రులను ఖరారు చేయడంలో నేపాలీ కాంగ్రెస్ ఆలస్యం చేయడంతో ప్రమాణ స్వీకారం అరగంట అలస్యమైనట్లు స్థాని క వార్తా సంస్థలు వెల్లడించాయి.

ప్రధానితో పాటు 21 మందితో ప్రమాణం

ప్రధాని ఓలీలో పాటు ఉప ప్రధానులుగా ప్రకాశ్ మాన్ సింగ్, బిష్ణు పౌదల్, 19 మంది మంత్రులతో దేశాధ్యక్షుడు ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రకాశ్ మాన్ సింగ్‌కు పట్టణాభివృద్ధి, విష్ణు ప్రకాశ్ పౌదల్‌కు ఆర్థిక మంత్రిత్వ శాఖలను కేటాయించారు. నేపాలీ కాంగ్రెస్ అధ్యక్షులు షేర్ బహదూర్ దేవ్‌బా సతీమణి ఆర్జూ రానా దేవ్‌ను విదేశాంగ మంత్రిగా క్యాబినెట్‌లోకి తీసుకున్నారు.క్యాబినెట్‌లో ప్రధాని కాకుం డా 8 మం ది సిపిఎన్–యుఎంఎల్, 10 మంది నేపాలీ కాంగ్రెస్, ఇద్దరు జనతా సమాజ్‌వాదీ పార్టీ, ఒకరు లోక్‌తాంత్రిక్ సమాజ్‌వాదీ పార్టీ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇటీవల పదవి కోల్పోయిన మాజీ ప్రధాని ప్రచండ, విదేశీ రాయబారులు హాజరయ్యారు. సంకీర్ణ ప్రభుత్వానికి 165 మంది సంతకాలు చేశారు. వారిలో 77 మంది సిపిఎన్–యుఎంఎల్, 88 మంది నేపాలీ కాంగ్రెస్ సభ్యులు ఉన్నారు. 275 సభ్యులపార్లమెంటులో సాదారణ మెజారిటీకి 138 మంది సభ్యుల మద్దతు అవసరం. నేపాలీ రాజ్యాంగం ప్రకారం అధికారం చేపట్టిన 30 రోజుల్లో ప్రధాని ఓలీ విశ్వాసం నిరూపించుకోవాల్సి ఉంటుంది.

మోదీ అభినందనలు: నేపాల్ ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన కె.పి.శర్మ ఓలీకి భారత ప్రధాని నరేంద్ర మోదీ 'ఎక్స్' సామాజిక మాధ్యమం ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు. ఇరు దేశాల ప్రజల శ్రేయస్సు కోసం, రెండు దేశాల మధ్య స్నేహబంధాన్ని మరింత బలోపేతం చేసేందుకు, పరస్పర లబ్ధి చేకూర్చే సహకారాన్ని విస్తృత పరుచుకునేందుకు ఎదురు చూస్తున్నాని పేర్కొన్నారు.

ప్రతిపక్షాల అణచివేత మధ్య రువాండాలో పోలింగ్

పార్లమెంటుకు, అధ్యక్ష పదవికి ఎన్నికలు

కిగాలీ: తూర్పు ఆఫ్రికాదేశం రువాండాలో అధ్యక్ష పదవికి, పార్లమెంటుకు సోమవారం నాడు పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. 90 లక్షలమంది ఓటర్లు కొత్త పార్లమెంటును అధ్యక్షుణ్ణి ఎన్నుకోవాల్సి ఉంటుంది. ఐతే 1994 నుండి దేశాధ్యక్షుడుగా తిరుగులేని అధికారాలు చెలాయిస్తున్న పాల్ కగమే (66) తిరిగి అధ్యక్షుడుగా ఎన్నిక అవుతారని భావిస్తున్నారు. అదేవిధంగా మొట్టమొదటిసారి రువాండా పార్లమెంటుకు కూడా ఎన్నికలు జరుగుతున్నాయి. 80 స్థానాలు ఉన్న రువాండా పార్లమెంటు అభ్యర్థులుగా గెలిచేందుకు సుమారు 500 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. గెలిచినవారిని ఛాంబర్ ఆఫ్ డిప్యూటీగా పిలుస్తారు. రువాండాలో ప్రతిపక్షం అనేక సంవత్సరాలుగా భయంకరమైన ఆంక్షలు, ఏకపక్ష నిర్బంధాలు, హత్యలు, బెదిరింపులను ఎదుర్కొంటున్నదని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ప్రకటించింది. ఆయన అవినీతి చర్యలను తీవ్రస్థాయిలో దునుమాడే ప్రతిపక్ష అభ్యర్థులను పోటీ చేయకుండా న్యాయస్థానం నిషేధించిన తర్వాత కేవలం ఇద్దరే ఇద్దరు ప్రత్యర్థులను ఇక ప్రస్తుత అధ్యక్షుడు కగమే ఎన్నికలబరిలో ఎదుర్కొంటున్నారు. కగమే పరిపాలనను, నియంతృత్వ పోకడలను వ్యతిరేకిస్తున్న ప్రతిపక్ష నాయకురాలు డయానే రువిగరాను రెండోసారి కూడా ఎన్నికల్లో పోటీ చేసేందుకు జాతీయ ఎన్నికలసంఘం తిరస్కరించింది. దీంతో కగమేతోపాటురువాండా డెమోక్రటిక్ గ్రీన్ పార్టీ ఆఫ్ రువాండాకు చెందిన వాతావరణ ఉద్యమవేత్త ఫ్రాంక్ హబినెజా (47), స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ జర్నలిస్టు, ప్రొఫెసర్, రచయిత ఫిలిప్ పయిమన (54)లను మాత్రమే అధ్యక్ష పదవికి పోటీ చేసేందుకు న్యాయస్థానం, ఎన్నికల సంఘం అనుమతించింది. మరోవైపు అధ్యక్షుడు కగమే రువాండా పేట్రియాటిక్ ఫ్రంట్ బ్యానర్‌పై ఎన్నికల బరిలోకి దిగారు. సోమవారం ఉదయం ఏడు గంటలకే దేశంలో కొత్త అధ్యక్షుడు, కొత్త పార్లమెంటు ఎన్నికలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. 2017లో జరిగిన ఎన్నికల్లో ప్రత్యర్థుల విమర్శలు అధిగమించి 99 శాతం ఓటింగ్‌ను కగమే దక్కించుకున్నారు. ఈసారి కూడా గెలిచి మరో ఐదేళ్ళ పాటు కగమే తిరిగి అధికారంలో కొనసాగుతారని భావిస్తున్నారు. ఇప్పటికే కగమే 30 ఏళ్ళుగా పదవిలో కొనసాగుతున్నారు.

దేవుడే నన్ను రక్షించాడు : ట్రంప్

మృత్యువు నుంచి దేవుడే తనను రక్షించాడని , మృత్యువు నుండి తృటిలో బయటపడ్డానని అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్ ట్రంప్ అన్నారు. ఇలాంటి సమయాల్లోనే మనమంతా ఐక్యంగా నిలబడాలని అన్నారు. అమెరికన్‌లుగా మన అసలైన పాత్రను ప్రదర్శించడం, బలంగా, దృఢంగా నిలబడి, చెడు గెలవడానికి అనుమతించకపోవడం చాలా ముఖ్యమని ఆయన వ్యాఖ్యానించారు. హత్యాయత్నం ఘటన తర్వాత ట్రంప్ బాగానే ఉన్నారని ఆయన ప్రచార ప్రతినిధి తెలిపారు.

దేశాధినేతల స్పందన : ఏ రూపంలోని రాజకీయ హింసకైన మన సమాజంలో స్థానం లేదని బ్రిటిష్ ప్రధాని కీర్ స్టార్మర్ అన్నారు. ఈ ఘటన ప్రజాస్వామ్యాలకే విషాదకరమని ఫ్రెంచ్ అధ్యక్షుడు మాక్రాన్ చెప్పారు. ఇది క్షమించరాని దాడి అని ఆస్ట్రేలియా ప్రధాని అల్బనీస్ అన్నారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ట్రంప్కు సానుభూతి ప్రకటించారు. పెన్సిల్వేనియా ఘటనను నేర, తీవ్రవాద చర్యగా యుఏఈ అభివర్ణించింది. అంతకు ముందు, తన స్నేహితుడు ట్రంప్‌పై దాడిని ఖండిస్తున్నట్లు తెలిపిన ప్రధాని మోదీ ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. ప్రజాస్వామ్యం, రాజకీయాల్లో హింస కు తావులేదన్నారు. ఇదిలా ఉండగా, ఈ ఘటన పై రష్యా అమెరికాకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది. హత్యాయత్నాన్ని బైడెన్ ప్రభుత్వం ప్రోత్సహించిందని అనుకోవడం లేదని రష్యా తెలిపింది. ఉక్రెయిన్‌కు ఆయుధాలు ఇచ్చే బదులు ఆ డబ్బు ను అమెరికా శాంతిభద్రతలకు వినియోగించాలని పేర్కొంది.

ట్రంప్‌పై కాల్పులు జరిపిన థామస్ ఫొటో విడుదల

వాషింగ్టన్: ట్రంప్‌పై హత్యాయత్నం చేసిన థామస్ మ్యాథ్యూ క్రూక్ ఫొటోను ఎఫ్‌బిఐ విడుదల చేసింది. అందులో క్రూక్స్ కళ్లద్దాలు పెట్టుకొని నవ్వుతూ ఉన్నాడు. కాల్పులకు ముందు అతడు రికార్డు చేసినదిగా పేర్కొంటున్న ఓ వీడియో కూ డా సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోంది. అందులో 'రిపబ్లికన్ పార్టీని, ట్రంప్ను నేను ద్వేషిస్తున్నా'నని అతడు చెబుతున్నట్లుగా ఉంది. క్రూక్స్ పెన్సిల్వేనియాలోని బెతెల్ పార్క్కు చెందిన వ్యక్తిగా తెలిసింది. ప్రభుత్వ ఓటింగ్ రికార్డుల ప్రకారం అతడు రిపబ్లికన్ పార్టీ మద్దతుదారుగా నమోదు చేసుకున్నాడు. కానీ, అతడు 2021 సంవత్సరంలో 15 డాలర్లను డెమోక్రాట్లకు అనుబంధంగా పనిచేసే ప్రొగ్రెసివ్ టర్న్‌అవుట్ ప్రాజెక్టుకు విరాళంగా ఇచ్చాడు.

వెలుగులోకి పలు విషయాలు : అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్ ట్రంప్‌పై హత్యాయత్నం చేసిన నిందితుడు థామస్ మ్యాథ్యూ క్రూక్స్(20) గురించి పలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఘటన జరిగిన వెంటనే సీక్రెట్ సర్వీస్ ఏజెంట్‌ల చేతుల్లో హతమైన థామస్ మాథ్యూ క్రూక్స్ పాఠశాలలో ఒంటరిగా ఉండడానికే ఇష్టపడేవాడని స్నేహితులు తెలిపారు. అంతకుముందు ఓ ఇన్‌వెస్ట్‌మెంట్ దిగ్గజ కంపెనీ ప్రకటనలో నటించినట్లు తెలిసింది. తాజా ఘటనతో అప్రమత్తమైన సదరు సంస్థ ఆ యాడ్‌ను తొలగించిం ది. ఈ బెతెల్ పార్క్ స్కూల్ నుంచి క్రూక్స్ 2022లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశాడు. స్కూల్లో ఉండగా, గణితంలో అతడు చురుగ్గా ఉండేవాడని తెలుస్తోంది. నేషనల్ మ్యాథ్స్ అండ్ సైన్స్ ఇనీషియేటివ్ నుంచి అతడు 500 డాలర్ల 'స్టార్ అవార్డు' కూడా అందుకున్నట్లు స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. గ్రాడ్యుయేషన్ పూర్తయిన తర్వాత నుంచి ఓ నర్సింగ్ హోంలో పనిచేస్తున్నాడు. స్కూల్లో ఉన్న సమయంలో క్రూక్స్ తోటి విద్యార్థుల నుంచి వేధింపులు ఎదుర్కొన్నాడని అతడి మాజీ కాస్‌మెట్ మీడియాకు చెప్పారు.

అతి భారీ వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

జనగాం, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల జిల్లా ల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు. ఈ నెల 18, 19 తేదీల్లో ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశమున్నట్లు వెల్లడించిన అధికారులు ఆరెంజ్ ఆలర్ట్‌ను జారీ చేశా రు. అదేవిధంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న జిల్లాలకు సంబంధించి ఎల్లో ఆలర్ట్‌ను ప్రకటించారు.

పలు జిల్లాలో భారీ వర్షం :

రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం పలు జిల్లాలో భారీ వర్షం కురిసింది. సంగారెడ్డి, మెదక్, కరీంనగర్ , నల్గొండ జగిత్యాల , నిర్మల్, మంచిర్యాల, వికారాబాద్, సూర్యాపేట, నాగర్ కర్నూల్, వనపర్తి, జనగాం, ములు గు, వరంగల్, తదితర జిల్లాలో మోస్తారు నుంచి భారీ వర్షం కురిసింది. హైదరాబాద్‌లో సైతం అక్కడక్కడ మోస్తారు వర్షం పడింది.

అఫిడవిట్లు దాఖలు చేయండి

(మొదటి పేజీ తరువాయి)

ఒప్పందం ప్రకారం ప్రక్రియ జరగలేదని, లోపాలు చాలా ఉన్నాయన్న ఆయన, కాంట్రాక్టర్‌లకు నిబంధనలకు విరుద్ధంగా కొన్ని చెల్లింపులు చేసినట్లు చెప్పారు. 2019లో బ్యారేజీలు పూర్తయ్యాక నిర్వహణ చేపట్టిన పాపాన పోలేదని, అందుకే దెబ్బతిన్నాయని అభిప్రాయపడ్డారు. పంప్ హౌస్‌లను నదీ మట్టం కంటే చాలా దిగువన నిర్మించారని, దీంతో మేడిగడ్డ, అన్నారం పంప్ హౌస్‌ల్లో పంపులు మునిగినట్లు రఘు కమిషన్ ముందు వివరించారు. ప్రాజెక్టుల్లో సమస్యలు ఉండవని తాను చెప్పడం లేదని, సమస్యలకు గల కారణాలు ముఖ్యమని అన్నారు. అంచనాలు తప్పుగా వేయడం, డిజైన్లలో లోపాలు ఉన్నాయన్న రఘు త్వరగా పూర్తి చేయాలన్న ఉద్దేశంతో ఇంజినీర్లకు సమయం ఇవ్వలేదని అన్నారు. కాగా తాము ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను అఫిడవిట్ల రూపంలో దాఖలు చేయండని కమిషన్ చెప్పిందని ఆయన వెల్లడించారు.

డ్రగ్స్ ముఠా అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)

202లో పోలీసులు దాడి చేసి నిందితులను అరెస్టు చేశారు.ఈఘటన సోమవారం రాజేంద్ర నగర్ జోన్ డీసీపీ సిహెచ్.శ్రీనివాస్ తన కార్యాలయంలో ఏర్పా టు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. మేరకు డివైన్ ఏబుకాసుజి అలియాజ్ ఏబూకా,ఏజ్‌యోనిఇలీ ఫ్రంక్లీన్ ఉచెన్న అనే ఇద్దరు నైజీరియన్ పారర్‌లో ఉండగా అతని అనుచరుడు అనౌహో బ్లెసింగ్ అలియాస్ జోన్న జోమ్స్(31)(వృత్తీ ఎయిర్ స్టయిలీస్టు) బెంగూళూర్‌లో హోం సర్వీసు అందించే అనే నైజీరియన్ మహిళతో పాటు వృత్తీ రిత్యా విద్యార్థి (నిజాం కళ శాల యందు బికాం ఫైనలీయర చదువుపూర్తి చేసి హైదర్‌షాకోట్ సన్‌సీటిలో నివాసం ఉంటున్న అజిజ్ నోహీం ఆడేషాల(29) అరెస్టు చేశారు.అనౌహో బ్లెసింగ్ అలియాస్ జోన్న జోమ్స్ గతంలో దూల్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రగ్ కేసులో జైలుకి వెళ్లి బెయిల్ పైన వచ్చింది. ఇప్పటి వరకు ఆమె 20 సార్లు డ్రగ్‌తీసుకొని హైదరాబాద్‌కు వచ్చిందని విచారణ తెలింది. నైజీరియ మహిళ అయిన ఆమె మరో నకిలీ పాసు పోర్ట్సుక్రియేట్ చేసుకుంది.ఆమె ఆఫ్రికన్ దేశానికి వెళ్లిన సమయంలో తన ఓర్జినల్ పాసు పోర్టు ఉపయోగిస్తుంది. ఆంధ్ర ప్రదేశ్ విశాఖ పట్నంకు చెందిన బెంగూళూర్‌లో నివాసం ఉంటున్న అల్లం సత్య వెంకట గౌతం(31,తూర్పు గోదావరి అమలాపురంకు చెందిన హైదరాబాద్‌లో నివాసం ఉంటూ వృత్తీ రిత్యా కారు డ్రైవర్‌గా పని చేస్తున్న సనబోయిని వరుణ్ కుమార్(42),గండిపేట్ రాజేంద్ర నగర్ బండ్లగూడ జాగీర్‌లో నివాసం ఉంటున్న వృత్తీ రిత్యా కోరియోగ్రాఫర్‌గా పని చేసే మహమ్మద్ మహాబుబ్ షరీఫ్(36)లను పోసలీసులు అరెస్టు చేశారు.పారర్‌లో ఉన్న ఇద్దరు నిందితులు పట్టుబడితే మరిన్ని వివరాలు వెలుగులోకి వస్తాయని డీసీపీ తెలిపారు. అనంతరం నిందితులను రిమాండ్‌కు తరలించారు.

రుణమాఫీకి గత ప్రభుత్వ విధానాలే అమలు

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ప్రజాపక్షం/ హైదరాబాద్ : రుణమాఫీకి సంబంధించి గత ప్రభుత్వం 2018 లో అవలంబించిన విధానాలే 2024 లో తమ ప్రభుత్వం అమలుచేస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. అప్పుడు 2018 రుణమాఫీ క్రింద రూ.20 వేల కోట్లు ప్రకటించి, 2023 ఎన్నికల సంవత్సరలో కేవలం రూ13 వేల కోట్లు మాత్రమే విడుదల చేసి, అందులో రూ.1400 కోట్లు వెనక్కి వచ్చిన కూడా కనీస స్పందన లేని కొంత మంది ప్రబుద్ధులు ఇప్పుడు మాత్రం మైకు ల ముందుకి వచ్చి మాట్లాడటం విడ్డురంగా ఉందని ఆయన ధ్వజమెత్తారు. రుణ మాఫీ పథకంలో రేషన్ కార్డ్ కేవలం కుటుంబాన్ని నిర్ణయించడానికి ప్రామాణికం మాత్రమేనని, మా ప్రభుత్వం దగ్గర అందరి వివరాలు ఉన్నాయని స్పష్టం చేశారు. . కుటుంబ నిర్ధారణ కాగానే రుణ మాఫీ మిగతా వారికి కూడా వర్తింపజేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి 6 నెలల్లోనే ఏక కాలంలో రూ.2లక్షల రుణ మాఫీ చేస్తుంటే హర్షించాల్సిన గత ప్రభుత్వంలోని వ్యవసాయ, ఆర్థిక మంత్రులు, ఈ ప్రభుత్వం మీద బురద చల్లడానికి ప్రయత్నిస్తున్నరని ధ్వజమెత్తారు. ఇదంతా చూస్తున్న తెలంగాణ సమాజం ముఖ్యంగా రైతాంగం వీరిని తప్పకుండ అసహ్యించు కొంటారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

రైతులను మభ్యపెట్టే ప్రయత్నాలు : నిరంజన్ రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్: రైతురుణ మాఫీ అంశంలో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది మార్గదర్శకాలు కావవి, మభ్యపెట్టే ప్రయత్నాలు చేసిందని బిఆర్ఎస్ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరు కొండను తవ్వి ఎలుకను పట్టినట్టుగా ఉన్నదన్నారు. రుణ మాఫీ చేస్తామని ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలోని 69 లక్షలపై చిలుకు రైతాంగంలో ఆశలు రేపిందని ఆయన సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.అందరికీ రుణాలను మాఫీ చేస్తామని చెప్పి, కొందరికే పరిమితం చేస్తూ మార్గదర్శకాలు తీసుకుకొచ్చారని ఆరోపించారు. తెల్ల రేషన్ కార్డులు లేని రైతుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.

'బిసి' కోటా పెంపుపై కార్యాచరణ

(మొదటి పేజీ తరువాయి)

చేసిన వివరాలు ఇంకా బయటపెట్టలేదని అధికారులు సిఎంకు వివరించారు. 2011లో కేంద్ర ప్రభుత్వం అనుసరించిన కుల గణన ఫార్మెట్ 53 కాలమ్స్ ఉన్నదని, దానికి మరో మూడు కాలమ్స్ జోడించి కుల గణన చేపడితే కనీసం అయిదున్నర నెలల సమయం పడుతుందని అధికారులు సిఎం దృష్టికి తీసుకొచ్చారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనరసింహ, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంఎల్‌సిలు తీన్మార్ మల్లన్న, రాష్ట్ర మాజీ మంత్రి కె.జానా రెడ్డి, బిసి కమిషన్ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణ మోహన్ రిజర్వేషన్ల పెంపు సాధ్యాసాధ్యాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు.

ఉమ్మడి రాష్ట్రం నుంచి తెలంగాణలో జరిగిన పంచాయతీ ఎన్నికల వరకు అనుసరించిన విధానాలు, వివిధ రాష్ట్రాల స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లపై సుప్రీం కోర్టులో దాఖలైన కేసు లు, వాటి తీర్పులు, పర్యవసానాలను మాజీ మంత్రి జానారెడ్డి వివరించారు. త్వరగా నివేదిక రూపొందిస్తే అసెంబ్లీ సమావేశాలకు ముందే తుది నిర్ణయం అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూ పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్ల అమలుకు ఇప్పటి వరకు అనుసరించిన విధానాలపై కాల క్రమ పట్టిక రూపొందించాలని, ఏవైనా సందేహాలు వస్తే మాజీ మంత్రి జానారెడ్డితో పాటు పంచాయతీరాజ్ శాఖ నిపుణులు, మాజీ ఉన్నతాధికారుల సలహాలు తీసుకోవాలని, చట్టపరమైన విషయాల్లో అడ్వకేట్ జనరల్ తో చర్చించాలని సూచించారు. మిగతా రాష్ట్రాల రిజర్వేషన్ల విషయంలో అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని ఆదేశించారు. త్వరగా ఆయా అంశాలపై నివేదిక రూపొందిస్తే శాసనసభ సమావేశాలకు ముందే మారోసారి సమావేశమై ఈ అంశంపై తుది నిర్ణయం తీసుకుందామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.

ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శులు వి.శేషాద్రి, డాక్టర్ జి.చంద్రశేఖర్ రెడ్డి, బిసి సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, న్యాయ శాఖ కార్యదర్శి రెండ్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

విద్యాశాఖలో బదిలీలు

(మొదటి పేజీ తరువాయి)

సీనియార్టీ పరిగణలోకి తీసుకోవాలని, జూన్ 30, 2026 లోపు రిటైర్‌మెంట్ అయ్యే ఉద్యోగులకు బదిలీలలో మినహాయింపు కల్పించాలని విద్యాశాఖ నిర్ణయించింది. బదిలీ అయిన ఉద్యోగులకు నూతన స్టేషన్‌లో చేరేందుకు మూడు రోజుల సమయం వరకు అవకాశం కల్పించాలని, ఆ తరువాత సిసిఎ నిబంధనల ప్రకారం చర్యలకు అవకాశం ఉంటుందని మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. కాగా బదిలీ ప్రక్రియను చేపట్టేందుకు రాష్ట్ర, మల్టీ జోనల్, డిస్ట్రిక్ క్యాడర్ స్థాయిలో మూడు కమిటీలను ఏర్పాటు చేసింది. పాయింట్స్ ఆధారంగా టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగులను బదిలీ చేయనున్నారు.

రుణమాఫీకి మార్గదర్శకాలొచ్చాయ్

(మొదటి పేజీ తరువాయి)

చేసింది. మరిన్ని వివరాలకు వెబ్ పోర్టల్‌లో చూడవచ్చు లేదా మండల సహాయ కేంద్రాలను సంప్రదించాలని వ్యవసాయ శాఖ స్పష్టం చేసింది. ''వ్యవసాయాన్ని లాభసాటిగా, స్థిరంగా కొనసాగేలా చేయటానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి వుంది. తెలంగాణ ఆర్థిక వృద్ధికి వ్యవసాయ రంగం ఒక కీలకమైన పునాది. వ్యవసాయ, అనుబంధ రంగాలు తెలంగాణ గ్రామీణ జనాభాలో 66 శాతం మందికి ఉపాధిని సమకూర్చుతూ జిఎస్‌డిపికి 15.8 శాతం తోడ్పాటును అందిస్తుంది. అభివృద్ధి చెందుతున్న వ్యవసాయ రంగంగ్రామీణ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి అత్యవసరం. తెలంగా

సమస్యలను పరిష్కరించండి : కోదండరామ్

ప్రజాపక్షం/హైదరాబాద్: సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని టిజెఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎం.కోదండరామ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. హెల్త్ ఇన్సూరెన్స్, పెన్షన్,టిడిఎస్‌తో పాటు పలు పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉద్యోగులతో కలిసి హైదరాబాద్‌లోని ఇంటర్‌బోర్డ్ కార్యాలయంలో ఇంటర్‌బోర్డ్ కార్యదర్శి శృతి ఓజాకు కోదండరామ్ సోమవారం వినతిపత్రం అందజేశారు.ఐటి నిబంధనల మేరకు రూ.7.5లక్షల వార్షిక ఆదాయం కలిగిన పెన్షనర్ల నుంచి టిడిఎస్‌ను కట్ కాకుండా చూడాలని, ఈవిషయమై సంబంధిత ఐటి శాఖ దృష్టికి తీసుకెళ్లాలని కోదండరామ్ సూచించారు. ఆదాయ పన్నును మినహాయించిన పెన్షనర్లకు 2022 నుంచి 2024 సంవత్సరం వరకు ఫామ్ 16ను జారీ చేయాలని కోరారు. సక్రమంగా వైద్య సౌకర్యాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రభుత్వ భూమిలో తాటి, ఈత వనం పెంచుకోడానికి సిఎం హామీ

కాంగ్రెస్ కల్లు గీత కార్మిక సంఘం అధ్యక్షులు నాగరాజు గౌడ్

ప్రజాపక్షం/హైదరాబాద్: ప్రభుత్వ భూమిలో తాటి వనం,ఈత వనం పెంచుకోవడానికి ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని కాంగ్రెస్ కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు నాగరాజుగౌడ్ తెలిపారు. గాంధీభవన్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ..కల్లు గీత కార్మికులకు ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటదని భరోసా ఇచ్చారు. వారికి ప్రమాదాల నుంచి కాపాడేందుకు సిఎం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం సంతోషకర విషయమన్నారు. ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లోనే వారి సమస్యలను రేవంత్ రెడ్డి పరిష్కరిస్తున్నారన్నారు. అందుకే ప్రభుత్వం, ఐఐటి హైదరాబాద్‌లు కలిసి అధునాతన పరికరాలు తయారు చేసి ని వారికి సిఎం అందజేశారని తెలిపారు.ఈ సందర్భంగా కల్లు గీత కార్మికుల తరుపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

ఆగస్టు 15నాటికి పంట రుణాలను మాఫీ చేస్తాం : ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్: తెలంగాణలో ప్రభుత్వం ఆగస్టు 15 లోగా రైతులకు రూ.2 లక్షల వరకు ఉన్న పంట రుణాలను మాఫీ చేస్తుందని పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పునరుద్ఘాటించారు. తెలంగాణ స్టేట్ సీడ్స్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్‌గా టిపిసిసి కిసాన్ సెల్ ప్రెసిడెంట్ ఎస్ అన్వేష్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులను అప్పుల బాధ నుంచి విముక్తి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఒకే దఫాలో పంట రుణాలను మాఫీ చేసేందుకు కట్టుబడి ఉందని ఉత్తముకుమార్‌రెడ్డి అన్నారు. దీనివల్ల లక్షలాది మంది రైతులు తమ ఆదాయాన్ని ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుందన్నారు.

'కాటమయ్య రక్షఖ కవచం'పై గీతపనివారల సంఘం హర్షం

ప్రజాపక్షం / హైదరాబాద్: గీత కార్మికులు చెట్లు ఎక్కడానికి 'కాటమయ్య రక్షఖ కవచం' కిట్లను ప్రభుత్వం పంపిణీ చేసినందుకు తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘం హర్షం వ్యక్తం చేసింది. బిసి సంక్షేమశాఖ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్‌లో గీత కార్మికులకు ఈ కిట్‌లను పంపిణీ చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు చేతుల మీదుగా ముఖ్యమంత్రి, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘం కృతజ్ఞతలు తెలియజేసింది. గీత వృత్తి రక్షణ కోసం తాటి, ఈత వనాలు పెంచడానికి వన మహోత్సవం కార్యక్రమం చేపట్టాలని, గీత కార్మిక సోసైటీలకు ఐదు ఎకరాల భూమి ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం హర్షనీయమని సంఘం పేర్కొన్నది. ఎక్సైజ్‌శాఖ జూపల్లి కృష్ణారావు ఈ పథకాలకు చర్యలు చేపడతారని, మంత్రి డి.శ్రీధర్‌బాబు తాటి, ఈతకు సంబంధించి 80 బైప్రొడక్ట్‌ల గురించి పథకం రూపొందిస్తామని పేర్కొనడం గీత వృత్తిదారుల హక్కుల కోసం ఉద్యమిస్తున్న గీత పనివారల సంఘం స్వాగతించింది. రాష్ట్రంలో వన పెంపకం కోసం అన్ని కల్లు గీత సహకార సంఘాలకు, టిఎఫ్‌టిలకు 560జీఓద్వారా 5నుండి10 ఎకరాల భూమినిఇవ్వాలని, దుకాణాల ఏర్పాటుకు, సొసైటీలకు 1000 గజాల భూమి ఇవ్వాలని గీత పనివారల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మగాని ప్రభాకర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ హామీ ఇచ్చిన మేరకు పెండింగ్ ఎక్స్‌గ్రేషియాల చెల్లింపు కోసం వెంటనే నిధులు విడుదల చేయాలని, రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలకు ఎక్స్‌గ్రేషియా పెంచాలని కోరారు. వనంలో గాయపడిన వారికి మెడికల్ బోర్డు సర్టిఫికేట్ రద్దు చేసి పాత పద్ధతిలోని ప్రభుత్వ అసిస్టెంట్ సివిల్ సర్జన్ల సర్టిఫికేట్ల ద్వారా నిర్ధారణ చేయాలని, షెడ్యూల్ ఏరియాలలో కల్లు గీత వృత్తిదారులు గౌడ, ఈడగ వారికి సహకార సంఘాలు, టిఎఫ్‌టి లైసెన్సులు ఇవ్వాలని, ప్రస్తు బడ్జెట్‌లో కనీసం రూ.5 వేల కోట్లు వృత్తిదారుల, వృత్తి సంక్షేమం కోసం కేటాయించాలని ప్రభాకర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

బిజెపి, బిఆర్ఎస్ రహస్య ఒప్పందాలు బయటపడుతున్నాయ్

* ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

ప్రజాపక్షం / హైదరాబాద్ : తెలంగాణలో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు రహస్యఒప్పందాలకు నెమ్మదిగా తెర దించుతున్నాయని తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం సిఎల్‌పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఢిల్లీలో బిజెపితో కెటిఆర్, హరీష్ రావు సంప్రదింపులు జరిపారని అన్నారు. మాజీ ఎంపి కల్వకుంట్ల కవిత బెయిల్ కోసమే బిజెపికి బిఆర్ఎస్ నేతలు స్నేహహస్తం అందిస్తున్నారన్నారు. హరీష్ రావు ప్రజా నేత అని బిజెపి కేంద్ర మంత్రి బండి సంజయ్ డబ్బాలుకొడుతున్నాడన్నారు. నిన్నటి దాకా హరీష్ రావుపైన దుమ్మెత్తిపోసిన బిజెపి నేతలు ఇప్పుడు పొగడుతున్నారన్నారు. హరీష్ రావు ను పొగడ్తలతో ముంచెత్తడం వెనుక ఆయనతో రాజీనామా చేయించి బిజెపి తరపున పోటీ చేయించేఆలోచన ఉన్నట్లు కనిపిస్తోందన్నారు. అందుకే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసినా సిద్దిపేటలో హరీష్ రావు మళ్లీ గెలుస్తాడని బండి సంజయ్ అంటున్నారన్నారు. మాజీ సిఎం కెసిఆర్ పైన ఒత్తిడి తెచ్చి బిఆర్ఎస్‌ను బిజెపిలో విలీనం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. విలీనానికి కెసిఆర్ ఒప్పుకోకపోతే హరీష్ రావు ను అడ్డం పెట్టుకొని బిఆర్ఎస్‌ను చీల్చే అవకాశాలున్నాయని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మహారాష్ట్రలో ఏక్ నాథ్ షిండే ప్రయోగాన్ని తెలంగాణలో బిఆర్ఎస్ పైన బిజెపి చేస్తుందనే అనుమానలున్నాయన్నారు. తెలంగాణలో కాంగ్రెస్‌ను దెబ్బతీయడం కోసమే రెండు పార్టీలు ముసుగు తీసివస్తున్నాయన్నారు. బండి సంజయ్ మాజీ మంత్రి హరీష్‌రావు ప్రజా నేత అని చేసిన వ్యాఖ్యలను బిజెపి ఎంపి రఘునందన్ రావు సమర్థిస్తారా..? అని ప్రశ్నించారు. మెదక్‌లో బిజెపి గెలుపు కోసం లోపాయికారీ ఒప్పం దం జరిగినట్లు బండి సంజయ్ వ్యాఖ్యలు చూస్తుంటే అర్థమౌతోందని అన్నా రు. బిజెపి, బిఆర్ఎస్ ఒకటైనా తెలంగాణలో కాంగ్రెస్‌కు ఇబ్బంది లేదన్నారు.

ప్రభుత్వాన్ని కూల్చుతామంటే చూస్తూ ఊరుకోవాలా?

ప్రభుత్వ సుస్థిరత కోసమే చేరికలు

ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా మొక్కలు నాటాలి

రాష్ట్ర రవాణా బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

ప్రజాపక్షం/కరీంనగర్ప్రతినిధి : కేంద్ర మంత్రి బండి సంజయ్ టీకాంగ్రెస్‌పై చేసిన వ్యాఖ్యలకు మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు. బండి సంజయ్‌పై ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. సోమవారం ఆయన కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడారు. దేశంలో బిజెపి ఎన్ని ప్రభుత్వాలను కూల్చిందో అందరికీ తెలుసని.. బండి సంజయ్ మాటలు దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్టే ఉందని విమర్శించారు. బిజెపి కూల్చిన ప్రభుత్వాల్లో ఎంత మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేశారని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని కూల్చుతామంటే.. చూస్తూ ఊరుకోవాలా? అని నిలదీశారు. తాము ధర్మం తప్పలేదని చెప్పారు. తమ పార్టీలో చేరుతున్న వారికి డబ్బులు ఇవ్వాల్సిన అవసరం తమకు లేదని స్పష్టం చేశారు. డిసెంబర్ 3 వరకు మాకు ఎమ్మెల్యేలను చేర్చుకోవాలన్న ఆలోచనే తమ ప్రభుత్వానికి లేదన్నారు. ప్రభుత్వాన్ని కూల్చుతామని మీరంటే నిలబెట్టడానికి వారు వస్తున్నారన్నారు. ప్రభుత్వ సిస్థిరత కోసమే చేరికలని స్పష్టం చేశారు. కుల గణనపై రెండు రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. కరీంనగర్‌లో సోమవారం కొత్తపల్లి మండలం చింతకుంటలోని శాతవాహన యూనివర్సిటీ ప్రాంగణంలో జరిగిన 75వ వనమహోత్స కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై అధికారులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ భవిష్యత్తు తరాన్ని కాపాడుకునేందుకు సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. వనమహోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నదని తెలిపారు. ఒకప్పుడు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సంజయ్ గాంధీ పిలుపునిచ్చారని గుర్తు చేశారు. కరీంనగర్ జిల్లాలో 43 లక్షల మొక్కల పెంపకానికి ప్రభుత్వం లక్ష్యం విధించిందని తెలిపారు. వివిధ శాఖల అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజలందరూ పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని సూచించారు. మొక్కలు నాటడం ప్రభుత్వ కార్యక్రమమే కాకుండా ప్రజలు తమ బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి మొక్కకు అధికారులు జియో ట్యాగింగ్ చేయాలని సూచించారు. కుటుంబ సభ్యుల పేర్ల మీద మొక్కలు నాటవచ్చని పేర్కొన్నారు. మొక్కలను సంరక్షించే బాధ్యతను అందరూ తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, శాతవాహన యూనివర్సిటీ రిజిస్ట్రార్ వరప్రసాద్, ఆర్డీవో కె.మహేశ్వర్, డిఆర్డీవో శ్రీధర్, డిఎస్ఓ బాలమణి, తహసీల్దార్ రాజేశ్, ఎంపిడివో ప్రభు, కార్పోరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని దివాళా తీయించిన వారే ఆందోళనలు చేయిస్తున్నారు

ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి.చిన్నారెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్: రాష్ట్రాన్ని పూర్తిగా దోచుకొని రాష్ట్రాన్ని దివాలా తీయించిన కెసిఆర్, కెటిఆర్, హరీష్‌రావు మళ్లీ విద్యార్థుల జీవితాలతో ఆడుకునే ప్రయత్నం చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి ఆరోపించారు. బిఆర్ఎస్ వాళ్ల చేతులలో విద్యార్థులు, నిరుద్యోగులను పావులుగా మారొద్దని విజ్ఞప్తి చేశారు. మళ్లీ విద్యార్థులను నిరుద్యోగులను వాళ్ళు వాడుకొని వదిలేస్తారన్నారు. నిరుద్యోగ యువకులు కొన్ని రాజకీయపార్టీలు, కొంత మంది రాజకీయ నాయకుల ప్రొద్బలం వల్ల విద్యార్థులు ఆందోళనలు చేస్తున్నారని, రెచ్చ గొట్టి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడొద్దని ఆ పార్టీలకు తన సూచన అని తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి అన్నారు. సోమవారం సచివాలయం మీడియా పాయింట్ వద్ద ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విద్యార్థులు, నిరుద్యోగులు బాధ చెప్పుకోవాలనుకుంటే ప్రజావాణికి వచ్చి బాధ చెప్పుకోమని కోరుతున్నామని, వారికి అన్ని రకాలుగా అండగా ఉంటామని, దయచేసి రాష్ట్ర ప్రభుత్వా న్ని అప్రతిష్టపాలు చేయొద్దని కోరుతున్నానన్నారు. నిరుద్యోగుల పైన ప్రేమ ఉంటే ఉద్యమంలో విద్యార్థుల ప్రా ణ త్యాగాలతో తెచ్చుకున్న తెలంగాణలో అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ మూడు నెలల్లో ఉద్యోగాలు నింపవచ్చు కదా? అని ప్రశ్నించారు. ఆ ఉద్యోగాలు భర్తీ చేయకుండానే కెసిఆర్ అధికార పగ్గాల నుండి దూరం అయ్యారన్నారు. పదేళ్లు వారు పరిపాలన చేసినప్పటికీ తెలంగాణలోని యూనివర్సిటీలలో టీచింగ్ స్టాఫ్ లేదని, ఉస్మానియా యూనివర్సిటీ ప్రతిష్ట అడుగంటి పోయేలా చేసి ంది కెసిఆర్ సర్కారేనని అందుకే శతాబ్ది ఉత్సవాలకు కెసిఆర్‌ను ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు మా ట్లాడనియ్యలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇటీవలి ఎన్నికల కంటే ముందు రెండు లక్షల ఉద్యోగాలు ఒక సంవత్సరంలో భర్తీ చేస్తామని చెప్పిందని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 30 వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. గ్రూప్ 1 నోటిఫికేషన్ వచ్చిందని, విద్యార్థులు పరీక్షలు రాయగా ఫలితాలు కూడా వచ్చాయన్నా రు.అలాగే మెయిన్స్ షెడ్యూల్ కూడా ఇచ్చామని తెలిపారు.పదిసంవత్సరాలలో 20వేల టీచర్ ఉద్యోగాలు ఖాళీగా ఉంటే ఒక్కటి కూడా గత బిఆర్ఎస్ ప్రభు త్వం భర్తీ చేయలేదని, ఒక్క డిఎస్‌సి కూడా వేయలేదన్నారు. ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ స్కూల్లలో విద్యార్థులకు అన్యాయం చేసిందీ బిఆర్ఎస్ సర్కారేనన్నారు. సర్కార్ రాగానే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్యోగాల భర్తీపై దృష్టి సారించారన్నారు. నిరుద్యోగుల కోసం 11వేల పైచిలుకు పోస్టులతో పలు నోటిఫికేషన్స్ ఇచ్చామని, హా ల్ టికె ట్లు కూడా విడుదల చేశామన్నారు. గత బిఆర్ఎస్ స ర్కారు 10ఏళ్లలో కేవలం 5వేల పోస్టులకు నోటిఫి కేషన్ ఇచ్చి దానిని కూడా నిర్వహించలేకపోయిందన్నారు.

ప్రోటోకాల్ ఉల్లంఘనలు జరగకుండా చూడండి

బిఆర్ఎస్ ఎంఎల్ఎల హక్కులను కాలరాస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

స్పీకర్‌కు కెటిఆర్ బహిరంగ లేఖ

ప్రజాపక్షం/హైదరాబాద్: బిఆర్ఎస్ ఎంఎల్ఎల హక్కులను కాంగ్రెస్ ప్రభుత్వం కాలరాస్తోందని, ప్రోటోకాల్‌ను ఉల్లంఘిస్తున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి.రామారావు ఆరోపించారు.ఎంఎల్ఎల హక్కులు, ప్రోటో కాల్ ఉల్లంఘనలు జరగకుండా చూడాలని రాష్ట్ర ప్రభు త్వ ప్రధాన కార్యదర్శి, జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను కోరారు. ఈ మేరకు కెటిఆర్ సోమవారం స్పీకర్‌కు బహిరంగ లేఖ రాశారు. బిఆర్ఎస్ ఎంఎల్ఎలను కాదని కాంగ్రెస్ నాయకులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల పంపిణీ బాధ్యతలు అప్పగిస్తున్నారన్నారు. శాసన సభ్యుల హక్కులను రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా కాలరా స్తున్నదని, అహంకారపూరితంగా ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీస్తున్నదని మండిపడ్డారు. అవసరమైతే ఈ అంశాన్ని అసెంబ్లీ సమావేశాల్లో లేవనెత్తుతామని చెప్పారు. అధికార పార్టీ ఎంఎల్ఎలు లేని నియోజకవర్గాల్లో కావాలనే ప్రభుత్వం బిఆర్ఎస్ ఎం ఎల్ఎల హక్కులకు భంగం కలిగిస్తున్నదని, ప్రతి సందర్భంలో ప్రోటోకాల్ ఉల్లంఘనలకు పాల్ప డుతూ, రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని తెలిపారు. కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీతో పాటు పలు సంక్షేమ పథకాలకు సంబంధించి లబ్దిదారులకు అందిచాల్సిన చెక్కులను స్థానిక ఎంఎల్ఎను కాదని కాంగ్రెస్ నాయకులే పంపిణీ చేస్తున్నారన్నారు. హుజురాబాద్, మహేశ్వరం, ఆసిఫాబాద్ నియోజకవర్గాల్లో ఇదే పరిస్థితి నెలకొన్నదని ఆ లేఖలో పేర్కొన్నారు. రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా ఎంఎల్ఎల హక్కులను, ప్రోటోకాల్‌ను పరిరక్షించాలని, వారి గౌరవానికి భంగం కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత స్పీకర్‌పైనే ఉన్నదన్నారు.

విష జ్వరాలతో ప్రజలకు ఇబ్బందులు

మంత్రి పొంగులేటి కలెక్టర్

ప్రజాపక్షం/తిరుమలాయపాలెం: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కోరారు. సోమవారం తిరుమలాయ పాలెం మండలం జల్లేపల్లి గ్రామంలో విషజ్వరాలతో బాధపడుతున్న వారిని జిల్లా కలెక్టర్ ముజ్జిమిల్ ఖాన్ తొ కలసి మంత్రి పరామర్శించారు.వారికి మనోధైర్యం కల్పించారు. ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. ఏ గ్రామానికి వెళ్లిన మౌలిక వసతులపై దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయని, ఇచ్చిన మాట ప్రకారం పేద వారికి ఈ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కోసం వీలైనంత తొందరగా నిధులు మంజూరు చేయిస్తానని, గ్రామాలను తీర్చిదిద్దే బాధ్యత ఈ ప్రభుత్వం కచ్చితంగా చేస్తుందని మంత్రి తెలిపారు. గ్రామంలో జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని మంత్రి తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మాలతీ, పంచాయతీ రాజ్ ఇఇ వెంకటరెడ్డి, మిషన్ భగీరథ ఇఇ లు పుష్పలత, తహసీల్దార్ రామకృష్ణ, ఎంపిడిఓ కె.శేషాద్రి, జిల్లా కాంగ్రెస్ నాయకులు చావా శివరామకృష్ణ, ఎంపీపీ బోడ మంగిలాల్ నాయక్, జడ్పిటిసి బెల్లం శ్రీను, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, పోట్ల కిరణ్ అధికారులు, మెడికల్ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ విలీనంపై కిషన్‌రెడ్డి, బండికి భేదాభిప్రాయాలు

హరీష్‌ను తీసుకుని బిఆర్ఎస్‌ను చీల్చాలని చూస్తున్న బండి

విలీనం కోసమే కెటిఆర్,హరీష్ ఢిల్లీలో చర్చలు

టిపిసిసి ఇస్తే తీసుకుంటా మీడియా ఇష్టాగోష్టిలో మధుయాస్కిగౌడ్

ప్రజాపక్షం/హైదరాబాద్: బిఆర్ఎస్‌ను బిజెపిలో విలీనం చేసుకునే అంశంలో కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌ల మధ్య బేధాభిప్రాయాలు ఉన్నాయని టిపిసిసి ప్రచార కమిటీ ఛైర్మన్ మధుయాస్కిగౌడ్ అన్నారు. బిఆర్ఎస్ విలీనానికి కిషన్ రెడ్డి అంగీకరించగా, హరీశ్‌రావును తీసుకుని బిఆర్ఎస్‌ను చీల్చాలని బండి సంజయ్ చూస్తున్నారని, అందుకే ఆయన హరీశ్‌రావును మంచౌదని కితాబునిచ్చారని వ్యాఖ్యానించారు. కవితను జైలు నుంచి విడిపించేందుకు కెటిఆర్,హరీష్‌రావు పాకులాడుతున్నారని, కెసిఆర్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని, బావ బామర్దులు బిఆర్ఎస్‌ను బిజెపిలో విలీనం చేస్తామని ఢిల్లీలో చర్చలు జరుపుతున్నారని ఆరోపించారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్ లోజర్నలిస్టులతో మధుయాస్కిగౌడ్ సోమవారం ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ప్రతిపక్ష నాయకుని హోదాలో ఒక దళితుడు ప్రశ్నించడాన్ని కెసిఆర్ తట్టుకోలేకపోయారని, అందుకే సిఎల్‌పి నేత భట్టి విక్రమార్కకు ప్రతిపక్ష హోదా దక్కకుండా , 12 మంది కాంగ్రెస్ ఎంఎల్ఎలను బిఆర్ఎస్‌లో చేర్చుకున్నారని మధుయాస్కిగౌడ్ దుయ్యబట్టారు. ప్రతిపక్ష హోదాను ఎంఐఎంకు అప్పగించారని గుర్తు చేశారు. పదవులు, ప్యాకేజీల ఆశ చూపి నాడు కెసిఆర్ కాంగ్రెస్ ఎంఎల్ఎలను బిఆర్ఎస్‌లో చేర్చుకున్నారని, తాముబిఆర్ఎస్ ఎంఎల్ఎలను అవినీతి,అక్రమంగా డబ్బులు ఇచ్చి చేర్చుకోవడం లేదని, మంత్రి పదవుల ఆశలు చూపడం లేదని స్పష్టం చేశారు. అందుకే తప్పని పరిస్థితుల్లోనే బిఆర్ఎస్ ఎంఎల్ఎలను కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్నామని వివరించారు. ఎఐసిసి అనుమతితోనే కాంగ్రెస్‌లో చేరికలు జరుగుతున్నాయన్నారు. పదేళ్ల పాటు సొంత పార్టీకి చెందిన మంత్రులు, ఎంఎల్ఎలను కెసిఆర్ గేటు ముందు నిలబెట్టారని, అందుకే వారు కెసిఆర్ ఆహంకారాన్ని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్‌లో చేరుతున్నారన్నారు. గద్దర్, విమలక్కను కూడా కెసిఆర్ సమయం ఇవ్వలేదని, ప్రగతిభవన్ గేటు వద్దనే గద్దర్ గంటల తరబడి నిలబడ్డారని గుర్తు చేశారు. పదేళ్లు రాష్ట్రంలో నియంతృత్వ పాలన సాగిందని విమర్శించారు.బిఆర్ఎస్ పాలన పట్ల ప్రజలు విసిగి, వేసారిపోయి కాంగ్రెస్ కు అధికారం ఇచ్చారన్నారు.గత ప్రభుత్వం కనీసం విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయకుండా విద్యార్థులను ఇబ్బంది పెట్టిందన్నారు. బిఆర్ఎస్ ఎంగిలి మెతుకులు తిన్న కొందరు బిసి నాయకులమని చెప్పుకుంటూ సచివాలయం ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారని ఆరోపించారు. ఉద్యోగాలు కోరుకునే వారు పరీక్షలను వాయిదా వేయాలని కోరుకోరని చెప్పారు.నారాయణ, శ్రీచైతన్య విద్యాసంస్థలలో కెటిఆర్,హరీష్‌రావు, కవితకు 15 శాతం వాటా ఉ న్నదన్నారు. ప్రభుత్వ నోటిఫికేషన్లు వాయిదా వేస్తే శిక్షణ సంస్థలకు లాభమని, ఆయా సంస్థలకు రూ. 100 కోట్లు లబ్ధి చేకూరుతుందని, ఇందులో హరీష్, కెటిఆర్, కవితకు వాటా ఎంత అని ప్రశ్నించారు.

పిసిసి ఇస్తే తీసుకుంటా.. ఇతర పదవి తీసుకోను

ఢిల్లీలో పిసిసిపైన చర్చ లేదని, తనకు పిసిసి ఇస్తే తీసుకుంటానని, ఇతర పదవి ఇస్తే తీసుకోబోనని మధుయాస్కి గౌడ్ స్పష్టం చేశారు. పార్టీకి విదేయునిగా కాంగ్రెస్‌ను అధికారంలోనికి తీసుకురావడానికి అనేక పోరాటాలు చేశానని, విద్యావంతునిగా అన్ని విధాలుగా తనకు అర్హతలు ఉన్నాయని, తనను బిసి కోటాగా ప్రచారం చేయడం తగదని తెలిపారు. పార్లమెంట్‌లో రాహుల్ గాంధీని ప్రతిపక్ష నాయకునిగా ఉండాలనిరేవంత్ రెడ్డి ఆ తర్వాత సిద్ధరామయ్య ప్రతిపాదించారన్నారు. కాంగ్రెస్ అధికారంలోనికి వచ్చేందుకు తాను, రేవంత్ రెడ్డి చాలా కష్టపడ్డామన్నారు. తాను విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో ఉన్నానని, నేరుగా యుఎస్ఎగా నుంచి రాలేదని, కాంగ్రెస్ పార్టీలో 50 ఏళ్లకుపై ఉన్నానని వివరించారు.

ఇతర పార్టీలకు చెందిన వారిని ఏకంగా మంత్రివర్గంలోనే తీసుకున్న బిజెపి

పలు రాష్ట్రాలలో ఇతర రాజకీయ పార్టీలకు చెందిన వారిని అధికారంలో ఉన్న బిజెపి ఏకంగా మంత్రివర్గంలోనికి తీసుకున్నదని మధుయాస్కి గౌడ్ విమర్శించారు. పలు రాష్ట్రాలలో అక్కడి రాష్ట్ర ప్రభుత్వాలను బిజెపి కూలగొడితే,అందుకు కెసిఆర్ మద్దతునిచ్చారని, బిజెపి, బిఆర్ఎస్ ఒక్కటేనని విమర్శించారు. కెసిఆర్ ఒక దొరలాగా బావిస్తారని, ఆయనకు ఆహంకారం, కులపిచ్చి ఎక్కువ అని దుయ్యబట్టారు.

కార్మికులకు వారంతపుసెలవులు అమలు చేయాలి

ఎఐటియుసి డిమాండ్

ప్రజాపక్షం/హైదరాబాద్ : జిహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికులందరికీ వారంతపు సెలవులను అమలు చేయాలని ఎఐటియు సి నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలోతెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి)ప్రధాన కార్యదర్శి కె. యేసు రత్నం రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.మహేందర్, చర్లపల్లి రాములు,కోశాధికారి వి.హరిన

ప్రజాపక్షం
మంగళవారం, జులై 16

నీతి ఆయోగ్ 'ప్రగతి నివేదిక'

'అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు అభివృద్ధి పథంలో ముందుకెళుతున్నాయి. కేంద్రప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుకు దోహదం చేస్తున్నాయి' అంటోంది నీతి ఆయోగ్ శుక్రవారం విడుదల చేసిన 2023–24 సంవత్సర 'స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల' (ఎస్‌డిజి) నివేదిక. దాని సంఖ్యలనే ప్రామాణికంగా తీసుకుంటే 100 సంఖ్యను గరిష్ట అభివృద్ధికి సూచికగా అనుకుంటే భారత్ ఎస్‌డిజి 2018లో 57, 2019–20లో 60, 2020–21లో 66, 2023–24లో 71 పాయింట్లు.

ఈ సహస్రాబ్ది (మిల్లీనియం) ప్రారంభంలో ఐక్యరాజ్య సమితి నిర్వహించిన మిల్లీనియం సమ్మిట్ ప్రపంచ దేశాలకు ఎస్‌డిజిలను, వాటి సాధనకై అభివృద్ధి చెందిన దేశాలు పేద దేశాలకు అందించాల్సిన సహాయాన్ని నిర్ణయించింది. స్వచ్ఛంద విరాళాల ప్రకటన ఆధారంగానే ఆ నిర్ణయం జరిగింది. పదేళ్లు గడిచిన తర్వాత సమీక్షిస్తే సంపన్నదేశాలు తమ హామీలు నెరవేర్చటంలో విఫలం చెందినట్లు తేలింది. మళ్లీ కొత్త పునరుద్ఘాటనలు, వాగ్దానాలు జరిగాయి. ప్రపంచంలో ఆకలి, దారిద్ర్యం, నిరుద్యోగం, గృహవసతిలేమి, అసమానతలు నిర్మూలన దిశలో ఉమ్మడిగా నిర్దేశించుకున్న లక్ష్యాలే ఈ ఎస్‌డిజిలు (సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ గోల్స్). పర్యావరణ పరిరక్షణ, బాహ్యవాతావరణ పరిస్థితులు మరింత క్షీణించకుండా నిరోధించటం, మెరుగుపరచుకోవటానికి తీసుకోవలసిన చర్యలు అన్నిటికన్నా ప్రధానం.

భారత్ యుఎన్ నిర్దేశిత 17 అంశాలు కొలబద్దలుగా తన అభివృద్ధిని రాష్ట్రాలవారీ కొలవటాన్ని 2018లో ప్రారంభించింది. దేశం స్థూల ఎస్‌డిజి స్కోరు 2023–24లో 71కి చేరినట్లు తెలిపింది. 2018లోని ప్రాతిపదిక రిపోర్టు 57 పాయింట్లనుండి 2020–21లో 66 పాయింట్లకు, 2023–24లో 71 పాయింట్లకు చేరుకోవటాన్ని గణనీయమైన పురోగతిగా నీతి ఆయోగ్ పేర్కొన్నది. 2018లో 42–69 మధ్యలో ఉన్న అనేక రాష్ట్రాలు 2023–24లో 57–79కి చేరినట్లు నివేదిక తెలిపింది. లక్ష్యాలు 1 (దారిద్ర్య రహితం), 8 (హుందాతనంతోకూడిన పని, ఆర్థిక పురోగతి), 13 (వాతావరణ పరిరక్షణ కార్యాచరణ), 15 (భూమిపై జీవనం) మంచి పురోభివృద్ధి ఉన్నట్లు తెలిపింది. 2018–2023–24 మధ్య అతివేగంగా అభివృద్ధి చెందిన రాష్ట్రాలు ఉత్తరప్రదేశ్(స్కోరులో పెరుగుదల 25), జమ్మూ–కశ్మీర్ (21), ఉత్తరాఖండ్ (19), సిక్కిం (18), హర్యానా (17), అసోం, త్రిపుర, పంజాబ్ (16 చొప్పున), మధ్యప్రదేశ్, ఒడిసా (15 చొప్పున). బిమారు (బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, యుపి) రాష్ట్రాల్లో బిహార్ ఇప్పటికీ 57 పాయింట్లతో అట్టడుగు స్థానంలోనే ఉంది. కాగా 74 పాయింట్లతో తెలంగాణ 11వ, ఆంధ్రప్రదేశ్ 10వ స్థానంలో ఉన్నాయి.

దారిద్ర్యరహితం కేటగిరీలో పురోగతి 2020–21 నుండి 2023–24 మధ్యకాలంలో 12 పాయింట్లు పెరిగి అది నెం.1 స్థానంలోకి వచ్చింది. కేటగిరి 8 పని, ఆర్థికాభివృద్ధి కేటగిరిలో 2022–23లో స్థిరధరల ప్రకారం జిడిపి వార్షిక వృద్ధిరేటు 5.88 శాతంగా ఉందని, నిరుద్యోగిత రేటును 6.2 నుండి 3.40కు తగ్గించామని గొప్పలు చెప్పుకుంది. అయితే సిఎంఐఇ వంటి స్వతంత్ర సంస్థలు ఇప్పుడు దేశంలో నిరుద్యోగిత రేటు 8 శాతానికి చేరినట్లు చెబుతుంటే ప్రభుత్వం వాటిని కొట్టిపారేస్తున్నది. ఇక, వాతావరణ పరిరక్షణ చర్యల్లో గణనీయమైన పురోగతి ఉందంటూ, 53 పాయింట్లనుండి 67 పాయింట్లకు స్కోరు పెరిగినట్లు చెబుతోంది.

అయితే లింగ సమానత్వంలో స్కోరు 36 నుండి 49కి చేరింది. ఆకలి నిర్మూలనలో ఒక అడుగు ముందుకేశామన్నారేగాని స్కోరు చెప్పలేదు. భూమిపై జీవితం కేటగిరిలో స్కోరు 66 నుండి 75కు పెరిగిందంటూ సంతృప్తి వ్యక్తం చేశారు. స్థూల స్కోరు 100కు చేరటానికి ఇంకా ఎన్నేళ్లు పడుతుందో. 2047కైనా సాధ్యమేనా? ఇది సమాధానం లభించని ప్రశ్న.

ఏజెన్సీ ప్రజల నోట్లో మన్నుకొట్టి గోదావరి నీళ్లు తరలించరాదు

సీతారామ ప్రాజెక్టు నీరు కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల ఏజెన్సీ ప్రాంతానికి ముందుగా ఇవ్వాలి

జె.సీతారామయ్య
IFTU రాష్ట్ర ఉపాధ్యక్షులు
9490700954

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, నీటి పారుదల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు 19.6.2024న సీతారాం ప్రాజెక్టును ట్రైల్ రన్ చేశారు. త్వరలో సీతారాం ప్రాజెక్టు నీళ్లను పాలేరు చెరువుకు సప్లయి చేస్తామని ఈ సందర్భంగా ముగ్గురు మంత్రులు అన్నారు. గోదావరినది నీళ్లను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రతి ఎకరా సాగుకు అందిస్తామన్న లక్ష్యంతో అశ్వాపురం మండలం కుమ్మరిగూడెంలో సీతారామ ప్రాజెక్టును ప్రారంభించారు. 2005లో నాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి గోదావరి నదిపై ఇందిరా సాగర్, రాజీవ్ సాగర్‌ల పేరున ప్రాజెక్టును ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం సీతారాం ప్రాజెక్టుతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అన్ని ఏజెన్సీ మండలాల సాగుభూములన్నింటికీ మొదటి దశలోనే సాగునీళ్లు, తాగునీళ్లు అందిస్తామని జిల్లాను సస్యశ్యామలం చేస్తామన్న హామీతో ది.16.2.2016న నాటి ముఖ్యమంత్రి కెసిఆర్ టేకులపల్లి మండలంలోని రోళ్లపాడు చెరువును రిజర్వాయర్ కోసం శంకు స్థాపన చేశాడు. అక్కడి నుండి టేకులపల్లి మండలం ఆళ్లపల్లి, గుండాల మండలాలకు, బయ్యారం చెరువును బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా మార్చి గార్ల, బయ్యారం, డోర్నకల్ ఏరియాలకు సాగునీరు అందించేందుకు మొదటి డిజైన్ రూపొందించబడింది. రోళ్లపాడు రిజర్వాయర్ పూర్తయితే మహబూబాబాద్ జిల్లాలోని ఏజెన్సీ మండలాలైన గంగారం, పాకాల కొత్తగూడ తదితర ఏజెన్సీ మండలాలకు సాగునీరు అందించగల అవకాశం ఉంటుంది. దీని వలన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దాని పక్కనే ఉన్న మహబూబాబాద్ జిల్లాలోని ఏజెన్సీ మండలాలను సస్యశ్యామలం చేసేందుకు తోడ్ప డుతుంది. ఆ తదుపరి సీతారాం ప్రాజెక్టు మిగులు జలాలను బయట ప్రాంతాలకు పంపించవచ్చు.

సీతారాం ప్రాజెక్టు నిర్మాణ క్రమంలో మొదట డిజైన్ చేయబడిన 26 మండలాలలో 16 ఏజెన్సీ మండలాలు ఉన్నాయి. ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణానికి రూపొందించిన డిజైన్‌ను మార్చిన ప్రస్తుత డిజైన్ వల్ల మొత్తం 6లక్షల 74 వేల 387 ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఇందులో 4లక్షల 60వేలు ఎకరాలు మైదాన ప్రాంతమైన ఖమ్మం జిల్లా పరిధిలోనివి.ఇందులో నుండి 3లక్షల ఎకరాలు నాగార్జునసాగర్ పాత ఆయకట్టుకు సాగునీరు పంపించనున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు కేవలం రెండు లక్షల ఎకరాలకు తూతూమంత్రంగా సాగు నీళ్ల ఇచ్చే విధంగా ప్లాన్ ను మార్చివేశారు.

గోదావరి నదిపై నిర్మిస్తున్న సీతారామ ప్రాజెక్టు ఆరంభ ప్రాంతానికి నీళ్లు ఇవ్వకుండా బయటకు తరలించుకపోవడం అన్యాయమే కాదు. సహజ న్యాయ సూత్రాలకు, చట్టాలకు వ్యతిరేకంగా జల దోపిడీకి పాల్పడడం,ఆదివాసి జిల్లాకు రైతులకు, తీరని ద్రోహం చేయడమే అవుతుంది.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు తీవ్ర అన్యాయం చేస్తూ రోళ్లపాడు రిజర్వాయర్, బయ్యారం చెరువును బ్యాలన్సింగ్ రిజర్వాయర్ గా చేస్తామన్న పనులను గత 9 ఏండ్లుగా బిఆర్ ఎస్ ప్రభుత్వం గాలికి వదిలేసింది. రోళ్లపాడు చెరువులో శిలాఫలకం 2016, ఫిబ్రవరి 16 న వేశారు. అదే రోజున ఖమ్మం జిల్లాలో భక్త రామదాసు ప్రాజెక్టుకు శిలాఫలకంను కెసిఆర్ వేశారు. భక్త రామదాసు ప్రాజెక్టును 11 నెలల్లో పూర్తి చేసిన కేసిఆర్ ప్రభుత్వం 9 ఏండ్లు గడిచినా సీతారాం ప్రాజెక్టులో రోళ్లపాడు రిజర్వాయర్ పనులను వదిలివేయటం ఆదివాసి ప్రాంతాలపై నిర్లక్ష్యంకు నిదర్శనమని చెప్పవచ్చు.సీతారాం ప్రాజెక్టు నుండి నాగార్జునసాగర్ ఆయకట్టు ప్రాంతం పాలేరుకు అక్కడి నుంచి ఆంధ్రకు నీళ్లు పంపించే కాల్వలను ఆగమేఘాల మీద టెండర్లు పిలిచి పూర్తి చేయడం ట్రైల్ రన్ చేయడం చూస్తే ఆదివాసి జిల్లాపై వివక్ష, బైట ప్రాంతాలకు నీటి తరలింపుపై ఉన్న ప్రేమ అర్థం చేసుకోవచ్చు.

షెడ్యూల్ ఏరియాపై శీతకన్ను..

కొత్తగూడెం జిల్లాలోని అశ్వాపురం మండలం కుమ్మరికుంట వద్ద గోదావరి నీళ్లను పారించేందుకు ఏర్పాటు చేసిన సీతారాం ప్రాజెక్టు నీళ్లు మొట్ట మొదటగా పినపాక, భద్రాచలం, ఇల్లందు, కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గ ప్రాంతాలకు అందించాల్సి ఉంది.

ఒక పక్కన రోళ్లపాడు రిజర్వాయర్ తో మహబూబాబాద్ జిల్లా, ములుగు అసెంబ్లీ నియోజకవర్గ మండలాలకు నీళ్లు ఇవ్వవచ్చు. కానీ గత బిఆర్ఎస్ ప్రభుత్వం దీన్ని ఏమాత్రం పట్టించు కోకుండా తీరని అన్యాయం చేసింది. మరో పక్కన సీతారాం ప్రాజెక్టు నీళ్లను ములకలపల్లి,ఏనుకూరు ద్వారా పాలేరు చెరువుకు అనుసంధానం చేసి ఆంధ్ర ప్రాంతానికి నీళ్లు పంపించే పనులను పూర్తి చేశారు. ప్రాజెక్టు డిజైన్ మార్పువల్ల పినపాక నియోజకవర్గంలో 1718 ఎకరాలు,కొత్తగూడెం నియోజకవర్గంలో 40536 ఎకరాలు, ప్రాజెక్టు పుట్టిన అశ్వాపురంలో 1,396ఎకరాలు,ఇల్లందు అసెంబ్లీ నియోజక వర్గంలో 3670 ఎకరాలకు మాత్రమే సాగునీరు ఉంటుంది.

మైదాన ప్రాంతమైన ఖమ్మం జిల్లాలో సత్తుపల్లి నియోజక వర్గానికి 1,30,006 ఎకరాలు, వైరా నియోజకవర్గానికి 1,26,911 ఎకరాలు, మధిర నియో జకవర్గం 1,26,412 ఎకరాలు, పాలేరు నియోజక వర్గం 42,311ఎకరాలు, ఖమ్మం నియోజకవర్గానికి 33,368 ఎకరాలు మొత్తంగా నాగార్జున సాగర్ పారుతున్న ఖమ్మం జిల్లాకు 4లక్షల 60వేల ఎకరాలు భూములకు సాగునీళ్లు అందించే ఏర్పాటు చేయబడింది.ప్రాజెక్టుకు భూములు గుంజుకొని కాల్వలు తీసి పారుతున్న నీరు ఏజెన్సీ జిల్లా అయిన కొత్తగూడెం జిల్లాకు ఇవ్వకుండా ప్రజల కంట్లో కారం కొట్టి నోట్లో మన్ను కొట్టి జల దోపిడీకి పాల్పడుతున్నారు.

మహబూబాబాద్ జిల్లాలోని ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గ ప్రాంతంలో11,870ఎకరాలకు, డోర్నకల్ నియోజకవర్గంలో కేవలం 3000 ఎకరాలకు సాగునీరు అందుతుంది. రోళ్లపాడు ప్రాజెక్టు రిజర్వాయర్ నిర్మాణం జరిగితే ఇల్లందుతో పాటు, పినపాక, డోర్నకల్, ములుగు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఆదివాసుల భూములన్నిటికీ సాగునీరు అందించే అవకాశం ఉంటుంది.

రోళ్లపాడు, బయ్యారం బ్యాలన్సింగ్ రిజర్వాయర్‌కోసం ఉద్యమిద్దాం

నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ 2016 ఫిబ్రవరి 16న శిలాఫలకం వేసి హామీ ఇచ్చిన ప్రకారం సీతారామ ప్రాజెక్టు నీళ్లు ముందుగా కొత్తగూడెం జిల్లాకు,పక్కనే ఉన్న మహబూబాబాద్ జిల్లా ఏజెన్సీ ప్రాంతానికి అందించే పనులు పూర్తి చేయాలని, రోళ్ళపాడు రిజర్వాయర్ నిర్మాణం పనులు యుద్ధప్రాతిపదికన పూర్తిచేసి ఇల్లందు, కొత్తగూడెం, మణుగూరు, డోర్నకల్,ములుగు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఏజెన్సీ మండలాలన్నింటికీ మొట్ట మొదటగా సాగునీరు అందించేం దుకు, ఆదివాసుల భూములను మూడు పంటలు పండే విధంగా సస్యశ్యామలం చేస్తామని ఇచ్చిన హామి అమలు కోసం ఉద్యమం చేయాల్సిన అవసరం ఉంది.పదేళ్ల కాలంలో కేసీఆర్ ప్రభుత్వం దీనిని విస్మ రించింది. బిఆర్ఎస్ ప్రభుత్వం డిజైన్ మార్చి వేయ డం వల్ల ఆదివాసి మండలాలకు జరుగు తున్న అన్యాయం ఎడల ఏజెన్సీ ప్రాంత ఎమ్మెల్యేలు చోద్యం చూశారు.

రైతులకు కాంగ్రెసు పార్టీ ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నెర వేర్చాలి. కాంగ్రెసు పార్టీ తమ ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్నట్టుగా సీతారాం ప్రాజెక్టు నీళ్లను మొట్ట మొదటగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వాపురం, మణుగూరు, పినపాక, భద్రాచలం, బూర్గంపాడు, పాల్వంచ,లక్ష్మీ దేవి పల్లి, టేకులపల్లి, గుండా ల, ఆళ్లపల్లి, ఇల్లందు,గార్ల,బయ్యారంతో పాటు మహబూబాబాద్ జిల్లాలోని గంగారం,కొత్తగూడెం, గార్ల, య్యారం తదితర ప్రాంతాలకు సాగునీరు అందించే విధంగా తక్షణమే అవసరమైన చర్యలు తీసుకోవాలి.

ప్రభుత్వంపై వత్తిడి తేవాలి

సీతారాం ప్రాజెక్ట్ నీళ్లను మొదటి విడతగా ఏజెన్సీ ప్రాంతానికి అందించే విధంగా ఏజెన్సీ ప్రాంత ఎమ్మెల్యేలు ఎంపీలు ప్రజా ప్రతినిధులు ఇప్పటికైనా నోరు విప్పి ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలి. రోళ్ళపాడు రిజర్వాయర్‌ను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేసి కొత్త గూడెం, మహబూబాబాద్ జిల్లాలోని అన్ని మండలాలకు సాగునీరు అందించాలి.సీతారాం ప్రాజెక్టు నీళ్లను భద్రాచలం, పినపాక, కొత్తగూడెం, ఇల్లందు, మహబూ బాబాద్, డోర్నకల్, ములుగు అసెంబ్లీ నియోజకవర్గంలోని అన్ని ఏజెన్సీ మండలాలకు సాగునీరు అందించాలి. బయ్యారం చెరువును బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా తక్షణమే పూర్తిచేయాలి. ఈ కోర్కెల సాధనకై ఉద్యమపార్టీలు, ఆదివాసీ సంఘాలు రాజకీయాలకు అతీతంగా ఏజన్సీ రైతాంగం ఉద్యమాన్ని చేపట్టాలి.

సింగరేణి 'సేఫ్టీ' వివాదం

2024 జులై 9 న సింగరేణి ట్రేడ్ యూనియన్ మరియు అధికారుల సంఘం నాయకులకు శిక్షణ తరగతి జరిగింది. కొత్తగూడెం ఇల్లందు క్లబ్ లో ''సేఫ్టీ మేనేజుమెంట్ ప్లాన్'' లో తర్ఫీదు పొందడానికి 11 డివిజన్ ల నుండి 50 మందికి పైగా హాజరయ్యారు. రక్షణ విభాగ ఉన్నతాధికారి ''నేను కంపెనీ జనరల్ మేనేజర్ సేఫ్టీ హోదాలో మాట్లాడుతున్నానని ఉపన్యాసం ప్రారంభించాడు.నేను ఉద్యోగ నియామకం అయిన 1981లో బొగ్గు గనుల ప్రమాదంలో 54 మంది చనిపోయారని గుర్తుచేశాడు. ఇప్పుడు రోజుకు ప్రమాదాల్లో గాయపడిన కార్మికులు 18 నుండి 20 మంది వరకు హాస్పిటల్స్ లో ఇన్ పేషెంట్ గా చికిత్స పొందుచున్నారని ఆవేదనతో తెలిపాడు. బొగ్గు గనులలో పాటించవలసిన రక్షణ గురించి బైబిల్ లాంటి రెగ్యులేషన్స్ ఉన్నగాని ఆచరణ కరువైందని తెలిపారు. గతంలో రక్షణను పురమాయించడానికి టైప్ మెషిన్ తో లెటర్స్ ను ఇచ్చే వారని, ఇప్పుడు కంప్యూటర్ సిస్టమ్ లో నిమిషాల మీద ప్రింట్ తీసి లెటర్ లను ఇచ్చే సౌలభ్యం పెరిగినప్పటికి లెటర్ లను ఇచ్చే పద్ధతి బంద్ అయిందని వివరించాడు. నీళ్ల దగ్గరికి తీసుకపోతే గుర్రం నీళ్లు తాగే పరిస్థితి పోయి నీళ్లు తాగించే పరిస్థితులు వచ్చినవని ఉదాహరించాడు. ''సేఫ్టీ అవేర్ నెస్ పోగ్రామ్స్''ను నిర్వహించి, రక్షణతో పని చేసే స్ఫూర్తిని పెంపొందించడానికి లెటర్ లను ఇస్తూ కంప్యూటర్ లో అఫ్ లోడ్ చేయాలని ఇచ్చిన ఆదేశాలు అమలు కాలేదని తెలిపాడు. సింగరేణి బొగ్గుగనుల్లో సేఫ్టీ మేనేజ్‌మెంట్ ప్లాన్‌లో భాగంగానే మొదటి ప్రయోగంగా ఫ్రంట్‌లైన్ సూపర్ వైజర్ సెల్ ఫోన్ వాట్సాప్ కు ''ఎల్లో కార్డ్ ''జారీ చేస్తున్న విధానం వివాదంగా మారింది. యాజమాన్యం దాన్ని సమర్థించుకుంటోంది. దాన్ని వ్యతిరేకిస్తున్న కార్మికుల భద్రతా సమస్యల హెచ్చరికలో తమ భాగస్వామ్యాన్ని కోరుతున్నారు. చరిత్ర చూస్తే సింగరేణి అధికారులు సంస్థాగత విధానాలను ఇష్టానుసారంగా రూపొందించి కార్మికులపై ఉక్కుపాదం మోపడం కొత్తకాదు. చట్టాలను,సహజ న్యాయ విధానాలను, కార్మికుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా ఒంటెత్తు పోకడలతో కార్మికులపై ప్రయోగించిన సంస్కరణలకు వ్యతిరేకంగా పోరాటాలు జరుగుచునే ఉన్నవి. నిజంగా బొగ్గు గని ప్రమాదాలను నివారించాలనే ఉద్దేశ్యం యాజమాన్యంకు ఉన్నట్లయితే, ప్రణాళిక కార్యాచరణలో కార్మికులను భాగస్వామ్యం చేయాలి. పని స్థలాల్లో రక్షణ లోపాలను, ప్రమాదాల ఘంటికలను తెలపడానికి సెల్ ఫోన్‌లో వాట్సాప్ మెసేజ్ చేసే అవకాశాలను కార్మికులకు కూడా ఇవ్వాలి.ఎందుకంటే ? జిడికె 9 ఇంక్లైన్‌లో గ్యాస్‌వాసన భరించలేకపోతున్నామని కార్మికులు వేడుకున్నప్పటికీ ''ఉల్లిపాయల వాసన'' చూస్తూ పనిచేయాలని ఒత్తిడి చేయడం వలన 1986 మార్చి 27 న వెలుబడిన విషవాయువుల వలన ఏడుగురు కార్మికులు, ఒక అధికారి చనిపోయాడు. జిడికె 7 ఎల్ఇపి (లైఫ్ ఎక్స్ టెన్షన్ ప్రాజెక్ట్) బాటం నుండి నీళ్లు వస్తున్నాయనే కార్మికుల సూచనను పట్టించుకోనందున 2003, జూన్ 16న ఒక్కసారిగా వచ్చిన నీటి ప్రవాహంలో 17 మంది కార్మికులు చనిపోయారు.జిడికె 8ఎ ఇంక్లైన్ లో బొగ్గు బాయి టాప్(పైకప్పు)నుండి శబ్దాలు, ప్రకంపనలు వస్తున్నాయని కార్మికులు ఫిర్యాదు చేసినప్పటికీ వినకుండా ఒత్తిడిచేసి పనిచేయించడం వలన 2003 అక్టోబర్ 16 రాత్రి బదిలీలో పైకప్పు కూలి 10 మంది కార్మికులు చనిపోయారు. ఈ ఘోర ప్రమాదాలకు వ్యతిరేకంగా కార్మికవర్గం చేసిన పోరాటాలకు అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ''కోర్ట్ ఆఫ్ ఎంక్వైరీని ఏర్పాటు చేయించి జస్టీస్ బిలాల్ నజ్కితో విచారణ జరిపి ఇచ్చిన నివేదికపై చర్యలు తీసుకోలేదు. అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్‌లో బొగ్గు గని సైడ్‌వాల్‌లో పగుళ్లు వచ్చినవని కార్మికులు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోనందున 2022 మార్చి 7న బొగ్గు వాల్ కూలి ఇద్దరు కార్మికులు, ఇద్దరు అధికారులు చనిపోయారు. కేంద్ర బొగ్గు గనుల మంత్రిత్వ శాఖ తెలిపిన వివరాల ప్రకారంగా 2015 నుండి 2021 నవంబర్ 30 వరకు సింగరేణి బొగ్గు గనుల ప్రమాదాల్లో 67మంది చనిపోయారు. తీవ్ర ప్రమాదాలు 1,118 జరిగినవి. ''బొగ్గు గనుల నిబంధనలు 2017'' ప్రకారంగా బొగ్గు గనులలో రక్షణ సాధారణ బాధ్యతగా, వ్యక్తిగత బాధ్యతగా పేర్కొనడం జరిగింది. కాబట్టి రక్షణ గురించి ''ఎల్లో కార్డును'' జారీచేసే భాగస్వామ్యములో అధికారులకు, కార్యనిర్వాహక యంత్రాంగంకు అవకాశం కల్పించినట్లుగానే కార్మికులకు కూడా తమ సెల్‌ఫోన్ వాట్సాప్ ద్వారా రక్షణ ఏర్పాట్ల గురించి మెసేజ్ చేసే అవకాశాన్ని కల్పించాలని కోరుచున్నారు.

మేరుగు రాజయ్య, 9441440791

భుజం నొప్పికి కారణాలేంటి...

మనకు అండగా నిలిచే వ్యక్తిని 'కుడి భుజం' అంటాం. అంగబలానికి, అర్థబలానికి భుజబలం తోడైతే తిరుగేలేదని చెబుతాం. భుజం భుజం కలిపి.. అంటూ సమైక్యతను చాటుతాం. ఈ పద ప్రయోగాలు భుజానికి ఉన్న ప్రాధాన్యాన్ని తెలియజేస్తాయి.

భుజం ఆరోగ్యంగా ఉన్నప్పుడే.. శరీరంలో చురుకైన కదలికలు ఉంటాయి. చిన్నాపెద్దా పనులు స్వతంత్రంగా చేసుకోగలం. కానీ చాలామంది భుజానికి సంబంధించిన సమస్యలను నిర్లక్ష్యం చేస్తుంటారు. ప్రస్తుతం సమయంతో పనిలేకుండా కూర్చుని చేసే ఉద్యోగాలు..తగ్గిన శారీరక శ్రమ..దీంతో ఎక్కువమంది భుజాల నొప్పితో బాధపడుతున్నారు. వినేవారికి ఇది చిన్న సమస్య..

ఎప్పుడైతే మీకు భుజం నొప్పి వచ్చిందో దానికి కారణం మీ అలసట అని గుర్తించాలి. కానీ, ఎప్పుడైతే మీరు డాక్టర్‌ను సంప్రదించి చెకప్ చేయించుకుంటారో అప్పుడే మీకు సరైన కారణం తెలుస్తుంది. దీర్ఘకాలికంగా కనుక భుజం నొప్పితో బాధపడుతుంటే మరింత జాగ్రత్తగా ఉండాలని గుర్తుంచుకోండి. ఒకవేళ మీరు భుజం నొప్పితో కొద్ది రోజుల పాటు బాధపడుతూ ఉండి మెడ, భుజాల వద్ద ఏదో తెలియని సెన్సేషన్, బాగా స్టిఫ్‌గా ఉండడం వంటి లక్షణాలను ఎదుర్కొంటే మీరు సరైన విధంగా నిద్రపోలేదని అర్థం. అంటే పక్కకు తిరిగి నిద్రపోయే సమయంలో భుజాలపై ఒత్తిడి పడి సరైన పొజిషన్‌లో లేనప్పుడు ఇలాంటి నొప్పి వస్తుంది. కాబట్టి నిద్రపోయే సమయంలో జాగ్రత్త వహించాలి. ఒకొక్కసారి చేతులను పైకి ఎత్తలేరు, బరువు వస్తువులను ఎత్తలేరు, కంప్యూటర్ ముందు పనిచేయలేరు. ఎంతగా ఇబ్బందిపడతారంటే.. సరిగ్గా నిద్ర పట్టదు. దీంతో భుజం నొప్పి నుంచి ఉపశమనం కోసం పెయిన్ కిల్లర్స్ ను ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. అయితే అలా ఎక్కువగా పెయిన్ కిల్లర్స్ ఉపయోగిస్తే.. సైడ్ ఎఫెక్ట్స్ కూడా ఏర్పడే ప్రమాదం ఉంది.ఒకవేళ కనుక కొద్ది రోజుల వరకు ఈ సమస్య తగ్గకపోతే అది సీరియస్‌గానే మీరు భావించాలి.

ప్రధాన సమస్యలు ఇవే..

చాలామంది భుజాల సమస్యలను ప్రారంభ దశలో పెద్దగా పట్టించుకోరు. కానీ ఓ దశకు వచ్చేసరికి.. ఓ మోస్తరు వస్తువులను కూడా పైకి లేపలేకపోతారు. చిన్నచిన్న పనులు కూడా చేసుకోలేకపోతారు. ప్రధానంగా నాలుగు రకాల రుగ్మతలు మనల్ని ఇబ్బంది పెడతాయి. అవి..

ఫ్రోజెన్ షోల్డర్

ఈ సమస్య ప్రధానంగా మధుమేహ రోగుల్లో కనిపిస్తుంది. ఇతరులకూ రావచ్చు. కారణం ఏమైతేనేం, భుజం కీలు చుట్టూ ఉండే 'క్యాప్సుల్' పొర బిగుసుకుపోవడం వల్ల ఫ్రోజెన్ షోల్డర్ సమస్య తలెత్తుతుంది. ఈ ఇబ్బంది 40–60 ఏండ్ల వారిలో అధికం. ప్రమాదకరం కాకపోయినా,దీర్ఘకాలం బాధపెడుతుంది.

లక్షణాలు

*భుజం బిగుసుకుపోవడం.
*కదలికలు తగ్గిపోవడం.
*నిద్రలో తీవ్రమైన భుజం నొప్పి.
*బట్టలు వేసుకుంటున్నప్పుడు ఇబ్బంది.
*చేతులు కదిలించలేని పరిస్థితి.
*స్నానంలో వీపు రుద్దుకోలేకపోవడం.

ఎలా గుర్తించడం..

ఎక్స్‌రే ద్వారా గుర్తించలేం. రోగి లక్షణాలను బట్టి ఎంఆర్ఐ ద్వారా నిర్ధారించే వీలుంది.

చికిత్సా విధానం.. ప్రారంభదశలో గుర్తిస్తే చిన్నపాటి వ్యాయామాల ద్వారా నియంత్రణలోకి తీసుకురావచ్చు.ఇంటి దగ్గరే ఫిజియోథెరపీ చేసుకోవచ్చు. సమస్య తీవ్రంగా ఉన్నప్పుడు మీ వ్యక్తిగత వైద్యుని సంప్రదించండి.

షోల్డర్ డిస్‌లొకేషన్...

షోల్డర్ డిస్‌లొకేషన్..దీన్నే వాడుక భాషలో భుజం కీలు జారడం, భుజం జారడం అంటారు. ఈ సమస్య ఉన్న రోగులలో భుజంలోని బంతిని పోలిన ఓ భాగం.. దాని చుట్టూ ఉండే గూడులోంచి పక్కకు జరుగుతుంది. దీంతో భుజాన్ని కదిపినప్పు డు విపరీతమైన నొప్పి కలుగుతుంది. ఈ సమస్య ఎక్కువగా 15–40 ఏండ్ల వారిలో కనిపిస్తుంది. చేతిని పైకెత్తినప్పుడు, ఆటలు ఆడుతున్నప్పుడు, నిద్రలో బరువంతా ఒకేవైపు వేసినప్పుడు కీలుజారే అస్కారం ఉంది. దీని వల్ల అసౌకర్యంగానూ, నొప్పిగానూ ఉంటుం ది.

నిర్ధారణ పద్ధతి

ఎంఆర్ఐ ద్వారా గుర్తించవచ్చు.

లక్షణాలు

*భుజంలో తీవ్రమైన నొప్పి.
*చెయ్యి పైకెత్తలేక పోవడం.
*చేతిని కదపలేకపోవడం.
*బరువులు లేపలేకపోవడం.
*వ్యాయామం చేయలేకపోవడం.
*ఆటలు ఆడలేకపోవడం.

చికిత్సా విధానం

సాధారణంగా 'ల్యాబ్రమ్' అనే పొర దెబ్బతినడం వల్ల భుజంలోని కీలు గూడు జారిపోతుంది. కచ్చితంగాఎముకల శస్త్ర వైద్యుని సంప్రదించి చికిత్స తీసుకోవాలి..

పై నొప్పులే కాక షోల్డర్ ఆర్థరైటిస్ అనే నొప్పులు రుగ్మత కూడా ఉండచ్చు..దీనికి కారణాలు, ట్రీట్‌మెంట్ ఏంటీ..

ఆర్థరైటిస్ అనేది కొన్ని రకాలుగా ఉంటాయి. అందులో కొన్ని..

రుమటాయిడ్ ఆర్థరైటిస్..

ఇది ఆటో ఇమ్యూన్ డిజార్డర్, దీనిలో ఇమ్యూనిటీ వ్యవస్థ భుజం కీలుతో సహా కీళ్ళ లైనింగ్‌పై దాడి చేస్తుంది. రుమటాయిడ్ ఆర్థరైటిస్ మంట, నొప్పి, మృదులాస్థికి సమస్య కలిగిస్తుంది.

ఆస్టియో ఆర్థరైటిస్..

ఇది షోల్డర్ ఆర్థరైటిస్ అత్యంత సాధార ణ రూపం, ఇది సాధారణం గా రోజులు గడిచే కొద్దీ తగ్గిపోతుంది. ఇది కీళ్ళనొప్పులు, దృఢత్వానికి దారితీస్తుంది.

పోస్ట్ ట్రమాటిక్ ఆర్థరైటిస్ ..

ఈ ఆర్థరైటిస్ భుజానికి ఏదైనా గాయం అయినప్పుడు కనిపిస్తుంది. ఉదాహరణకి పగులు, తొలగుట. గాయం మృదులాస్థిని దెబ్బతీస్తుంది. కాలక్రమేణా ఆర్థరైటిస్ లక్షణాలకు దారితీస్తుంది.

జాగ్రత్తలు.. రోజువారీ వ్యాయామాల్లో భుజాల కదలికలకు సంబంధించిన కసరత్తులకు ప్రాధా న్యం ఇవ్వాలి.

అప్పటికప్పుడే భరోసా

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : ప్రజావాణి ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిచ్చి వెంటనే పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు. ఎంతో దూరం నుంచి సమస్యలు పరిష్కారం అవుతాయని భావిస్తూ వస్తున్న బాధితులకు భరోసా కల్పించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అధికారులతో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. దరఖాస్తుల పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ప్రతి ఫిర్యాదును అధికారులు పరిష్కరించాలని సూచించారు. వాటినిపెండింగ్‌లో పెట్టవద్దని సూచించారు. వారం వారం ఫిర్యాదులు పరిష్కరించాలని సంబంధిత అధికారులుచర్యలు తీసుకోవాలన్నారు. తిరుమలాయపాలెం మండలం బీరోలుకు చెందిన గోపోజు సురేష్‌వికలాంగులకోటాలో కుటుంబపోషణ కోసం కిరాణ షాపు పెట్టుకోవడానికిఆర్థిక సాయం అందించాలని దరఖాస్తు చేశారు. గాదెగాని సునీత వికలాంగుల కోటాలో ఉపాధి కోసం కిరాణ షాపు నిర్వహణకు ఆర్థికసాయం అందించాలని దరఖాస్తు ఇచ్చారు. కొణిజర్ల మండలం గద్దలగూడెంకు చెందిన తమ్మినేని సీతారాములు తాను ఉప సర్పంచ్‌గా ఉన్న కాలంలో చేసిన పనులకు స్టేట్ డెవలప్‌మెంట్ ఫండ్ నిధులు ఇప్పించాలని దరఖాస్తు చేశారు. బోనకల్ మండలం ఆళ్లపాడు రెవెన్యూ పరిధిలోని సర్వే నెం.338, 339లో చేబ్రోలు రాజగోపాలం, చేబ్రోలు కృష్ణయ్యలకు వారసత్వంగా సంక్రమించిన భూమిని ప్రభుత్వ రికార్డులో నమోదు చేసి పట్టాదారు పాసుపుస్తకాలు ఇప్పించాలని దరఖాస్తు చే శారు. బోనకల్ మండలం పెద్దబీరవల్లి రెవెన్యూలో ఉన్న సర్వే నెం. 90/అ/1 లో 29 కుంటల భూమి తగాదాలను పరిష్కరించాలని సాదం శ్రీనివాసరావు దరఖాస్తు చేశారు. జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దొడ్డి పుష్పావతి ఆశయసాధనకు కృషి

ప్రజాపక్షం/కోదాడ(చిలుకూరు): కామ్రేడ్ దొడ్డి పుష్పావతి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆమె సంతాప సభలో ఆయన మాట్లాడారు. పుష్పావతి పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. మహిళ సంఘా నాయకురాలుగా మహిళలు ఎదుర్కొఎటున్న సమస్యలపై పోరాటాలు నిర్వహించారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన పోరాటాలు మరువలేనివన్నారు. ఆమె మృతి సిపిఐ పార్టీకి తీరని లోటని చెప్పారు. దీనికి ముందు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిలుకూరు మండల పార్టీ అధ్యక్షులు షేక్ సాహెబ్ అలీ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి దొడ్డ వెంకటయ్య, ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి చేపూరి కొండల్, నాయకులు దొడ్డ నాగేశ్వర్ రావు, లక్ష్మ య్య పాల్గొన్నారు.

28న సిపిఐ సమావేశం

ప్రజాపక్షం/నేరేడుచర్ల: ఈ నెల 28న ఉమ్మడి నేరేడుచర్ల మండల విస్తృత స్థాయి జనరల్ కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దూళిపాల ధనుంజయనాయుడు అన్నారు. సోమవారం సిపిఐ, ప్రజా సంఘాల బాధ్యులతో కలిసి మాట్లాడారు. ఉమ్మడి నేరేడుచర్ల మండల అభివృద్ధికి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చేస్తున్న కృషికి అభినందనలు తెలిపారు. మండలంలో కొన్ని అపరిస్కృత సమస్యలు ఉన్నాయని, మహంకాళిగూడెం వద్ద ఉన్న కృష్ణానదిపై హై లేవెల్ వంతెన నిర్మించాలని, అన్ని గ్రామాలకు ఆర్టీసీ బస్సులు నడిపించాలని, అన్ని గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు నిర్మించాలని, పోడు భూముల రైతులందరికి పట్టాలు అందించాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించాలని కోరారు. 28న జరిగే సమావేశానికి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్, సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు హాజరవుతున్నారని అన్నారు. సిపిఐ నాయకులు చిలక రాజు, రావుల సత్యం, గైగుళ్ల శ్రీరాములు, రావుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గుట్కా విక్రయదారుల అరెస్టు

ప్రజాపక్షం/సూర్యాపేట: సూర్యాపేట పట్టణంలో నిషేదిత గుట్కా విక్రయిస్తున్న ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఆదివారం పట్టణ ఇన్ స్పెక్టర్ జి రాజశేఖర్ ఆధ్వర్యంలో తనిఖీలు చేసి 11లక్షల విలువైన నిషేదిత గుట్కా నిల్వలను స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. జిల్లా ఎస్‌పి సన్ ప్రీత్ సింగ్ సోమవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. వాహనాలను తనిఖీ చేస్తుండగా ఆటోలో తరలిస్తున్న ఖైనీ, టోబాకో ప్యాకెట్లను గుర్తించిన పోలీసులు దానిని స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ.5లక్షలు ఉంటుందని చెప్పారు. అనంతరం కూరగాయల మార్కెట్‌లోని మంజు కిరాణం,బేకరిలో తనిఖీలు చేసినట్లు తెలిపారు. గుట్కా పట్టుబడిందని చెప్పారు. పట్టణంలోని రాజీవ్‌నగర్‌కు చెందిన దుకాణ యజమాని మాయదేవర శివసత్తి కొంతకాలంగా కర్నాటక ప్రాంతంలో గుట్కా, ఖైనీ, టోబాకోలను కొని పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల వ్యాపారులకు అమ్మకాలు చేస్తున్నట్లు తెలిపారు. గుట్కాలను సీజ్ చేయడంతో పాటు ఆటో, మరో వాహనాన్ని, పెన్‌పహాడ్ మండలం భక్తాళపురంకుచెందిన డ్రైవర్ యర్రంశెట్టి నవీన్ అరెస్టు చేసినట్లు తెలిపారు. కేసును చేధించిన పట్టణ సిఐ రాజశేఖర్, ఎస్ఐ మహేందర్‌లను అభినందించారు.జిల్లాఅదనపుఎస్‌పిఎం.నాగేశ్వర్‌రావు, డిఎస్‌పి రవిపాల్గొన్నారు.

నాలుగు నెలలుగా జీతాల్లేవ్..

ప్రజాపక్షం/కోదాడ: మున్సిపాలిటిలో పని చేస్తున్న పారిశుధ్య కాంట్రాక్టు కార్మికులకు గత నాలుగు నెలలుగా వేతనాలు రాకపోవడంతో సోమవారం విధులను బహిష్కరించారు.

కనీస వేతనాలు చెల్లించాలి

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్: మున్సిపాలిటిలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని మున్సిపల్ ఎంప్లాయిస్ అంట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం కనీస వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులకు ఒప్పందం ప్రకారం రూ. 12వేలలో రూ. 1600 పిఎఫ్ పేరుతో కట్ చేసుకోని వాటిని పిఎఫ్‌లో జమ చేయకుండా కాంట్రాక్టర్ అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. కనీస వేతన చట్టం ప్రకారం కార్మికులకు రూ. 26వేలు ఇవ్వాలని, జవాన్‌ల వేదింపులు ఆపాలని డిమాండ్ చేశారు. సంఘం జిల్లా అధ్యక్షులు ఓగోటి దశరథ, మురళి, శివ, వెంకన్న, ఎల్లమ్మ, రాజు, లింగయ్య, దేవిడ్, సాయి, కార్మికులు పాల్గొన్నారు.

రైస్‌మిల్లుల్లో తనిఖీలు

ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి: రైస్ మిల్లర్లు అక్రమ ధాన్యపు నిల్వలు చేస్తే నిబంధనలకు విరుద్ధంగా నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని విజిలెన్స్‌అధికారులు హెచ్చరించారు. సోమవారంపిల్లాయిపల్లి సాయి బాలాజీ రైస్ మిల్లులో వికారాబాద్ డిస్టిక్ మేనేజర్ సుగుణబాయ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు.రెండు సీజన్లకు సంబంధించిన దాన్యం నిల్వల వివరాలతో నివేదికను ప్రభుత్వానికి ఇస్తామని అధికారులు తెలిపారు. ఓఎస్డి కృష్ణ టాస్క్‌ఫోర్స్ అధికారులు ఉన్నారు. స్థానిక తహశీల్దార్ శ్రీకాంత్ రెడ్డి ఎస్ఐ భాస్కర్‌రెడ్డి, ఏఆర్ఐ నర్సింహారెడ్డి, డిటి బాలమణి ఉన్నారు.

టెండర్ల ప్రక్రియ వేగవంతం

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్: మున్సిపల్ పరిధిలో నిర్వహించే పనులకు సత్వరమే టెండర్స్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో కోదాడ, హూజూర్‌నగర్, నేరేడుచర్ల మున్సిపాలిటిల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పియుఎఫ్ఐడిసి ద్వారా కోదాడకు రూ. 20కోట్లు, హూజూర్‌నగర్‌కు రూ. 5కోట్లు, నేరేడుచర్లకు రూ. 15 నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఆయా మున్సిపాలిటిలో చేపట్టాల్సిన పనులను నిబంధనల మేరకు డిపిఆర్ పూర్తి చేసి వారంలోపు టెండర్స్ ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటి వారిగా చేపట్టిన పనులు, చేపట్టాల్సిన పనులపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్‌సి నర్సింహ్మారావు, మిషన్ భగీరథ ఈఈ శ్రీనివాస్, పిఆర్ వెంకటయ్య, మున్సిపల్ కమిషనర్లు శ్రీనివాస్ రెడ్డి, అశోక్ రెడ్డి, ఈఈ ప్రసాద్, డిఇ సత్యారావు, ఏఈ నరేందర్, స్వాతి పాల్గొన్నారు.

ఆరు నెలలైనా హామీల అమలేదీ?

ప్రజాపక్షం/కరీంనగర్ప్రతినిధి: కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు గడుస్తున్నా నేటికీ గృహజ్యోతి, 500 రూపాయల గ్యాస్ పథకం అందకపోవడం సిగ్గుచేటని, వెంటనే అర్హులకు ఈ పథకాలు అందించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో కరీంనగర్ నగర పాలక సంస్థ కార్యాలయం ముందు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సంధర్భంగా సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజులు మాట్లాడుతూ అర్హులైన చాలా మంది ప్రజలకు గృహజ్యోతి, 500 రూపాయల పథకం అందడం లేదని మున్సిపల్ కార్యాలయం చుట్టూ చెప్పులరిగేలా తిరిగినా గానీ పట్టించుకునే నాధుడు లేకపోవడం సిగ్గుచేటన్నారు. రోజుల తరబడి లైన్‌లో నిలుచుని వారి ధరఖాస్తులు ఇస్తున్నారని,ధరఖాస్తులను పరిశీలించి వెంటనే ఈ పథకాలు అమలు చేయాల్సిన అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా పెడచెవిన పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటితో పాటు రేషన్ కార్డులు చాలా మంది ప్రజలకు లేవని, నేటికీ మీ సేవల చుట్టూ తిరుగుతూ ధరఖాస్తు చేసుకుందామంటే సైట్ ఓపెన్ కావడం లేదని చెప్పడం వల్ల ప్రజలు సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రేషన్‌కార్డులు వస్తాయనే ఆశతో ఉన్నారని, కానీ ప్రభుత్వం వచ్చి ఆరు నెలలైనా రేషన్ కార్డుల ప్రక్రియ ప్రారంభించకపోవడం దుర్మార్గమన్నారు. నగరంలో ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెప్పారని, కానీ ఆ పక్రియ నేటికీ ప్రారంభం కాలేదని చింతకుంటలో నిర్మించినటువంటి 600 పైగా డబుల్ బెడ్‌రూం ఇండ్లు శిథిలావస్థలో ఉన్నాయని, అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారాయన్నారు. వాటిని వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో చాలా డివిజన్లలో రోడ్లు మురికి కాలువలు తవ్వి మధ్యలోనే వదిలిపెట్టారని, సంవత్సరం దాటినా నేటికీ వాటిని పూర్తి చేయకపోవడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని, స్మార్ట్ సిటీ కాంట్రాక్టర్ పనులను మధ్యలో వదిలి వెళ్లిపోయాడని, దీనిని కనీసం ప్రశ్నించే ప్రజాప్రతినిధులు లేకుండా పోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కిన్నెర మల్లమ్మ, కటిక రెడ్డి బుచ్చన్నయాదవ్, నగర కార్యవర్గ సభ్యులు చంచల మురళి, ఒరుసు కొమురయ్య, నాయకులుబొంతలఎల్లయ్య, ఎ.బలరాం, సిహెచ్. సురేందర్, బింగి రవి, గోటికార్ భాగ్య, అహంకార్ ఉమా, బుజ్జి గుగులోతు రాజమ్మఉన్నారు.

ప్రజావాణికి హాజరవ్వాల్సిందే

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్: ప్రజా సమస్యలపై సంబంధిత అధికారులు సత్వరమే స్పందించి వాటిని పరిష్కరించేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్ లతతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని మండలాలతో పాటు మున్సిపల్ కేంద్రాల్లో ప్రజా సమస్యలపై ప్రజావాణి కార్యక్రమం తప్పక నిర్వహించాలన్నారు. అన్ని శాఖల అధికారులు విధిగా హాజరు కావాలని సూచించారు. గ్రామా పంచాయతీలు, మున్సిపాలిటిల్లో ఎప్పటికప్పుడు పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని, దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో బయోమెట్రిక్ విధానం అమలు చేసి ఉద్యోగులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, మూమెంట్ రిజిస్టర్, సెలవుల రిజిస్టర్ తప్పకా నిర్వహించాలని సూచించారు. ప్రజావాణిలో ఎక్కువగా భూములకు సంబధించిన దరఖాస్తులు వస్తున్నాయని ఆయా మండలాల తహసీల్దార్లు సత్వరమే చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజావాణిలో మొత్తం 79 దరఖాస్తులు రాగా భూ సమస్యలపై 39, డిఆర్‌డిఓ శాఖకు 17, డిడబ్ల్యూఓ శాఖకు 7, ఇతర శాఖలకు 16 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ మధుసూదన్ రాజు, సిపిఓ కిషన్, డిఈఓ అశోక్, డిడబ్ల్యూఓ వెంకటరమణ, సంక్షేమ అధికారులు శంకర్, అనసూర్య, జగదీశ్వర్ రెడ్డి, అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

కార్మికుల జీవనభృతి మరిచితిరేమి?

ప్రజాపక్షం/దేవరకొండ: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి అన్నారు. సోమవారం గొట్టిముక్కల గ్రామశాఖ సమావేశం గంగలి పర్వతాలు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి హాజరైన నర్సింహారెడ్డి మాట్లాడుతూ రైతులకు రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, నూతన పెన్షన్లు, ఆటో కార్మికుల జీవన భృతి, మధ్యాహ్న భోజన కార్మికులకు ఇస్తామన్న రూ. 10వేల వేతనం, కౌలు రైతుల సమస్యల పరిష్కారం, మహిళలకు రూ. 2500, వరికి రూ. 500 బోనస్ అన్ని రకాల వడ్లకు వర్తింపజేయాలని అన్నారు. డీఎస్సి పై పునరాలోచన చేయాలని, పెరుగుతున్న నిత్యవసర సరుకులు, కూరగాయల ధరలను అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు దేపా సుదర్శన్‌రెడ్డి, మండల సహాయ కార్యదర్శి నూనె రామస్వామి, మండల కార్యవర్గ సభ్యులు పల్లా రంగారెడ్డి, శాఖ కార్యదర్శి పుల్లయ్య, జగత్‌రెడ్డి, నర్సింహారెడ్డి, అంజయ్య, లక్ష్మ య్య, లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

పరిష్కారంలో జాప్యం చేయొద్దు

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : ప్రజావాణి ఫిర్యాదులను అన్ని స్థాయిలలో ఎప్పటికప్పుడే పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదులను ఒకటికి రెండుసార్లు చదివి, పిర్యాదుదారులతో మాట్లాడి సమస్యను తెలుసుకుని ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు . జిల్లా అధికారులను తన వద్దకు పిలిపించుకొని ఫిర్యాదులు పరిష్కారం అయ్యేలా చూశారు.ఎట్టి పరిస్థితుల్లో ఫిర్యాదులు జాప్యం చేయకూడదని, దాని వల్ల ప్రజలకు మేలు కలుగుతుందని అన్నారు. కాగా సోమవారం(78) ఫిర్యాదులు రాగా వీటిలో ఎప్పటిలాగే వ్యక్తిగత సమస్యలు, భూ సంబంధిత సమస్యలు, ఉపాధి ,ఉద్యోగ అవకాశాలు ,హాస్టల్ సీట్లు వంటివి ఉన్నాయి.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి .పూర్ణచంద్ర తదితరులున్నారు.

డ్రగ్స్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి: సమాజం నుంచి డ్రగ్స్ అనే మహమ్మారిని పూర్తిగా తరిమికొట్టాలని, ఇందుకు అందరం కలిసి కృషి చేద్దామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో డ్రగ్స్ నియంత్రణ కోసం తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా స్థాయి అధికారులతో నార్కో కో ఆర్డినేషన్ కమిటీ మీటింగ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ స్కూల్స్, కాలేజీల్లో డ్రగ్స్ నియంత్రణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని సూచించారు. విధ్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించాలని పేర్కొన్నారు. ఎవరైనా డ్రగ్స్ వాడినా, విక్రయించినా అధికారులు ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు. జిల్లాలో ఎక్కడా గంజాయి సాగు చేపట్టకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని విద్యాసంస్థల్లో విధ్యార్థులకు అవగాహన కల్పించేందుకు కాన్సియస్నెస్ క్లబ్బులు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. పోలీసులు గ్రామాల్లో విస్తృతంగా పెట్రోల్ నిర్వహించాలని సూచించారు. యువత వ్యసనాల బారిన పడకుండా సమిష్టిగా కృషి చేద్దామని పేర్కొన్నారు. సమస్యను మొగ్గలోనే తుంచి వేస్తే దానికి పరిష్కారం ఉంటుందని, పెద్దదైన తర్వాత ఇబ్బందులు వస్తాయని తెలిపారు. సమావేశంలో డిఆర్‌వో పవన్ కుమార్, కరీంనగర్ , హుజురాబాద్ ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, అడిషినల్ డిసిపి లక్ష్మి నారాయణ, ఎక్సైజ్ సూపరిండెంట్ శ్రీనివాసరావు, జిల్లా వైద్యాధికారి సుజాత, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

బారులుదీరిన ఫిర్యాదుదారులు

ప్రజాపక్షం /యాదాద్రి: ప్రజల సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజావాణి దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేటు లో సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి 65 ఫిర్యాదులను స్వీకరించారు.ఇందులో రెవిన్యూ శాఖ 50, ఎస్.సి.సంక్షేమ శాఖ 2, మహిళా శిశు సంక్షేమ శాఖ 3, వ్యవసాయ శాఖ 2, జిల్లా పరిషత్, పరిశ్రమల శాఖ, ఉపాధి కల్పన శాఖ, సర్వే ల్యాండ్ రికార్డు శాఖ, భువనగిరి మున్సిపాలిటీ, పౌర సరఫరాలు శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, గృహ నిర్మాణం శాఖ ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి.జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు పి.బెన్ షాలోమ్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె.గంగాధర్, జిల్లా పరిషత్ సిఇఓ శోభారాణి, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు జయశ్రీ తదితరులున్నారు.

ఉద్యమాల ఊట.. ఉజ్జిని నారాయణరావు

ప్రజాపక్షం/చింతపల్లి : మునుగోడు మాజీ ఎంఎల్ఏ ఉజ్జిని నారాయణరావు సేవలు మరువలేనివని భారతకమ్యూనిస్టుపార్టీ (సిపిఐ) ఘడియగౌరారం గ్రామ శాఖ కార్యదర్శి ఉజ్జిని అంజల్‌రావు అన్నారు. నారాయణరావు 8వ వర్ధంతినిపురస్కరించుకొని సోమవారం ఆయన స్మారక స్థూపానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంజల్ రావు మాట్లాడుతూ మూడు పర్యాయాలు ఎంఎల్ఏగా ఎన్నికై ప్రజలకు సేవలందించారన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి కష్ట సుఖాలలో భాగస్వాములయిన నిస్వార్థ ప్రజా నాయకుడు నారాయణరావన్నారు. ఎన్నో ప్రజా పోరాటాలను నిర్వహించి ఉద్యమాలకు ఊపిరిలూదిన ఉద్యమ ఊటన్నారు. నాటి ఉమ్మడి మునుగోడు నియోజకవర్గంలో గ్రామ గ్రామాన ఎర్ర జెండాను ఎగరవేసి ప్రజల్లో చైతన్యాన్ని రగిల్చిన నాయకుడన్నారు. భూమి కోసం, భుక్తి కోసం సాగిన పోరాటంలో ఆయన పాత్ర మరువలేనిదన్నారు. నారాయణారావు ఆశయ సాధన కోసం కృషి చేయాలని అంజల్‌రావు పార్టీ శ్రేణులకు పి లుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉజ్జిని లక్ష్మి విద్యాసాగర్‌రావు, జక్కుల మల్లేష్, రమేష్, సత్తయ్య, జంగయ్య, రామకృష్ణ, మల్లేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సిఎం రేవంత్‌ను కలిసిన రాయల

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన రాయల నాగేశ్వరరావు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి శాలువ కప్పి శ్రీ వెంకటేశ్వర స్వామి చిత్ర పటాన్ని బహూకరించారు. గిడ్డంగుల సంస్థ ఛైర్మన్‌గా నియమించినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

మానవాళి మనుగడకు చెట్లు అవసరం

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క

ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి: వన మహోత్సవం కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా 13లక్షల 45వేల మొక్కలు నాటే లక్ష్యం నిర్ణయించారని, ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ప్రజలను భాగస్వాములను చేసి లక్ష్యాన్ని సాధించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. సోమవారం ములుగు మండలంలోని ఇంచర్ల ఎర్రగట్టమ్మ వద్ద 63 హెక్టార్ల విస్తీర్ణంలో ఉన్న గట్టమ్మ ఏకో పార్కులో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షే మ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క 75వ వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎస్పి శబరీష్, సిసిఎఫ్ ప్రభాకర్ ఐఏఎస్‌లతో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 75వ వనమహోత్సవం కార్యక్రమంలో అందరం మన వంతుగా ప్రతి ఒక్కరూ చెట్లు నాటాలని, ప్రభుత్వ ఖాళీ స్థలాలలో అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసి చెట్లు నాటే కార్యక్రమాలను దిగ్విజయం చేయాలని అన్నారు. వన మహోత్సవంలో విరివిరిగా మొక్కలు నాటి పూర్తి స్థాయిలో ల క్ష్యాన్ని సాధించాలని అధికారులకు సూచించారు. నాటి న మొక్కలకు ట్రీగార్డ్ ఏర్పాటు చేసి రక్షణ చర్యలు తీసుకొని మొక్కలను సంరక్షించాలని పేర్కొన్నారు. ప్రజల కో సం ఇంచర్ల గ్రామ సమీపంలోని ఎర్ర గట్టమ్మ వద్ద అర్బన్ పార్క్ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. అడవి చాలా మందికి ఆకలి తీర్చే ఆదాయ కేంద్రమని అన్నారు. సగటు మానవ జీవితం అటవీపై ఆధారపడుతుందని, పిల్లల మనసు ఎంత స్వచ్ఛంగా ఉంటుందో ఎంత టి స్వచ్ఛమైన ఆహారాన్ని అటవీ నుండి పొందవచ్చని తెలిపారు. మానవ సమాజం అటవీ ప్రాంతలలో జీవనం కొనసాగించి నాగరికత వైపు అడుగులు వేసిందని, అడవులను కాపాడుకోవడం ద్వా రా మానవాళి మనుగడకు అనేక సంవత్సరాలు పెంపొందించుకోవచ్చని అన్నారు. కొన్ని దశాబ్దాల క్రితం ఈ ప్రాంతంలో ఎంత అటవీ ప్రాంతం ఉంది వాటి ద్వారా స్థానిక సంస్థలు ఎలాంటి ప్రయోజనాలు పొందారనే అంశాలపై అక్కడ నివసించే వృద్ధులతో వివరాలు సేకరించి కథల రూపంలో పాఠశాల విద్యార్థులకు అందిస్తే వారికి అడవుల వలన ఇలాంటి ప్రయోజనాలు చేకూరుతాయో సులభంగా అర్థమవుతుందని ఇలాంటి నూతన ప్రణాళికలను రూపొందించాలని అటవీశాఖ అధికారులకు సూచించారు. మొక్కతో మొక్కలు చెల్లిస్తాం అనే నూతన విధానాన్ని అమలు తీసుకురావాలని ముఖ్యంగా మేడారం ప్రాంతంలో వన దేవత దర్శనం కోసం అనేక మంది భక్తులు వస్తున్నారని కానీ అటవీ ప్రాంతంలో కొలువైన వన దేవతలుగా ప్రసిద్ధిచెందిన ఇక్కడి ప్రాంతం మాత్రం అటవీ విస్తీర్ణాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది కాబట్టి ఇక్కడికి వచ్చే భక్తులతో మొక్కతో మొక్కలు చెల్లిస్తాంటు వారితో మొక్కలు నాటించే ప్రయత్నం చేయాలని తెలిపారు. అనంతరం జిల్లాలో వన మహోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాస రచన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రశంసా పత్రాలను, షిల్డ్‌లను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిసిఎస్ ప్రభాకర్ ఐఎఫ్ఎస్, ఓఎస్‌డి మహేష్ బి గీతే, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ, డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి: తెలంగాణలో కెసిఆర్ అధికారంలో ఉన్న పదేల్ల కాలంలో వామపక్ష పార్టీలు, ఉద్యమకారులపై మాజీ ముఖ్యమంత్రి పెట్టిన కేసులను ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక రివ్యూ నిర్వహించి అక్రమ కేసులు ఎత్తివేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్, సహాయ కార్యదర్శి రేషపల్లి నవీన్ డిమాండ్ చేశారు. సాలార్ తండా గిరిజన రైతుల భూములు నూతన కలెక్టరేట్ కోసం ఆనాడు అక్రమంగా లాక్కుంటుంటే ఉద్యమించిన కేసులో భాగంగా సిపిఐ నేతలు గిరిజన రైతులు సోమవారం కోర్టుకు హాజరైయారు. పెరుగు కుమార్ మాట్లాడుతూ సిపిఐ పోరాట ఫలితంగా గిరిజన రైతులకు ఎకరాకు ఇరవై ఒక్క లక్ష నష్టపరిహారం ప్రభుత్వం ఇచ్చేలా పోరాటం చేశారన్నారు. ఆనాడు కెసిఆర్ పదేళ్ల కాలంలో అక్రమ నిర్బందాలతో రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది ఉద్యమకారులపై కేసులు పెట్టారన్నారు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసు శాఖతో ప్రత్యేకంగా రివ్యూ నిర్వహించి కేసులు ఎత్తివేయాలని లేకపోతే ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. కోర్టుకు హాజరైన వారిలో శివాజీ, సురేందర్, వెంకన్న, బాలు ఉన్నారు

ప్రజావాణిలో 75 దరఖాస్తులు

ప్రజాపక్షం/ సంగారెడ్డిప్రతినిధి: ప్రజావాణి కార్యక్రమంల వచ్చినా ప్రతి దరఖాస్తును త్వతరిత గతిన పరిష్కారం చేయాలనికలెక్టరేట్‌లో శానిటేషన్ కార్యాలయాల నిర్వహణ బాగుండాలని, జిల్లా కలెక్టర్ క్రాంతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌ల్లోని సమావేవ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిద ప్రాంతాలకు చెందిన 75 మంది దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరింఆలని తెలిపారు. కలెక్టరేట్‌లో పరిసరాల పరిశుభ్రంగా ఉండేలా నిర్వహణ చేయాలనీ, కలెక్టర్ అధికారులు ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో 75 ఆర్జీలకు గాను ధరణి రెవెన్యూ శాఖకు సంబందించినవి పెన్షన్, పంచాయతీరాజ్, శిశు సంక్షేమ శాఖ వచ్చాయని కలెక్టర్ తెలిపారు. అదనపు కలెక్టర్ మాదురి జిల్లా రెవెన్యూ అధికారి పద్మజా రాణి, సంబందిత జిల్లా అధికారులు తహసీల్దార్లు పాల్గొన్నారు.

బీరన్నస్వామి బోనాలకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాపక్షం/ఖిలా వరంగల్: బీరన్న స్వామి బోనాల పండుగకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ధర్మకర్తల మండలి ఛైర్మన్ మరుపల్ల రవి అన్నారు. సోమవారం కరీమాబాద్‌లోని బీరన్న స్వామి దేవాయలంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో మరుపల్ల రవి మాట్లాడుతూ.. బీరన్నస్వామికి తొలి బోనం కురుమలు సమర్పించడం ఆనవాయితీ అని తరతరాల నుంచి ఆనవాయితీగా వస్తుందన్నారు. బీరన్న స్వామి బోనాలకు నగరం నుంచే కాకుండా వివిధ జిల్లాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చి బోనం సమర్పిస్తారని, ఈ రోజు ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి కొండా సురేఖ, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, ఇతర అధికారులు హాజరవుతారన్నారు. ఆలయ కమిటీ, ధర్మకర్తలు ఎర్ర కోటేశ్వర్, నీల యాకయ్య, అన్న కుమారస్వామి, మండల ప్రమీల, కోరె ఐలయ్య, మిర్యాల కుమారస్వామి, గౌడ కోటేశ్వర్, కొలుపుల కోటేశ్వర్, పూజారి బలభద్ర భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రామప్ప దేవాలయంలో హెరిటేజ్ వాక్

ప్రజాపక్షం/వెంకటాపూర్: రామప్పలో 2024 జులై 21 నుండి 31 వరకు వరల్డ్ హెరిటేజ్ కమిటీ సమావేశాల 46వ సెషన్‌కు ఆతిధ్య భారతదేశం ఇస్తున్న సందర్భంగా పర్యాటక మంత్రిత్వశాఖ, హైదరాబాద్ కార్యాలయం ఏఎస్ఐ రామప్ప, యువ టూరిజం క్లబ్ పాఠశాలల సహకారంతో ప్రపంచ యూనెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశమైన రామప్ప దేవాలయంలో హెరిటేజ్ వాక్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండియా టూరిజం ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ వారసత్వ నడకలు మన సంస్కృతి, సాంప్రదాయం, తత్వశాస్త్రం, పురాణాలు, వారసత్వ కట్టడాల పరిరక్షణ గురించి వివరించారు. టూరిజం గైడ్ గోరంటాల విజయ్‌కుమార్ యూనెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ అయిన రామప్ప దేవాలయం చరిత్ర, కాకతీయుల చరిత్ర, రేచర్ల రుద్రయ్య చరిత్ర, సంస్కృతి, వాస్తు శిల్పం విశిష్టమైన శిల్పకళ, సున్నితమైన శిల్పాల, ఇంజనీరింగ్ టెక్నాలజీ, కాకతీయ నిర్మాణశైలి గురించి వివరించారు.

వన మహోత్సవ లక్ష్య సాధనకు కృషి

అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి: వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా లక్ష్యాల వారీగా ఆయా శాఖలు మొక్కలను నాటాలని (స్థానిక సంస్థల) జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో జేసి పింకేష్‌కుమార్ సంబంధిత జిల్లా అధికారులతో వనమహోత్సవ కార్యక్రమంపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవాళి మనుగడకు మొక్కలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. 202425 సంవత్సరానికి గాను జిల్లాలో మొత్తం 26,27,800ల మొక్కలను నాటే నిర్ణీత లక్ష్యాన్ని చేరుకోవాలని ఆయన ఆయా శాఖల అధికారులకు సూచించారు. దీనికి సంబంధించిన యాక్షన్ ప్లాన్‌ను రూపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, పచ్చదనం పెంపొందించడంలో జిల్లాను అగ్రగామిగా నెలకొల్పాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో ఆయా శాఖల సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సిటీ పోలీస్ యాక్ట్ అమలు

ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి: సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈ నెల 17న ఉదయం 6 గంటల నుండి ఆగష్టు 1 ఉదయం 6 గంటల వరకు సిటీ పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని సోమవారం సిద్దిపేట పోలీస్ కమిషనర్ బి.అనురాధ తెలిపారు.కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు,ర్యాలీలు,రస్తారోకోలు,సభలు,సమావేశాలు నిర్వహించకూడదని బండ్ల పేరిట వివిధ కారాణాలను చూపుతూ బలవంతంగా విద్యాసంస్థలను,కార్యాలయాలను మూసివేయాలని ఒత్తిడి బెదిరింపులకు గురి చేస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలకు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

మహిళా చట్టాలపై అవగాహన

ప్రజాపక్షం/బెజ్జంకి: మహిళల రక్షణ కోసం షీ టీమ్ నిర్వహిస్తున్న విధులపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని స్థానిక ఏఎస్ఐ శంకర్ రావు అన్నారు.సోమవారం మండల పరిధిలోని దాచారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ర్యాగింగ్,ఇవిటీజింగ్,సైబర్ నేరాలపై,మహిళల బద్రత తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట షీ టీం బృందం,కిషన్ మహిళా కానిస్టేబుళ్లు మమత,వీణా కుమారి,ప్రవీణ్,లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఘనపూర్ ఆనకట్ట కింది ఆయకట్టు రైతులకు నీటిని విడుదల చేయాలి

ప్రజాపక్షం/కొల్చారం : ఘనపూర్ ఆనకట్ట కింది ఆయకట్టు రైతులకు వరి నాట్లు వేసుకోవడానికి ఆనకట్ట నుండి నీటిని విడుదల చేయాలని సోమవారం మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజుకు కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. వర్షాకాలం సీజన్లో సరియైన వర్షాలు కురవకపోవడంతో రైతులు వరినాట్లు వేసుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారని మల్లేశం గౌడ్ పేర్కొన్నారు. గణపురం ఆనకట్ట నుండి ఎమ్ఎన్ఆర్ కాల్వల ద్వారా నీటిని విడుదల చేసినట్లయితే రైతులందరు. వారి పంట పొలాలలో వారి నాట్లు వేసుకోవడానికి సులువుగా ఉంటుందని ఆయన కలెక్టర్ కి ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మెదక్ జిల్లా అధ్యక్షులు మరెల్లి అనిల్ కుమార్, మధుసూదన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

కొత్తకొండ వీరభద్రస్వామి భూములను సర్వే చేయండి

హనుమకొండ జిల్లా కలెక్టర్‌కు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి వినతి

ప్రజాపక్షం/భీమదేవరపల్లి: ఉత్తర తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి ఆలయ భూములను సర్వే చేయాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్‌రెడ్డి హనుమకొండ జిల్లా కలెక్టరుకు లేఖ రాశారు. సోమవారం లేఖలో పేర్కొన్న వివరాలు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్ మీడియాకు వెల్లడించారు. పురాతన శ్రీవీరభద్రస్వామి దేవాలయానికి దాతలు భూములను దాన పూర్వకంగా సాదాబైనామా ద్వారా రాసి ఇచ్చారని పేర్కొన్నారు. ఆలయానికి అప్పగించిన భూములు అన్యాక్రాంతమవుతున్నాయని వస్తున్న ఆరోపణల నేపథ్యంలో దేవుని భూములను సర్వేచేసి హద్దులు నిర్ణయించాలని కోరారు. దేవాదాయ, రెవెన్యూ శాఖ ఉన్నత స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో భూములు పరిశీలించి తగు చర్యలు చేపట్టాలన్నారు. ఆలయ ఇఒ తెలిపిన వివరాలు ఇచ్చిన సర్వే నంబర్లను కలెక్టరుకు అందజేయడం జరిగిందన్నారు.

స్థానిక సంస్థల్లో ప్రత్యామ్నాయం కమ్యూనిస్టులే

ప్రజాపక్షం/తొర్రూరు: రాబోయే స్థానిక సంస్థలలో ప్రత్యామ్నాయం కమ్యూనిస్టులేనని సిపిఐ మహబాదు జిల్లా కార్యదర్శి బి. విజయసారధి, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ స భ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు అన్నారు. సోమవారం తొర్రూ రు మండల కేంద్రంలోని లయన్స్ క్లబ్ భవన్‌లో సిపిఐ నిర్మాణ కౌన్సిల్ సమావేశానికి సైరెడ్డి నరసింహారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ అ సెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కమ్యూనిస్టులే ప్రత్యామ్నాయం అని, కమ్యూనిస్టు పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి తొడ్పడాలన్నారు. కేంద్రం లో బిజెపి ప్రభుత్వం చావుతప్పి కన్ను లొట్టబోయినట్లుగా 400 సీట్లు గెలుస్తామని బీరాలు పలికి చివరకు కూటమి సహకారంతో అధికారంలోకి వచ్చిందన్నారు. ఇప్పటికైన బిజెపి ప్రభుత్వం ప్రజా రంజక పాలన సాగించి పేద మధ్య తరగతి ప్రజల అభివృద్ధికి తొడ్పడాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనను గాడిలో పెట్టాలని, ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపాలన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వోమ భిక్షపతి, సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్, సహాయ కార్యదర్శి పేరబోయిన కిరణ్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గణపురం లక్ష్మ ణ్, గూడెల్లి ఎల్లయ్య, కోటగిరి యాకాంతం, మందపురి శ్యాంసుందర్, బూరుగు యాదగిరి, వెంకన్న, పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యాలయాల్లో మౌలిక వసతులు వినతి

ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు లోకేష్

ప్రజాపక్షం/ గార్ల : మండల పరిధిలోని ప్రభుత్వ కళాశాలలు, వసతి గృహలు, పాఠశాలలలో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాగం లోకేష్ సోమవారం నాడు ఎంఎల్‌పి కోరం కనకయ్యకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గార్ల మండంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని, శిదిలావస్థలో ఉన్న బిసి బాలికల సంక్షేమ వసతి గృహన్ని కాలీ చేయించి నూతన భవనం నిర్మించాలని, ఎస్సి బాలికల వసతి గృహంలో వర్షాకాలం నీరు నిలిచి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. కనుక వసతి గృహం ఆవరణలో మట్టితో చదును చేయాలని, వసతి గృహంలో మరుగు దొడ్లు, స్నానాల గదులను మరమ్మత్తులు చేయించాలని కోరారు. మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలలో కాలీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను బర్తీచేయాలని కోరారు.

భట్టి విక్రమార్కకు ఘనస్వాగతం

ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకి జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ పూలమొక్కతో ఘనస్వాగతం పలికారు. సోమవారం రైతు భరోసా పథకంపై రైతుల అభిప్రాయాల సేకరణ నేపథ్యంలో హన్మకొండలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా విస్తృతస్థాయి సమావేశానికి విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ జనగామలో వారికిపూలమొక్కతో ఘనస్వాగతం పలకడం జరిగింది.

రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయండి



ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలని రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయాలని తెలంగాణ తహసీల్దారు అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్, వరంగల్ తహసీల్దారు మహ్మద్ ఇక్బాల్, అసోసియేట్ ప్రెసిడెంట్ నాగేశ్వర్‌రావు, ఫణి కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ విక్రమ్ కుమార్‌లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కోరారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ

ప్రజాపక్షం/బెజ్జంకి: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మానకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం మండల పరిధిలోని ముత్తన్నపేట గ్రామంలో నూతనంగా చేపట్టిన వాటర్ ట్యాంక్ నిర్మిణానికి స్థానిక నాయకులతో కలిసి భూమి పూజ చేశారు. ఎల్లంపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను అకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక మోడల్ స్కూల్ పాఠశాలలో నూతనంగా నిర్మించిన వంట శాలను ప్రారంభించి వనమహోత్సవ కార్యక్రమంలో భాగం గా పాఠశాల ఆవరణంలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. మండల ప రిషత్ కార్యాలయంలో లబ్దిదారులకు మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కుల ను పంపిణీ చేశారు. తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి,ఎంపిడివో లక్ష్మ ప్ప, బ్లాక్ కాం గ్రెస్ అధ్యక్షులు ఒగ్గ దామోదర్,పార్టీ మండలాధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి,మాజీ మండలాధ్యక్షులు చెప్యాల శ్రీనివాస్ గౌడ్,గూడెల్లి శ్రీకాంత్, శానగొండ శ్రావణ్, చెట్టి రాజు, పులి సంతోష్ గౌడ్, ఆయా ప్రజా సంఘాల నాయకులు,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ప్రధాన రహదారి వెంటనే ఆనుకొని ఉన్న ప్రజ లు డ్రైనేజీ వ్యవస్థతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పలువురు ఎంఎల్‌పి దృష్టికి తీసుకెళ్ళడంతో స్పందించి తక్షనమే తత్కలికంగా సమస్యను పరిష్కరించి శాశ్వత పరిష్కారానికి ప్రణాళికను సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి

ఎమ్మెల్యే కోరం కనకయ్య

ప్రజాపక్షం/ గార్ల : రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి రైతులకు ఎలాంటి కష్టం వచ్చినా అండగా ఉంటుందని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మండలంలోని గార్ల పెద్దచేరువు పరిధిలో ధ్వంసమైన పంటకాలువలను, కాలువలలో పేరుకుపోయిన చెత్త పూడికను తొలగించడానికి వ్యక్తిగత నిధులతో మరమ్మత్తు పనులను సోమవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మరి కొద్ది రోజులలలోనే రూ.2 లక్షల రుణమాఫి చేయనుందని తెలిపారు. మండలంలో రైతులకు ఎలాంటి అవసరమైనా తన దృష్టికి తీసుకొస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, ఎంపిపి బట్టు నాగరాజు, మండల కాంగ్రెస్ అధ్యక్షడు దనియాకుల రామారావు, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ భూక్య నాగేవ్వరావు,గుగులోతు శ్రీను ,కట్టా శ్రీనివాస్, గ్రామ నాయకులు మాలోత్ బిచ్చా ,గుగులోత్ ఈర్య ,గట్టు సాయన్న, బద్రాజీ.పరుచూరి వెంకటేశ్వర్లు ,కన్నా నాయక్ , ఇరిగేషన్ ఏఈ వంశీ కృష్ణ, ఎంఆర్ఓ రవిదంర్, ఇంచార్జ్ ఎంపీడిఓ రజనీ, రైతులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలి

ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ప్రజావాణిలో సమస్య పరిష్కారానికి ప్రజలు అందచేసిన దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం సమీకృత కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజావాణి సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి వినతులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా పలు సమస్యలతో 74 దరఖాస్తులు ప్రజావాణికి వచ్చాయని తెలిపారు. వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. రాష్ట్ర స్థా యి నుండి జిల్లాకి సంబంధించి వచ్చిన ప్రజావాణి దరఖాస్తులు అలాగే జిల్లాస్థాయిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలని తెలిపారు. దరఖాస్తులు పరిష్కారానికి ప్రతి శాఖలో ప్రత్యేకంగా నోడల్ అధికారులు నియమించాలని, దరఖాస్తు పరిష్కార వివరాలు వెబ్ సైట్‌లో అప్లోడ్ చేయాలని సూ చించారు. మండల స్థాయిలో ప్రతి తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహిస్తున్నామని, మండల పరిధిలోని సమస్య అయితే సంబంధిత తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు చేయాలని ఆయన స్పష్టం చేశారు. జడ్పి సీఈఓ విజయలక్ష్మి, అన్నిశాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వరదల సమయంలో అప్రమత్తంగా ఉండాలి

ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి: వరదల స మయంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని అ దనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జితో కలిసి వరదలపై ఎన్‌డిఆర్ఎఫ్ బృందం సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వరదల సమయంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలు సూచించిన జాగ్రత్తలు నియమాలు నిబంధనలు తప్పకుండా పాటించాలని సూచించారు. వరదల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలలో బోట్స్, లైఫ్ జాకెట్స్ ఇద్దంగా చేశామని అధికారులు అందుబాటులో ఉండాలని, వైద్య సిబ్బంది పాము కాటుకు యాంటి విసం అందుబాటులో ఉంచుకోవాలని, స్థానికంగా ఉండే ఆశా వర్కర్స్‌లకు వేస్ట్ మేనేజ్ మెంట్‌పై అవగాహన కల్పించాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎన్‌డిఆర్ఎఫ్ బృందం ప్రతినిధి(ఐఎన్ఎస్‌పి) భూపేంద్రకుమార్ మండల ప్రత్యేకాధికారులు, తహసీల్దార్లు, ఎంపిఓలు, ఎంపిడిఓలు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు బానిసలై భవిష్యత్తను నాశనం చేసుకోవద్దు

ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి : యువత మత్తు పదార్థాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకో

విద్యార్థులకు పాఠాలు చెప్పిన కలెక్టర్

ప్రజాపక్షం/తిరుమలాయపాలెం : మండలం జల్లేపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఖమ్మం కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ సందర్శించారు. సోమవారం జల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కలెక్టర్ క్లాస్ రూంలో విద్యార్థులకు పాఠాలు బోధించారు. తాను ఐఎఎస్ స్థాయికి ఎదగడానికి పడిన కష్టాలను విద్యార్థులకు వివరించారు. చదువుతో పాటు ఆటల్లో కూడా ముందుండాలని కలెక్టర్ అన్నారు. ఒక్కసారి పరీక్షలో పెయిల్ అయినా మరోసారి ప్రయత్నించాలన్నారు. కష్టం వచ్చినప్పుడు ధైర్యం కోల్పోకుండా ఉండాలని ఆయన తెలిపారు. పాఠశాలకు కావల్సిన మౌళిక సదుపాయాల గురించి కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి.రాజేష్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పెయింటర్ కార్మికులు 8 గంటలే పని చేయాలి

ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎస్ విలాస్

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : నిర్మల్ పెయింటర్ కార్మిక సంఘం సమావేశం అంబేద్కర్ భవన్‌లో కామ్రేడ్ ఎస్.కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎస్.విలాస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పెయింటర్ కార్మికులు ఐక్యంగా పోరాడాలని, పెయింటర్ కార్మికులకు పని లేక కష్టాలో ఉన్నారని ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వారు చట్టాలను పాటించాలని 8 గంటల పని చేయాలనీ, కాంట్రాక్టర్‌లు వారికీ కనీస వేతనాలు చెల్లించి, బోనస్, గ్రాట్యుటీ కలిపించాలన్నారు. సభ్యులు యూనియన్ నియమ నిబంధనలు పాటించాలని అన్నారు. యూనియన్ ప్రకటించిన రేట్లు ఆన్సరించాలన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడుగా కామ్రేడ్ భూక్యా రమేష్, అధ్యక్షుడుగా కామ్రేడ్ సాయన్న, ఉపాధ్యక్షుడుగా నసీర్, ప్రధాన కార్యదర్శిగా టి.ప్రకాష్, సహాయ కార్యదర్శిగా ఎస్.కుమార్, ఉపా కోశాధికారిగా ఏ.ఏ మసీర్, ప్రచార కార్యదర్శిగా నవీన్ కార్యవర్గ సభ్యులుగా.ఖుద్దాస్, ఉసికలా రవి, బీ.రాజేశ్వర్, నిమిషాగం విక్రమ్, ఎండీ ముబీన్, బొమ్మనా మోహన్, జాదవ్ లక్ష్మణ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధిక సంఖ్య లో కార్మికులు పాల్గున్నారు.

ఆటోను ఢీ కొట్టిన ఆర్‌టిసి బస్సు

ఆటో డ్రైవర్ మృతి

ప్రజాపక్షం/బూర్గంపాడు: ఆర్‌టిసి బస్సు ఆటోని ఢీ కొనడంతో ఆటో డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుం ది. ఈ విషయంపై బూర్గంపాడు ఎస్ఐ రాజేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని పాత గొమ్మూరు ఇసుక ర్యాంపు సమీపంలో ఆ ర్‌టిసి బస్సు ఆటోని ఢీ కొట్టింది. అల్లూరి జిల్లా, కుక్కునూరు మండలం, సీ తారాంనగర్ గ్రామానికి చెందిన ఐతంరాజుల శ్రీను(34) తన ఆటోలో చేపల వ్యాపారం చేసేవాడు. ఈ క్రమంలో భద్రాచలం నుండి బూర్గంపాడు మీదుగా తన గ్రామానికి ఆటోలో వెళ్తుండగా పాత గొమ్మూరు ర్యాంపు సమీపంలో ఆర్‌టిసి బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంగా బస్సు నడిపి ఢీ కొనడంతో ఆటో డ్రైవర్ ఐతంరాజుల శ్రీను ఆటోలో ఇరుక్కుపోయి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని భార్య ఐతంరాజుల రత్నకుమారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎన్నికల హామీలను నెరవేర్చాలి

ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్ని నెరవేర్చాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం భీమ్‌గల్ మండల కేంద్రంలోని బంజారా భవన్‌లో ఏర్పాటు చేసిన భీమ్‌గల్ మండలానికి చెందిన 136 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మొన్నటి ఎన్నికల ప్రచారంలో పిసిసి అధ్యక్షులు సిఎం రేవంత్‌రెడ్డి అమలు కానీ హామీలిచ్చారన్నారు. కేసీఆర్ సిఎంగా ఉన్నప్పుడు పేదింటి ఆడబిడ్డ పెళ్లికి కష్టం కాకూడదని కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాన్ని ప్రారంభించి గత 10 ఏళ్లుగా పెళ్లయిన ఆడబిడ్డకు ఆర్థిక సాయం చేశారని, ఈ ప్రభుత్వం మొన్నటి ఎన్నికల్లో కెసిఆర్ ఇచ్చిన లక్షకు అదనంగా తులం బంగారం ఇస్తామని హామీనిచ్చారని, ఇప్పటివరకు ఈ ప్రభుత్వం ఇచ్చిన కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు పొందిన లబ్ధిదారులకు తులం బంగారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి డిమాండ్ చేశారు.

విప్ అడ్లూరి చొరవతో విద్యార్థులకు బస్సు సౌకర్యం

ప్రజాపక్షం / ధర్మపురి : ప్రభుత్వ విప్, దర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవ తీసుకుని విద్యార్థులకు ఆర్టీసి బస్సు సౌకర్యం కల్పించారు. జగిత్యాల జిల్లా దర్మపురి మండలం కొసునూరు పల్లె గ్రామానికి చెందిన విద్యార్థులు మగ్గిడి గ్రామం వద్ద ఉన్న మోడల్ స్కూల్‌లో చదువుతున్నారు. గతంలో ఈ గ్రామానికి బస్ నడిచేది. పలు కారణాలతో బస్సు రాకపోకలు నిలిచిపోయాయి. పదుల సంఖ్యలో ఉన్న గ్రామ విద్యార్థులు మగ్గిడి పాఠశాలకు మూడు కిలోమీటర్ల దూరం నడుచుకుంటూ వెళ్లే పరిస్థితి నెలకొంది. గ్రామ ప్రజలు ఇటీవల ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్‌ను కలిసి బస్సులేక విద్యార్థులు గ్రామస్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ఏకరువు పెట్టారు. వెంటనే స్పందించిన అడ్లూరి జగిత్యాల డిపో మేనేజర్ తో మాట్లాడి బస్సు నడిచేలా ఏర్పాట్లు చేశారు. సోమవారం గ్రామానికి బస్సు రావడంతో గ్రామ ప్రజలు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

కార్యకర్తల కుటుంబాలకు సాయం



ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ సోమవారం నిజామాబాద్‌లోని ఎంపి కార్యాలయంలో అరవింద్ ధర్మపురి కార్పస్‌పండ్ బూత్ స్థాయి కార్యకర్తల సంక్షేమ నిధి ద్వారా పార్లమెంట్ పరిధిలోని వివిధ నియోజకవర్గాలకు చెందిన 21 బూత్‌స్థాయి కార్యకర్తల కుటుంబాలకు రూ.8.80 లక్షల చెక్కులను కార్యాలయంలో అందజేశారు.

పీర్ల పండుగకు ప్రసిద్ధి గజ్వేల్ జాలిగామ

హిందూ – ముస్లిం సంస్కృతి సాంప్రదాయాల పర్వదినం మొహరం

పీర్ల పండుగ (మొహరం) తరతరాల నుండి హిందూ ముస్లిం సంస్కృతి సంప్రదాయాల ప్రకారం జరుపుకునే పండుగ వేడుక ఉత్సాహంగా భావిస్తు గ్రామాలలో ఆడబిడ్డలను ,అల్లుళ్ళను,చుట్టాలను పిలుచుకొని ఇంటిల్లిపాది కలిసి మెలిసి జరుపుకుంటారు కుల, మత, ప్రాంత ప్రజలు జరుపుకునే పండుగ మోహరం.తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర లోని అనేక గ్రామాల్లో ముస్లింల కంటే ఎక్కువగా హిందువులు జరుపుకునే పండుగ మొహరం.పది దినాలు హిందూ ముస్లిం సోదరులు కలిసి మెలిసి మత సామరస్యానికి ప్రతీకగా మొహరం పండుగను జరుపుకుంటారు. తెలంగాణ రాష్ట్రంలోని రాజధాని నగరమైన హైదరాబాద్ కు 60 కి.మీ దూరంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కె.సి.ఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ కు 2.5 కి.మీ దూరంలో జాలిగామా అనే గ్రామం ఉంది.జాలిగామా గ్రామంలో మొహర్రం పీర్ల పండుగను కుల, మత బేధం లేకుండా అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున అంగరంగ వైభవంగా ఘనంగా జరుపుకుంటారు.ముస్లీంల కంటే హిందువులే ఎక్కువగా భక్తి శ్రద్ధలతో పాల్గొనడం ఇక్కడి విశేషం. సారొళ్ళు గత 200,300 సంవత్సరాల నుండి మొహర్రం పీర్ల పండుగ నిర్వహించడం వలన వారి ఇంటి పేరు సాహెబ్ జాదా గా మారింది.హిందూ మతానికి చెందిన సారొళ్ళు (ఆరె కటిక) కులానికి చెందిన వారే సాహెబ్ జాదా ఇంటిపేరు శ్రీ చతురక్షరి గోత్రం.పారొళ్ళ లో సాహెబ్ జాదా ఇంటిపేరు తో ఉన్న వారు తక్కువగా ఉంటారు.అందరూ ఒకే ఇంటివారు మాత్రమే.. నాలే హైదర్,హిమామ్ ఖాసీం, లాల్ సాహెబ్ మూడు పీర్లను మొహర్రం పీర్ల పండుగకు పది రోజుల ముందే నిలబెట్టి భక్తి విశ్వాసాలతో కొలుస్తారు.మొహరం పీర్ల పండుగకు ఒక్క రోజు ముందు తొమ్మిదవ రోజు మొహర్రం రోజు ముందు రాత్రి మొత్తం మెల్కొని ఒక కట్టెకు చదర్లు కట్టడం, కొబ్బరి బట్టీల దండలు, పూల మాలలు వేసి ఊదు పోగ వేసి ఊరంతా తిరుగుతూ హడావుడి చేస్తారు. పీర్లకొట్టం దగ్గర అగ్ని గుండం ఏర్పాటు చేసి యువకులు గుండ్రంగా తిరుగుతూ దులావ్ ఆడుతారు.అమ్మయిలు, మహిళలు బతుకమ్మ, కోలాటం ఆడుతూ పాటలు పాడుతూ రాత్రి మొత్తం గడుపుతారు.జాలిగామా పీర్లను మొక్కితే వివాహం కాని వారికి వివాహం అవుతుందని, పిల్లలు పుట్టని వారికి పిల్లలు పుడతారని, నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని, ప్రజలకు ఆరోగ్యం బాగుంటుందని ఏ మొక్కు మొక్కితే అది నెరవేరుతుందని అక్కడి ప్రజల విశ్వాసం.దీనితో చుట్టూ పక్కల గ్రామాల వారు, బంధుమిత్రులు, హైదరాబాద్ నగరం నుంచి కూడా పెద్ద ఎత్తున తరలి వచ్చి పెద్దయెత్తున పాల్గొంటారు.మలీదా, షర్బత్,రోట్,చౌంగ్, జిలేబి, తియ్యని,బగారా ,దాక్ష బుంది చేసి పీర్ల కు ప్రసాదం గా సమర్పిస్తారు.మట్కీలు తీయడం ఆడుతూ పాడుతూ ఉత్సవా వాతావరణం కల్పిస్తారు.ఎర్రని, ఆకుపచ్చని చదర్ లను,మల్లెపూలు, గులాబి పువ్వులతో దట్టీలు కడతారు ఊరేగింపులు డప్పు వాయిద్యాలతో ఊరు ఊరంతా తిరుగుతారు.మొహర్రం పీర్ల పండుగ రోజు జాతర అంగడి నిర్వహించి అన్ని రకాల వస్తువులు, బట్టలు, పిండి వంటలు విక్రయిస్తారు. రెండు రోజులు గ్రామమంతా బంధుమిత్రులతో, ప్రజలతో కిక్కిరిసి కనబడుతుంది.

మొహర్రం పీర్ల పండుగ నేపథ్యం

జాలిగామా గ్రామ చెరువులో చేతి ఆకారంలో పంజా దొరికిందని అప్పటి నుంచి ఆ ఊరిలో పీర్లను నిలబెట్టి మొహర్రం పీర్ల పండుగను పెద్ద ఎత్తున జరుపుతారు. ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం మొహర్రం పీర్ల పండుగను ముస్లింలు నూతన సంవత్సరంగా భావిస్తారు.నూతన సంవత్సర సందర్భంగా ఆరోగ్యం, ధనం, సంతోషం, ఆనందంగా గడవాలని కోరుకుంటారు. కర్బలా మైదానంలో జరిగిన యుద్ధం లో హస్సెన్, హుస్సేన్ అనే సోదరులు వీర మరణం పొందారని వారి సంస్మరణార్థం ముస్లీం లో ఒక వర్గం ప్రజలు పదిరోజులు నిరసన దినాలుగా పాటిస్తారు.నల్లబట్టలు ధరించి హస్సెన్, హుస్సేన్ త్యాగానికి గుర్తు చేసుకుంటూ బాధపడుతుంటారు. మొహర్రం పీర్ల పండుగ రోజు బ్లెడ లతో, కత్తులతో కోసుకొని మాతం రక్తమును చిందిస్తారు.హైదరాబాద్ పాత నగరం లోని దారుషఫా,డబీర్ పురా లోని హస్సెన్, హుస్సేన్, వారి తల్లిదండ్రులు హజ్రత్ అలీ, బేబీ ఫాతిమా లకు పూల చద్దర్,దట్టీలు సమర్పిస్తారు. పాత నగరం లోని అనేక ప్రాంతాల్లో మొహర్రం పీర్ల పండుగకు పది రోజుల ముందు నుంచే నిరసన దినాలుగా పాటిస్తూ భక్తి విశ్వాసాలతో శ్రద్ధగా నమాజు చేస్తూ నల్లబట్టలు ధరించి కనబడుతుంటారు. ముస్లీం లో మరో వర్గం ప్రజలు ఖురాన్ పుట్టినటువంటి రంజాన్ ఈదుల్ పితర్ నెల రోజుల ఉపవాస దీక్షలు తర్వాత రంజాన్ పండుగ జరుపుకుంటారు.బక్రీద్ ఈదుల్ జువా త్యాగానికి చిహ్నంగా జరుపుకుంటారు. రంజాన్, బక్రీద్ మాత్రమే ముస్లీంల పండుగలని మిగితా పండుగల గురించి ఖురాన్ లో ఎక్కడా ప్రస్తావించలేదని చెబుతారు. మొహర్రం పీర్ల పండుగ హిందువులు, ముస్లీంలు అనే తేడా లేకుండా ఒక కట్టెకు జెండాలను కట్టి,పైనా చేతి ఆకారంలో పంజా ను కట్టి మతసామరస్యానికి ప్రతీక గా తరతరాల నుండి జరుపుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ మొదలు అనేక గ్రామాల్లో మొహర్రం పీర్ల పండుగను పెద్ద ఎత్తున జరుపుకుంటారు.మొహరం పీర్ల పండుగ ముస్లీం సోదరుల కంటే హిందూ సోదరులులే ఎక్కువగా ఊరేగింపు లలో పాల్గొని మతసామరస్యాన్ని చాటుతారు.

మొహరం మన పండగ కాదు

కొంత మంది ఒక వర్గం వారు మొహరం మన పండగ కాదని కేవలం సంతాప దినాలని అంటున్నారు.ఒక వర్గం వారు అందరూ మొహరం పండుగను జరుపుకోరని కొంత మంది మాత్రమే మొహరం ను పది దినాలు సంతాప దినాలుగా జరుపుకుంటారని ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా లలో, సోషల్ మీడియా విస్తృత ప్రచారం చేస్తున్నారు.గతంలో మొహరం పండుగను పది దినాలు పెద్ద ఎత్తున జరుపుకునే వారు రానురాను గతంలో ఉన్న ఉత్సాహం కన్పించడం లేదు.ఊళ్ళలో పీర్ల చావడీలు తీసివేసి ఇండ్లు కట్టుకుంటున్నారు.ప్రభుత్వం పీర్ల చావడీలలో కమ్యూనిటీ హాలులను కట్టి మహిళా సంఘాలకు కేటాయిస్తున్నారు.

డాక్టర్. ఎన్. విజయ భాస్కర్,
9290826988.

ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలి

ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం

ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్స్ , ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలని సచివాలయం ముట్టడికి యత్నించగా పోలీసు యంత్రాంగం అక్రమ అరెస్టులు చేయడం జరిగిందని, అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని ఎఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం అన్నారు. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ పెద్దపెల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న 8 వేల పైచిలుకు కోట్ల స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు విడుదల కాకపోవడం వల్ల, విద్యార్థులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, తమ కోర్సు పూర్తి చేసిన కూడా వారి సర్టిఫికెట్లు కళాశాల యాజమాన్యాలు ఇవ్వడం లేదని, ఉన్నత చదువులకు, ఉద్యోగాల కోసం సన్నద్ధమవుతున్న వారికి ఇబ్బందికరంగా మారిందని అన్నారు. వెంటనే స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలని అన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ప్రజావాణి ఫిర్యాదులు తక్షణం పరిష్కరించాలి

కలెక్టర్ అభిలాష అభినవ్

ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి : ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా పటిష్ట చర్య లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి ఆమె అర్జీలను స్వీకరించారు. విద్య, వైద్య, వ్యవసాయం, ధరణి, భూ సమస్యలు, రెండు పడకల గదుల ఇండ్లు వంటి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ. ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న దరఖాస్తు లు, అలాగే సిఎం ప్రజావాణి దరఖాస్తుల ను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిష్కరించేలా చర్య లు తీసుకోవాలని సూచించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డి.ఆర్.ఓ భుజంగ్ రావ్,వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డిలో...

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలని కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కామారెడ్డి కలెక్టరేట్ ప్ర ధాన సమావేశమందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం 127 ఫిర్యాదులు రాగా వాటిలో కలెక్టరేట్ 5, రెవెన్యూశాఖకు 74, ఎంప్లాయిమెంట్ 6, మైనార్టీ 1, డీపీఓ 6, విద్యుత్తుశాఖ 2, ఎక్సైజ్ 2, అటవీశాఖ 1, గృహనిర్మాణ శాఖ, మున్సిపా ల్ 10, డీఆర్‌డీఓ 8, జిల్లా ఎస్పీ 5, సర్వే ల్యాండ్ రికార్డుకు 5 ఫిర్యాదులు వచ్చిన ట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, డీఆర్‌డీఓ చం దర్, డీపీఓ శ్రీనివాసరావు, సీపీఓ రాజారాం, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ దయానంద్, జిల్లా వ్యవసాయాధికారి భాగ్యలక్ష్మీ , కలెక్టరేట్ ఏఓ మసూర్ అహ్మద్, అధికారులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతం కోసం కష్టపడి పనిచేద్దాం

కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు

ప్రజాపక్షం / బాన్సువాడ : నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పార్టీ అధిష్టాన నిర్ణయానికి కట్టుబడి పనిచేయడమే తనకు తెలుసునని టిపిసిసి సభ్యులు, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు అన్నారు. రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు తీసుకొని మొదటిసారి బాన్సువాడ నియోజకవర్గానికి కాసుల బాలరాజు వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు కొయ్యగుట్ట చౌరస్తాలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు. కొయ్యగుట్ట చౌరాస్త నుండి భారీ బైక్ ర్యాలీతో ఆత్మీయ సమ్మేళన సభ అభినందన సభకు మాజీ స్పీకర్ ఎమ్మెల్యేపోచారం శ్రీనివాస్ రెడ్డితో కలిసి విచ్చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాసుల బాలరాజు మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అనునిత్యం ప్రజల సమస్యలను ప్రభుత్వాన్ని దృష్టికి తీసుకెళ్ళి ప్రతిపక్ష ప్రాత విజయవంతంగా పూర్తిచేశానన్నారు. రానున్న స్తానిక సంస్తల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, గ్రామాల్లో ఏవైనా సమస్యలుంటే ఎమ్మెల్యే దృష్టికి గాని లేదా నా దృష్టికి గాని తీసుకువచ్చి, అందరి సమన్వయంతో పార్టీని బలోపేతం చేద్దామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందించడమే తన లక్ష్యమన్నారు. రైతాంగం బలోపేతం కోసం కష్టపడి నియోజకవర్గంలో కాంగ్రెస్ కార్యకర్తలు అన్నదమ్ముల్లా కలిసి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిద్దామన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలు కాసుల బాలరాజును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు కాలేక్, నాయకులు నార్ల రత్నకుమార్, నార్ల సురేష్ గుప్తా, అలీబిన్ అబ్దుల్లా, మోసిన్, కృష్ణారెడ్డి, అంజిరెడ్డి, అజీమ్, ఎజాస్, మోహన్ నాయక్, పిట్ల శ్రీధర్, సాహెబ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మదుసూదన్ రెడ్డి, కొట్టం మనోహర్, పుప్పాల శంకర్, గుడాల నగేశ్, గంధపు పవన్, కొట్టం గంగాధర్, రెంజర్ల సాయిలు, కౌన్సిలర్లు కాసుల రోహిత్, లింగమేశ్వర్, కిరణ్, ఆయా పార్టీల మండలాల అధ్యక్షులు సురేష్ బాబా, తోట అరుణ్, బోయిని శంకర్, కొత్తిమీరకర్ లక్ష్మణ్, నేమాని వీరరాజు, చంద్రశేఖర్ గౌడ్, దొంతురం కాశిరాం, అఫ్రోజ్, మన్నన్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

కలెక్టర్ కుమార్ దీపక్

ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ : పర్యావరణ పరిరక్షణ, వాతావరణ సమతుల్యతను కాపాడటం ప్రతి ఒక్కరు బాధ్యతగా గుర్తించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతీలాల్, సింగరేణి సంస్థ శ్రీరాంపూర్ ఏరియా జిఎం సంజీవ్‌రెడ్డిలతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జీవరాశి మనుగడ, పర్యావరణ పరిరక్షణ, వాతావరణ సమతుల్యతను కాపాడటంలో మొక్కలు ప్రధాన పాత్ర పోషిస్తాయని , బావితరాలకు కాలుష్యం లేని స్వచ్ఛమైన సహజ వాయువు అందించాలని కోరారు. మొక్కలు నాటి సంరక్షించడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖకు 20 లక్షలు, సింగరేణి సంస్థకు ఏడు లక్షలు, అటవీ శాఖకు 9 లక్షలు, మున్సిపాలిటీలకు 7.50 లక్షలు, ఇతర శాఖలకు లక్ష మొక్కలు నాటం లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందన్నారు. ఆయా శాకల వారిగా కేటాయించిన లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించాలని కలెక్టర్ తెలిపారు. ఇండ్లలో సైతం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని, వర్షపు నీరు వృధా కాకుండా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని, ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

నిరంతరాయ విద్యుత్ సరఫరాకు పటిష్ట చర్యలు

రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

ప్రజాపక్షం/రామగిరి : మన రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా చేసేందుకు పటిష్ట చర్యలు చేపట్టామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో సింగరేణి ద్వారా నిర్మించిన 33/11 కేవి విద్యుత్ ఉపకేంద్రాన్ని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ, 33/11 కేవి విద్యుత్ సబ్ స్టేషన్ 4 కోట్ల 16 లక్షల రూపాయలతో నిర్మాణం చేసుకున్నామని, దీనికి సహకరించిన జిల్లా కలెక్టర్, సింగరేణి అధికారులకు, సంబంధిత విద్యుత్ శాఖ ఎస్సీ, డీఈ, ఇతర అధికారులను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. నిరంతరాయ విద్యుత్ సరఫరాను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క సారధ్యంలో పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ పంపిణీ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని అన్నారు. రత్నాపూర్ గ్రామంలో వస్తున్న ఆర్ & ఆర్ కాలనీ ప్రజలకు, రైతులకు విద్యుత్తు ఇబ్బంది కలగవద్దని, 3 వేల 511 వినియోగదారులకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకున్నామని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో రెండు 132 కేవి సబ్ స్టేషన్, తొమ్మిది 33/11 కేవి సబ్ స్టేషన్‌లు నూతనంగా ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని, డిప్యూటీ ముఖ్యమంత్రితో చర్చించి, త్వరితగతిన సంబంధిత విద్యుత్ ఉపకేంద్రాలను ప్రభుత్వంచే మంజూరు చేయిస్తామని అన్నారు. ఎంపి గడ్డం వంశీ కృష్ణ మాట్లాడుతూ 33/11 కేవి విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభించడం చాలా సంతోషకరమని, గత 7 నెలలుగా విద్యుత్ కోతలు ఉన్నాయంటూ దుష్ప్రచారాలు విపరీతంగా జరుగుతున్నా యని, పెరుగుతున్న జనాభా, విద్యుత్

పదెకరాలలోపే 'రైతు' భరోసా

కౌలు రైతులకు సమగ్ర విధానం
రైతు కమిషన్ ఏర్పాటు చేయాలి
మంత్రివర్గ ఉపసంఘానికి రైతుల వినతులు

ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసాను పదెకరాలలోపు ఉన్న వారికే ఇవ్వాలని మెజారిటీ రైతులు అభిప్రాయపడ్డారు. సోమవారం రైతు భరోసా పథకం విధివిధానాలపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం హన్మకొండలో వర్క్‌షాప్ నిర్వహించింది. ఇప్పటికే మూడు ఉమ్మడి జిల్లా కేంద్రాలలో రైతుల నుండి అభిప్రాయాలు సేకరించిన ఉపసంఘం సోమవారం హన్మకొండ కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలలోని రైతుల నుంచి అభిప్రాయాలు సేకరించింది. రైతుభరోసా వర్క్‌షాప్‌లో మంత్రివర్గ ఉపసంఘం చైర్మన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రివర్గ ఉప సంఘం సభ్యులు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, జిల్లా ఇంచార్జీ మంత్రి, రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాలశాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లాకు చెందిన మంత్రులు కొండా సురేఖ, ధనసరి సీతక్క పాల్గొన్నారు. మంత్రివర్గ ఉపసంఘం రైతులు, రైతుసంఘాలు, వివిధ సంస్థల ప్రతినిధుల నుంచి అభిప్రాయాలను సేకరించింది. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ సాగులో ఉన్న భూములకే రైతు భరోసా ఇవ్వాలని, గత ప్రభుత్వం మాధిరిగా గుట్టలకు, కొండలకు, సాగులో లేని భూములకు ఇవ్వదన్నారు. కనీసం పదెకరాల వరకు సాగు చేసుకుంటున్న వారికి కుటుంబం యూనిట్‌గా రైతుభరోసా ఇవ్వాలని, భార్యాభర్తలకు, కుటుంబసభ్యులకు కలిపి ఎన్ని ఎకరాలు ఉన్నప్పటికీ పదెకరాలకు మాత్రమే వర్తింపజేయాలన్నారు. కౌలు రైతులకు న్యాయం జరుగాలని, వారికి గుర్తింపు కార్డులు ఇచ్చి, కౌలు రైతుల రక్షణకు చర్యలు తీసుకోవాలని, దీనికోసం పంట ఉత్పత్తులకు గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం మాదిరిగా కొంత బోనస్ ప్రకటించి ఆదుకోవాలని కోరారు. కౌలు రైతులకు ఒక సమగ్ర విధానం తీసుకురావాలని కోరారు. కెయూ రిటైర్డ్ ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ మాట్లాడుతూ రైతుల రక్షణకు రైతు కమిషన్ వేయాలని, ఉత్పత్తి రంగం నుంచే ఆదాయం ఉందని, పారిశ్రామిక రంగం నుండి తక్కువగా ఉందని, అందువల్ల వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను ఏర్పాటు చేయాలని సూచించారు. అధికారులు, వ్యాపారులు కుమ్మక్కయ్యారని, మార్కెట్‌లలో గిట్టుబాటు ధర రైతులకు రావడం లేదని, దానిని సరి చేయాలని, రైతు ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని కోరారు. హన్మకొండ నుండి డాక్టర్ ప్రవీణ్ రెడ్డి, కేసముద్రం తాళ్లపూసపల్లి నుండి రైతు జైపాల్‌రెడ్డి, హసన్‌పర్తి మండలం గుంటూరుపల్లి నుండి రమాదేవి మాట్లాడుతూ రైతులు అనేక నష్టాలను తట్టుకుని వ్యవసాయం చేస్తున్నారని, సాగుచేసే ప్రతి ఎకరాకు రైతు భరోసా ఇవ్వాలని, ఎక్కువ, తక్కువ అని చూడవద్దని, 20 ఎకరాలు ఉన్న రైతుకు కూడా ఆదాయం సరిగ్గా రావడం లేదన్నారు. అన్ని పంటలకు బోనస్ ఇవ్వాలని, పండ్లు, కూరగాయల సాగుకు సహకారం అందించాలని, అప్పుడే బీడు భూములంటూ ఉండవన్నారు. బచ్చన్న పేట నుండి రైతు బుచ్చిరెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్ నుండి రవిందర్‌రెడ్డి, డోర్నకల్ నుండి నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ జిపిఎస్ ద్వారా సాగు భూములను గుర్తించాలని, అప్పుడే నిజమైన రైతుకు లబ్ది చేకూరుతుందన్నారు. మిల్లర్లు దోపిడీ చేస్తున్నారని, దానిని అరికట్టాలని, నూనె గింజల సాగుకు ప్రోత్సాహం కల్పించాలని కోరారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా వివిధ ప్రాంతాల రైతులు మాట్లాడుతూ ఏజెన్సీలో సాగు చేసుకుంటున్న పోడు భూములకు రైతు భరోసా ఇవ్వాలని, పంటల భీమా కల్పించాలని, 50 శాతం సబ్సిడీతో వ్యవసాయ యంత్రాలు అందించాలని, ధరణిలో లొసుగులను సవరించాకే రైతు భరోసా అమ లు చేయాలని కోరారు. పంటలకు బోనస్ కాకుండా మద్దతు ధర ఇవ్వాలని, నాణ్యమైన విత్తనాలు, ఎరువు లు, పురుగుమందులు సరఫరాచేస్తే మేలని, రైతు రుణమాఫీలో బంగారం పెట్టి తీసుకున్న రుణాలు మాఫీ చేయాలని రైతులు అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

అసెంబ్లీలో చర్చించాకే రైతు భరోసా అమలు : డిప్యూటీ సిఎం భట్టి

వర్క్‌షాప్‌లో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో రైతుల నుంచి సేకరించిన అభిప్రాయాలపై అసెంబ్లీలో అన్నిపార్టీల సభ్యులతో చర్చించాకే రైతు భరోసా అమలుకు నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. నేరుగా ప్రభుత్వమే నిర్ణయం చేయకుండా క్షేత్రస్థాయిలో రైతుల అభిప్రాయం సేకరించాలనే ఉద్దేశ్యంతోనే ఇప్పటికే మూడు ఉమ్మడి జిల్లా కేంద్రాలలో వర్క్‌షాప్‌లు నిర్వహించామన్నారు. నిజమైన రైతులకే సంక్షేమపథకాల అమలుతో మేలు జరగాలన్నదే తమ ప్రభుత్వం ఉద్దేశ్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మంత్రులతో పాటు వరంగల్, మహబూబాబాద్ ఎంపిలు కడియం కావ్య, పోరిక బలరాం నాయక్, రాష్ట్ర ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్‌రెడ్డి, నాయిని రాజేందర్‌రెడ్డి, కెఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణరావు, యశస్విని రెడ్డి, మురళీనాయక్, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామ్‌రెడ్డి, డిసిసిబి చైర్మన్ మార్నేని రవిందర్‌రావు, రాష్ట్ర ఆయిల్ సీడ్స్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, ఉమ్మడి జిల్లాలోని కలెక్టర్లు సత్యశారధాదేవి, ప్రావీణ్య తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు ఇచ్చిన హామీల అమలులో నిర్లక్ష్యం వద్దు

ఎఐటియుసి నల్లగొండ జిల్లా కార్యదర్శి దేవేందర్‌రెడ్డి

ప్రజపక్షం/నల్లగొండ : అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలు అమలు చేయడంలో నిర్లక్ష్యం తగదని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి కోరారు. సోమవారం నల్లగొండలో జరిగిన ఎఐటియుసి జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంటాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేసి శ్రమ దోపిడీ అరికట్టాలని కోరారు. అంగన్‌వాడీలకు నెలకు రూ.18 వేలు వేతనం అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ రెండు లక్షలు ఇవ్వాలని, కనీస వేతన చట్టాలను సవరించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలను పెంచాలని కోరారు. కనీస వేతనాలు బోర్డు ఏర్పాటు చేసి కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలన్నా ఎఎన్‌ఎంల వేతనాలు పెంచాల , భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పక్షాలన చేసి నిజమైన లబ్ధిదారులకు కార్డులు అందేలా చర్యలు చేపట్టాలని కోరారు. సమావేశానికి సంఘం జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి అధ్యక్షత వహించగా జిల్లా ఉపాధ్యక్షులు కేఎస్ రెడ్డి, సహాయ కార్యదర్శి డోటి వెంకన్న, ఎండీ సయీద్,నూనె వెంకటేశ్వర్లు , దోనకొండ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బొగ్గు ఉత్పత్తికి అటవీశాఖ అనుమతులివ్వాలి : ఎఐటియుసి

ప్రజాపక్షం/మంచిర్యాల : శ్రీరాంపూర్ ప్రాంతంలోని ఆర్కే7 గనిలో బొగ్గు ఉత్పత్తి చేసుకొనుటకు అటవీశాఖ అధికారులు అనుమతిచ్చేలా చర్యలు తీసుకోవాలని గుర్తింపు కార్మిక సంఘం ఎఐటియుసి నాయకులు సోమవారం జిల్లా కలెక్టర్ దీపక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్కే బాజీసైదా, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి మేకల దాసు మాట్లాడుతూ 2020 సంవత్సరం నాటికే ఆర్కే7 మైన్‌కు ల్యాండ్ లీజు పర్మిషన్ ఉందని, దానిని పొడగించాలని అటవీశాఖ అధికారులకు 2018 సంవత్సరంలో లేఖలు పంపిందని గుర్తు చేశారు. గత శనివారం సింగరేణి యాజమాన్యానికి, ఆర్కే 7 గనికి అటవీశాఖ అనుమతులు లేని కారణంగా సంబంధిత అధికారులు ఉత్పత్తిని నిలిపివేయాలని నోటీసులు ఇచ్చారన్నారు. గనిలో సుమారు 1400 మంది కార్మికులు పనిచేస్తున్నారని, ఆకస్మాత్తుగా ఉత్పత్తి నిలిపివేయడంతో యాజమాన్యం వివిధ గనులకు లేదా ఇతర ప్రాంతాలకు బదిలీ చేస్తారని కార్మికులు ఆందోళనకు గురవుతున్నారన్నారు. ప్రభుత్వం రంగ సంస్థ అయిన సింగరేణి సామాజిక దృక్పథంతో అడవులను పెంపొందింటంలో అటవీశాఖ అధికారులకు సహాయ సహకారాలు అందిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు మారపల్లి సారయ్య, అప్రోజ్ ఖాన్, సత్తయ్య, రాజ్‌కుమార్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

ఫాసిస్ట్ పాలకులపై పోరాటం

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి

ప్రజాపక్షం/హనన్‌పర్తి : కేంద్రంలోని ఫాసిస్ట్ పాలకులపై జరిగే సమరశీల పోరాటాలలో భాగస్వాములు కావాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి కోరారు. సిపిఐ హనన్‌పర్తి మండల సమితి సమావేశం దోమ రాకేష్ అధ్యక్షతన జరుగగా నేదునూరి జ్యోతి హాజరై మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికలలో కేంద్రంలో బీజేపికి మెజారిటి సీట్లు రాకుండా ప్రజలు తిరస్కరించారన్నారు. అయినా మోదీ ప్రభుత్వం నిరంకుశ విధానాలను, నిర్బంధ చట్టాలను తేవాలని చూస్తున్నదన్నారు. గత పదేళ్లలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడిదారులకు, కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేశాయే తప్పా పేదల సంక్షేమానికి కృషిచేయలేదన్నారు. పేదల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేందుకే జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో ఎమ్మార్వో కార్యాలయాల ఎదుట జూలై 19న ధర్నా కార్యక్రమాలు నిర్వహించి, జూలై 26న జిల్లావ్యాప్తంగా ఉన్న పేదలను, గుడిసెవాసులను సమీకరించి కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, బీకేఎంయు నాయకులు మోతె లింగారెడ్డి, బీసీహక్కుల రాష్ట్ర నాయకులు నేదునూరి రాజమౌళి, నాయకులు కర్రె లక్ష్మణ్, మండల కార్యదర్శి మెట్టు శ్యామ్ సుందర్ రెడ్డి, ఎర్ర కుమార స్వామి, పరుశరాములు, జక్కుల సాంబ రాజు,భరత్, రేణికుంట్ల రాజయ్య,గోపు బుచ్చిరెడ్డి, ఎర్ర నాగరాజు,రామ్ చందర్,రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ ప్రాజెక్టుల పూర్తికి నిధులు

సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం విజ్ఞప్తి

ప్రజాపక్షం/నార్కట్‌పల్లి : జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎస్ఎల్‌బిసి, బివెల్లంల ప్రాజెక్టుల పూర్తికి బడ్జెట్‌లో సరిపడా నిధులు కేటాయించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సిపిఐ నకిరేకల్ నియోజకవర్గ సమావేశం స్థానిక జిఎస్ఆర్ గార్డెన్‌లో సోమవారం పెండ్యాల శంకర్ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి హాజరై నెల్లికంటి సత్యం మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం మూలంగా జిల్లాలో ప్రాజెక్టులు పూర్తి కాలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ బడ్జెట్లో సాగు నీటి రంగానికి నిధులు కేటాయించి ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కోరారు. ఇందిరమ్మ ఇల్లు, రేషన్‌కార్డులు, ఇళ్లస్థలాలు, పెన్షన్లు అర్హులైన పేదలకు మంజూరు చేయాలని కోరారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగం కల్పించేందుకు ఉద్యోగ క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగ ఖాళీలన్నింటిని భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. విద్యా, వైద్యరంగాలలో పెరిగిపోతున్న ఫీజులు, అక్రమ మాఫియాకు ప్రభుత్వం కళ్లెం వేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లోడింగి శ్రవణ్‌కుమార్ మాట్లాడుతూ నార్కట్‌పల్లి ఆర్టీసీ డిపోకు అదనంగా బస్సులను కేటాయించి ప్రజల రవాణా సౌకర్యాలను మెరుగుపరచాలని. గ్రామాల్లో పంచాయతీ రోడ్ల మరమ్మతులకు నిధులు కేటాయించాలని కోరారు. సమావేశం నాయకులు ఎండి అక్బర్, బొడిగె సైదులు, గౌను లక్ష్మీ నరసయ్య, వెంపటి శ్రీనివాస్, జిల్లా సత్యం, పి.అనంతరెడ్డి, వంగాల, నాగయ్య, జిల్లా లక్ష్మణ్, జిల్లా యాదయ్య, సింగిశెట్టి శీను , దార లక్ష్మయ్య, తీగల మల్లారెడ్డి, తీగల పిచ్చిరెడ్డి, బొల్గురి లింగయ్య, రావుల వెంకన్న, బోడ మల్లేష్ పాల్గొన్నారు.

హామీల అమలుకు ఉద్యమాలు

సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : ఎన్నికల హామీల అమలుకు ఉద్యమాలకు సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి పిలుపునిచ్చారు. సోమవారం రామడుగు మండల కేంద్రంలోని గౌడ కమ్యూనిటీ హాలులో ఉమ్మెంతల రవీందర్‌రెడ్డి అధ్యక్షతన పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశానికి మర్రి వెంకటస్వామి హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరునెలలు గడిచిందని, అయినప్పటికీ ప్రజాసమస్యలపై దృష్టి పెట్టడం లేదన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుచేయడం లేదన్నారు. ప్రభుత్వ సంక్షేమపథకాలకు రేషన్‌కార్డు ప్రమాణికం అని చెబుతూనే, ఇప్పటికీ ప్రజలకు రేషన్ కార్డులు జారీ చేయలేదన్నారు. ప్రతి మహిళకు రూ.2500 ఇస్తామని చెప్పి అమలు చేయడం లేదని, ఉచిత కరెంటు అందరికీ ఇవ్వడం లేదన్నారు. రైతుల భూసమస్యలు పరిష్కరించడం లేదని, రైతు రుణమాఫీ చేస్తామని కాలం గడుపుతున్నారే తప్పా అమలు పరచడం లేదన్నారు. హామీలు అమలు చేయడానికి ప్రభుత్వం కాలయాపన చేస్తుందని, ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే రానున్న రోజుల్లో ప్రజలను చైతన్య పరిచి ఉద్యమాలకు సిద్ధం కాక తప్పదని మర్రి వెంకటస్వామి హెచ్చరించారు. సిపిఐ బలోపేతం కోసం నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా గ్రామాల్లో తిరిగి పనిచేయాలని, పార్టీ ప్రజాసంఘాల నిర్మాణంపై దృష్టి పెట్టాలని, గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేసి వాటి పరిష్కారం కోసం కృషిచేయాలని కోరారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, సమ్మయ్య, గొడిశాల తిరుపతి, మౌలానా, ఎగుర్ల మల్లేశం, మచ్చ నర్సయ్య, రాజన్న, రవీందర్, రాజేశం, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

తిరుగుబాటే ఓటమికి కారణం

సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఇటి నరసింహ్మ

ప్రజాపక్షం/హైదరాబాద్: మతతత్వ, నీచ రాజకీయాలతో సామాజిక అశాంతి, ఉపాధిలేక, పెరిగిన నిరుద్యోగం, తీవ్రనిరాశలతో యువత చేసిన తిరుగుబాటే బిజెపి ఓటమికి కారణమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఇటి నరసింహ్మ తెలిపారు. సిపిఐ హైదరాబాద్ జిల్లా సమితి సమావేశం హిమాయత్‌నగర్‌లోని సత్యనారాయణరెడ్డి భవన్‌లో సోమవారం జరిగింది. సమావేశానికి బి.వెంకటేశం అధ్యక్షతన వహించగా సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.ఛాయాదేవి, సహాయకార్యదర్శులు కమతం యాదగిరి, బి.స్టాలిన్ హాజయ్యారు. ఈ సందర్భంగా నరసింహ్మ మాట్లాడుతూ కేంద్రంలో రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు ఎప్పటికప్పుడు ఎండగడుతూనే ఉండాలన్నారు. రాష్ట్రంలో ప్రజాసమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి పోరాడాలన్నారు. సమావేశంలో జి.చంద్రమోహన్, కాంపల్లి శ్రీనివాస్, నిర్లేకంటి శ్రీకాంత్, శంషుద్దీన్, పడాల నళిని, సలీమ్, ఒమర్‌ఖాన్, ఎం.వెంకట్‌స్వామి పాల్గొన్నారు.

విద్యార్థులకు ఇబ్బందులు రానివ్వం

ఖమ్మం ఎంపి రామసహాయం రఘురాంరెడ్డి

కేంద్రీయ విద్యాలయం, అంబేద్కర్ కళాశాల, గిరిజన హాస్టళ్ల తనిఖీ

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్, రూరల్ : విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకుంటామని ఖమ్మం ఎంపి రామసహాయం రఘురాంరెడ్డి తెలిపారు. సోమవారం ఖమ్మంలోని కేంద్రీయ విద్యాలయం, ఎన్ఎస్‌పి క్యాంపులోని అంబేద్కర్ కళాశాల, గిరిజన సంక్షేమ శాఖ బాలికల వసతి గృహాలను ఎంపి రఘురాంరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపి రఘురాంరెడ్డి విద్యార్థులను పలకరించారు. ప్రాంగణంలో మొక్కలు నాటారు.

బోధనా, బోధనేతర సిబ్బందితో కలిసి సమావేశమై పలు అంశాలపై చర్చించారు. గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహాన్ని సందర్శించి అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఎంపి మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి భవిష్యత్ అని బోధనలో రాజీపడకుండా నాణ్యమైన విద్య అందించాలన్నారు. బాలికలకు ఎలాంటి ఇబ్బందులు రానివ్వకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. కార్యక్రమంలో నాయకులు తుమ్మల యుగంధర్, కళ్లెం వెంకట్‌రెడ్డి, కొప్పుల చంద్రశేఖర్‌రావు, ఏనుగు మహేష్, శ్రీను, నగేష్, మద్ది మల్లారెడ్డి, కృష్ణారెడ్డి, యాలాద్రి, కుర్మారావు, తిప్పిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, ఏనుగు మహేష్, కాకి శ్రీను, నగేష్, చంద్రశేఖర్, విద్యా సంస్థల బోధనా, బోధనేతర సిబ్బంది, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు

గిరిజన గురుకుల అడ్మిషన్లలో అవకతవకలపై విచారణ జరిపించాలి

రమావత్ అంజయ్య నాయక్ డిమాండ్

ప్రజాపక్షం/హైదరాబాద్: గిరిజన గురుకులాలలో నిబంధనలకు విరుద్ధంగా సీట్లను కేటాయించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ గిరిజన గురుకుల పాఠశాల సొసైటీలో సీట్ల కేటాయింపులో దరఖాస్తు పెట్టిన వారికి ఇవ్వకుండా, నిబంధనలకు విరుద్ధంగా గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి మౌఖిక ఆదేశాలు, అధికార పార్టీ మంత్రులు, ఎంఎల్‌ఎల పైరవీలతో సీట్లను కేటాయించడానికి నిరసిస్తూ సోమవారం హైదరాబాదులోని సంక్షేమభవన్ ముందు గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. గిరిజన గురుకులం భవన్ ముందు రోడ్డుపై బైఠాయించి దరఖాస్తు చేసుకున్న ప్రతి గిరిజన పిల్లవాడికి సీట్లు కేటాయించాలని, అధికారులు, మధ్యదళారీలు అవినీతికి పాల్పడుతూ ఇష్టా రాజ్యంగా సీట్లను కేటాయించడాన్ని అరికట్టాలని పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రమావత్ అంజయ్యనాయక్ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా గిరిజన గురుకులంలో సీట్ల కోసం వేలాది మంది పరీక్షలు రాశారని మొదటి కౌన్సిలింగ్‌లో సీట్లు రానివారు సీట్లు కావాలని రెండు నెలలుగా తల్లిదండ్రులు సుదూర ప్రాంతాల నుండి దరఖాస్తులు చేసుకున్న వారికి కాకుండా నిబంధనలకు విరుద్ధంగా మధ్యదళారీలు, పైరవీకారులతో కుమ్మక్కై సీట్లను కేటాయిస్తున్నారని విమర్శించారు. ఒక్క నల్లగొండ జిల్లాలోనే 150 సీట్లకు పైగా గురుకుల సీట్లు కేటాయిస్తూ లిస్టు ఇవ్వడం నిబంధనలకు పాతరేయడమేనని విమర్శించారు. ఈ లిస్టులో ఒక్కో నెంబర్‌పై 6 సీట్లు ఇవ్వడం అంటే ఇందులో అవినీతి జరిగిందని అనుమానాలను వ్యక్తంచేశారు. కొన్ని సీట్లు మంత్రులు, ఎంఎల్‌ఎలు, ఎంపిలు చెప్పారని గుండుగుత్తగా కేటాయించడంతో కష్టనష్టాలకొర్చి ముందుగా దరఖాస్తు చేసుకున్న వారికి తీవ్రంగా నష్టం జరిగిందన్నారు. గిరిజన గురుకులాల సీట్ల కేటాయింపులో అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి అర్హులైన వారికి పారదర్శకంగా సీట్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గిరిజన సంఘం కార్యదర్శి శ్రీరాంనాయక్, తెలంగాణ గిరిజన సమాఖ్య హైద్రాబాద్ జిల్లా అధ్యక్షులు నారాయణనాయక్ తదితరులు పాల్గొన్నారు.

నితీశ్ సమ్మె చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు. ప్రాథమికంగా కేంద్రం ఇచ్చే సాయంలో 70 శాతం రుణం కాకుండా 10 శాతం మాత్రమే ఉంటుందన్నారు. మీడియాకు ప్రకటనలు విడుదల చేయడం, పార్టీ సమావేశాల్లో తీర్మానాలు ఆమోదించం కంటే ప్ర త్యేక హోదా డిమాండ్‌పై బీహార్ సిఎం ఏం చేశారని జైరామ్ రమేష్ నిలదీశారు. ఏమీ చేయకుండానే హోదా మాట్లాడుతున్నారని కాంగ్రెస్ ప్రధా న కార్యదర్శి 'ఎక్స్' వేదికగా విమర్శిచారు. బీహార్ సిఎం ఇప్పుడు ప్రత్యేక హోదాను సాధించుకునే స్థితిలో ఉన్నారని, దాని కోసం ఆయన సమ్మె చేయాలని సూచించారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కూడా ఇదే నిర్ణయం తీసుకోవాలన్నారు. కాగా, నీతి ఆయోగ్ తాజా ఎస్‌డిజి ఇండెక్స్‌పై జెడియు సీనియర్ నాయకుడు, బీహార్ జలవనరుల శాఖ మంత్రి విజయ్ కుమార్ చౌదరి మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక సహాయం కోసం మా డ్వీర్ఘకాల డిమాండ్‌ను ఆ నివేదిక సమర్థించిందన్నారు. దేశంలోని పేద రాష్ట్రాల్లో బీహార్ ఒకటని, అందుకే తాము రాష్ట్రానికి ప్రత్యేక హోదా లేదా ప్యాకేజీ ఇవ్వాలని సుదీర్ఘకాలంగా డిమాండ్ చేస్తున్నామన్నారు. కేంద్రం నుండి ప్రత్యేక ఆర్థిక సహాయం అవసరమైన అత్యంత అర్హత కలిగిన రాష్ట్రం బీహార్ అని, భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో బీహార్ కూడా ఒకటన్నారు. బీహార్ స్థిరంగా అభివృద్ధి చెందడమే కాకుండా అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రాలను కూడా అధిగమించిందని కూడా చౌదరి చెప్పారు.

తగ్గిన ఎన్‌డిఎ బలం

(మొదటి పేజీ తరువాయి)

మెజార్టీ మార్క్ దాటదు. దీంతో వచ్చే సమావేశాల్లో బిల్లులపై ఓటింగ్ అంశానికి ప్రాధాన్యం ఏర్పడింది. ఈ క్రమంలోనే ఇటు బిజెపి, అటు కాంగ్రెస్‌కు మిత్రపక్షంగా లేని బిఆర్ఎస్ పార్టీ, నామినేటెడ్ ఎంపిలు, స్వతంత్రల వంటి తటస్థులు కీలకంగా మారనున్నారు.

మరోవైపు, ఇండియా కూటమికి 87 (కాంగ్రెస్ – 26 , తృణమూల్ – 13, ఆప్ – 10, డిఎంకె – 10) మంది సభ్యుల మద్దతు ఉంది. ఇక, రాజ్యసభలో 19 ఖాళీల్లో నాలుగు జమ్ముకశ్మీర్ నుంచి, నాలుగు నామినేటెడ్ కేటగిరీలో ఉన్నాయి. మరో 8 రాష్ట్రాల నుంచి 11 స్థానాలు ఖాళీగా ఉన్నాయి. వీటికి త్వరలోనే ఎన్నికలు నిర్వహించే అవకాశాలున్నాయి. ఇందులో ఎన్‌డిఎకు 8, ఇండియా కూటమికి మూడు స్థానాలు దక్కుతాయి. ఇక, జమ్ము కశ్మీర్‌లోనూ త్వరలోనే అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించే అవకాశాలున్నాయి.

'సెక్రటేరియట్ ముట్టడి' ఉద్రిక్తం

(మొదటి పేజీ తరువాయి)

బకాయిలు ఒకేసారి విడుదల చేస్తామని ప్రకటించి ఇప్పటికీ విడుదల చేయలేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్కాలర్షిప్ , ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు మొత్తం రూ.8 వేల కోట్లను ఒకే సారి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యాసంవత్సరం పూర్తి అయిన విద్యార్థులు తమ ధృవపత్రాల కోసం కళాశాలలకు వెళ్తే యాజమాన్యాలు ఫీజులు చెల్లిస్తేనే ధృవపత్రాలు ఇస్తామంటూ చెపుతున్నాయని దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు అప్పులు చేసి మరీ ఫీజులు కట్టే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంత కళాశాలల యాజమాన్యాలు సైతం ఫీజు బకాయిలు రాక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. సిబ్బందికి జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఉందన్నారు. కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ ఇంటర్ నుంచి ఇంజనీరింగ్ వరకు మూడేళ్లుగా రీయింబర్స్‌మెంట్ కింద చెల

శానిటేషన్ పనులలో నిర్లక్ష్యం వద్దు

ప్రజాపక్షం/రాజేంద్రనగర్ : వర్షకాలాన్ని దృష్టిలో ఉంచుకుని శానిటేషన్ సిబ్బంది తమ విధుల నిర్వహణంలో ఏలాంటి నిర్లక్ష్యం వహించకుండా పనులు చేపట్టాలని బండ్లగూడ జాగీర్ మున్సిఫల్ కార్పొరేషన్ కమిషనర్ బి.శరత్‌చంద్ర అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో రోడ్డులో జరుగుతున్న శానిటేషన్ పనులను పరిశీలించి డోర్ టు డోర్ చెత్త సేకరణను పరిశీలించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ నరేష్ శానిటరీ జవాన్లు మల్లేష్, సురేష్, యాదగిరి, వెంకటేష్, సుభాష్, లక్ష్మీ నారయణ, శ్రీధర్, కృష్ణ, రామాంజనేయులు, మీర్జా తౌఫీక్, జగన్, రాము స్వీపర్లు పాల్గొన్నారు. .

విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలి

ప్రజాపక్షం/షాబాద్ : జిల్లా అండర్ సెవన్ స్కేటింగ్ కాంపిటేషన్‌లో మొదటి స్థానంలో విజయం సాధించిన నవీష్‌ను శంషాబాద్‌కు చెందిన స్కేటింగ్ కోచ్ శంకర్ అభినందించారు. కూకట్‌పల్లిలోని బౌరంపేట్ స్కేటింగ్ అకాడమీ గ్రౌండ్‌లో జిల్లా స్థాయి అండర్ సెవన్ స్కేటింగ్ క్రీడ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోచ్ శంకర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి వివిధ రకాల క్రీడల్లో, నైపుణ్యం కల్గిన విద్యార్థులకు తప్పనిసరిగా తల్లితండ్రులు గుర్తించి పిల్లలను ప్రోత్సహిస్తే అన్ని రంగాల్లో రాణిస్తారని పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా షాబాద్‌కు చెందిన సీనియర్ జర్నలిస్ట్ మల్లేష్ కుమారుడు నవీష్‌కు జిల్లా అండర్ సెవన్ స్కేటింగ్‌లో ప్రథమస్థానంలో విజయం సాధించాడని వివరించారు.

పోలీసు కానిస్టేబుల్ ట్రైనీలకు ట్రాఫిక్‌పై శిక్షణ : ఎసిపి శంకర్‌రాజు

ప్రజాపక్షం/హైదరాబాద్:కానిస్టేబుల్‌గా శిక్షణ పొందుతున్న విద్యార్థులకు సోమవారం ట్రాఫిక అంశంపై బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్ట్యూట్ ఎసిపి జి.శంకర్‌రాజు శిక్షణ అందించారు. రోడ్డు భద్రతపై సి.టి.సి. చెల్లాపూర్ పోలీస్ ట్రైనీ విద్యార్థులకు సిగ్నల్ జంప్, లైసెన్స్ లేని డ్రైవింగ్ చట్ట రీత్యా నేరం, రహదారిలో ఆదమరిచి నడిస్తే ప్రాణాలకు ప్రమాదం తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.ట్రాఫిక్ నియమాలను పాటించండి, ప్రమాదాలు నివారించండి అని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణ అనేది ప్రతి ఒక్కరి బాధ్యత అని, అందుకు రహదారులపై విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఎక్కువగా యువత ఓవర్ స్పీడ్, రాంగ్ రూట్, సిగ్నల్ జంపింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేస్తున్నారు అని అన్నారు. సిగ్నల్ జంపింగ్ అతి ప్రమాదకరం, ముఖ్యంగా రెడ్ సిగ్నల్ పడినప్పుడు తప్పనిసరిగా వాహనం ఆపాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్నారు , వాహనాలు నిర్లక్ష్యముగ నడపటం ఎప్పుడు ప్రమాదకరం అన్నారు. వారికి కలిగిన సందేహాలను కూడా వివరించారు. కార్యక్రమములో సుమారు 300 మంది పోలీస్ ట్రైనీ విద్యార్థులతో పాటు ప్రిన్సిపాల్ అదనపు డిసిపి బి.కిష్టయ్య, ఎసిపి వైస్ ప్రిన్సిపాల్ ప్రసన్న లక్ష్మి , ఆర్ఐ ఎం.అచ్యుతరావు , ఆర్ఎస్ఐలు దేవేందర్‌రెడ్డి, జి.శరవాణి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం దిశగా కృషిచేయాలి : కార్పొరేటర్ లచ్చిరెడ్డి

ప్రజాపక్షం/వనస్థలిపురం: జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయంలో హయత్ నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి లు పాల్గొని ప్రజావాణిలో వచ్చిన ప్రతి సమస్యలను పరిష్కారం దిశగా అధికారులు పనిచేయాలని వారు కోరారు. వర్షా కాలం కావడంతో ప్రతి కాలనీలో పరిశుద్ధ్యం రోడ్లపై నిలువ లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. శివారు కాలనీల్లో కొన్ని కాలనీలకు విద్యుత్ స్తంబాలు, వీధి దీపాలు సమస్యలు ఉన్నాయని కార్పొరేటర్లు డిప్యూటీ కమిషనర్ దృష్టికి తీసుకోచ్చారు. ప్రతి సమస్యలను పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామని డిప్యూటీ కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలి : ఎమ్మెల్సీ నవీన్

ప్రజాపక్షం/షాద్‌నగర్/కొత్తూరు: వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టిక ఆహారం అందించేందుకు అధికారులు చర్యలు తీసుకొవాలని ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్‌రెడ్డి సూచించారు. సోమవారం ఫరూక్‌నగర్ మండల పరిధిలోని మొగిలిగిద్ద గ్రామ సమీపంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించారు. విద్యాలయంలో వసతులు ఎలా ఉన్నాయి.. నాణ్యమైన భోజనం అంధిస్తున్నారా..పరిసరాలను పరిశుభ్రంగా పెడుతున్నారా అనే విషయాలను విద్యార్థినీలను అడిగి తెలుసుకున్నారు. విద్యాలయంలో డైనింగ్ హాల్, విద్యుత్ సదుపాయాల సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని విద్యార్థినీలు ఎమ్మెల్సీని కోరారు. విద్యార్థినీలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్సీ ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకువెళ్లారు. కస్తూర్బా గాంధీ పాఠశాలలో 500మంది విద్యార్థినీలు ఉన్నారని, వారికి సరిపడ డైనింగ్ హాల్ లేదని, దాంతో విద్యార్థినీలు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. విద్యుత్ సమస్య ఉన్న మాట వాస్తవమేనని, ఈ సమస్యలపై దృష్టి కేంద్రీకరించాలని ఎమ్మెల్సీని కోరారు. విద్యాలయంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫరూఖ్‌నగర్ ఎంఇఓ శంకర్‌రాథోడ్‌తోపాటు అధికారులు ఉన్నారు.

అంగన్‌వాడి సమస్యలను పరిష్కరిస్తాః మేయర్ లతా ప్రేమ్ గౌడ్

అంగన్‌వాడీల్లోనే చిన్నారులను చేర్పించాలి : మేయర్ లత

ప్రజాపక్షం/రాజేంద్ర నగర్ : పిల్లలు, గర్భిణీలు, బాలింతలు, పూర్వ ప్రాథమిక విద్యార్థులకు అంగన్‌వాడీ కేంద్రం నుంచి పాఠాలు, ప్రజలకు అవగాహన కల్గించాలనే ఉద్దేశ్యంతో బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనే బండ్లగూడలో జరిగిన అమ్మమాట అంగన్‌వాడి బాట కార్యక్రమంలో భాగంగా చిన్నారులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి మేయర్ మద్దెల లతాప్రేమ్ గౌడ్ హాజరైయ్యారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ అంగన్ వాడీ కేంద్రంలో నెలకొని ఉన్న సమస్యలతో చిన్నారులు ఇబ్బందులు పడుతున్నందునే వెంటనే మరుగుదొడ్లను ఏర్పాటు చేస్తామన్నారు. సమస్యలు ఏవైన పరిష్కరిస్తామని మేయర్ హామీ ఇచ్చారు. ఈసందర్భంగా విద్యార్థులకు మేయర్ ఒక పూట భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు నాగలక్ష్మీ, సరస్వతి, శాలినీ, మెప్మా రిసోర్సు పర్సన్ జి.వనజ, ఆశవర్కర్ జి.విజయ తదిలరులు పాల్గొన్నారు.

నిండుకుండలా హుస్సేన్‌సాగర్

హైదరాబాద్ : ఆదివారం కురిసిన భారీ వర్షానికి హైదరాబాద్‌లోని హుస్సేన్‌సాగర్ నిండుకుండలా మారింది. జలాశయంలోకి ఎగువ నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. హుస్సేన్‌సాగర్ జలాశయం పూర్తి స్థాయి నీటిమట్టం 514 అడుగులు. ప్రస్తుతానికి నీటి మట్టం 513 అడుగులు దాటింది. ఎగువన కురుస్తున్న వర్షాలకు వరద నీరు మొత్తం హుస్సేన్‌సాగర్‌లో చేరుతోంది. కూకట్‌పల్లి, బంజార, బుల్కాపూర్ నాలాల నుంచి భారీగా వరద వస్తోంది. హుస్సేన్ సాగర్ 2 గేట్లు ఎత్తి వరదనీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. నీటిమట్టం పెరిగితే ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై జిహెచ్ఎంసి అధికారులు పరిశీలన చేశారు. మళ్లీ రానున్న 24 గంటల్లో వర్షాలు కురిసే నేపథ్యంలో ముంపునకు గురయ్యే కవాడిగూడ, మిగిలిన ప్రాంతాల ప్రజలనూ జిహెచ్ఎంసి అధికారులు అప్రమత్తం చేశారు.

బొటానికల్ గార్డెన్ పరిశీలన

ప్రజాపక్షం/శేరిలింగంపల్లి : కొండాపూర్‌లోని బొటానికల్ గార్డెన్ లో ఫారెస్ట్ కార్పొరేషన్ అభివృద్ధి పనులను తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య సోమవారం పరిశీలించారు. బొటానికల్ గార్డెన్‌లోఫారెస్ట్ కార్పొరేషన్ చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి ఫారెస్ట్ కార్పొరేషన్ ఉన్నతాధికారులు కార్పొరేషన్ చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. నర్సరీలు, బీడీ ఆకుకు సంబంధించిన వివరాలను చైర్మన్ పరిశీలించారు. అనంతరం తెలంగాణ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ పొదెం వీరయ్య మాట్లాడుతూ ఫారెస్ట్ కార్పొరేషన్ ద్వారా అనేక మంచి పనులు చేపట్టాలని, వాటి వల్ల సమాజానికి మేలు కలిగేలా చూడాలని అధికారులను కోరారు. వివిధ పనులకు సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేయాలని, కాలానుగుణంగా ఈ ప్రణాళికలను అమలు చేసేలా చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో ఈడి ఏకో టూరిజం రంజిత్ నాయక్, చీఫ్ జనరల్ మానేజర్ డి. వి. రెడ్డి, జెనరల్ మే నేజర్ డా. జి. స్కైలాబ్, ప్లాంటేషన్ మానేజర్ లక్ష్మారెడ్డి, ప్రాజెక్ట్స్ మానేజర్ సుమన్, బోటనిస్ట్ డా. వీర కిషోర్, అధికారులు,ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

జిహెచ్ఎంసి మరింత అప్రమత్తం

ప్రజాపక్షం/హైదరాబాద్ : భారీవర్షంతో అతులకుతలమైన హైదరాబాద్ నగరం సోమవారం కాస్తా తేరుకుంది. ఆదివారం రాత్రి ఒక్కసారిగా కుండపోత వర్షం కురువడంతో నగరంలో పూర్తిగా జలమయమైంది. వరద నీరు పొటెత్తడంతో రోడ్లపై భారీగా వరద చేరడంతో ఎక్కడి ట్రాఫిక్ అక్కడే నిలిచిపోయింది. దీంతో అప్రమత్తమైన జిహెచ్ఎంసి అధికారులు నగరవాసులకు ఏలాంటి ఇబ్బందులు కల్గకుండా యుద్ధ ప్రతిపాదికన సహాయక చర్యలను అందించారు. మరోవైపు రానున్న 5 రోజుల పాటు నగరంలో భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణంశాఖ అధికారులు హెచ్చరికలతో జిహెచ్ఎంసి అధికారులు మరింత అప్రమత్తమైయ్యారు. జోన్లు, సర్కిళ్ల వారి గా ఎక్కడికక్కడ అత్యవసర సహాయక బృందాలను మోహరించారు. ప్రధాన వాటర్ లాంగింగ్ ప్రాంతాల్లో డిఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచారు మళ్లీ భారీ వర్షం కురిసినా రోడ్లపై వరద నీరు నిల్వకుండ ప్రత్యేక చర్యలు చేపట్టారు. ప్రధాన ప్రాంతాల్లో ఎక్కడికక్కడ మ్యాన్‌హోళ్లు ,నాలాలను శుభ్రపర్చారు. వరద కారణంగా రోడ్లపై వచ్చి చేరిన మట్టి, ఇసుక ఇతర వ్యర్థాలను తిరిగి మ్యాన్‌హోళ్లు, నాలాల్లో చేరకుండా పూర్తిగా వాటిని తొలగించారు.అదేవిధంగా వర్షం కారణంగా రోడ్లపై కూలిన చెట్లను తొలగించారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

హైదరబాద్ నగరంలో భారీవర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్ ఆదేశించారు. హైదరాబాద్‌లో ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షం నేపథ్యంలో జిహెచ్ఎంసి, ఎన్‌ఫోర్స్‌మెంట్ అండ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. క్షేత్రస్థాయిలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించాలని ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలని చెప్పారు.

బోనాలకు ఏర్పాట్లు పూర్తి

మేయర్ గద్వాల విజయలక్ష్మి

ప్రజాపక్షం/హైదరాబాద్ : ఆషాఢ మాస బోనాలు ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఇప్పటికే అన్నిఏర్పాట్లను పూర్తి చేసిందని జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు. రాష్ట్ర బోనాల ఉత్సవాలకు గత ప్రభుత్వం రూ.15 కోట్లు మాత్రమే కేటాయించగా, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలతో ఈ ఏడాది రూ.20కోట్లు మంజూరు చేసిందన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో శ్రీ వేంకటేశ్వరస్వామికి ఆలయంలో శ్రీనగర్ కాలనీలో బోనాల ఉత్సవాలకు సంబంధించి రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్‌యాదవ్‌తో కలిసి మేయర్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మొత్తం 82ఆలయాలకు సంబంధించి రూ. 39,77,600 లను మంజూరు చేయడం సంతోషంగా ఉందన్నారు. గత ఏడాది కంటే ప్రతి ఆలయానికి 10 శాతం చొప్పున అదనంగా రూ.3,61,600లను ప్రభుత్వం అదనంగా మంజూరు చేసిందని తెలిపారు. అలయాల వద్ద ఏలాంటి సమస్య లు ఉన్నా అన్నీ శాఖల అధికారుల సమన్వయంతో పరిష్కరించాలని మేయర్ ఆలయ కమిటీలకు సూచించారు. కార్యక్రమంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జీ అజారుద్దీన్, కార్పొరేటర్లు సిఎన్‌రెడ్డి, సంగీతయాదవ్, ఆలయ కమిటీ సభ్యులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

బేషరతుగా రెండు లక్షల రుణమాఫీ

బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డి

ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి: అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ పేరుతో రైతులను మరోసారి మోసం చేస్తుందని రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు బొక్క నరసింహరెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంగానీ, రైతు వ్యతిరేక విధానాలతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు శాపంగా మారిందన్నారు. గతంలో తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం గానీ కొత్త రేషన్ కార్డులను జారీ చేయకుండా జాప్యం చేశాయని తెలిపారు. రేషన్ కార్డులు జారిని విస్మరించిన ప్రభుత్వం ఇప్పుడు రుణమాఫీకి రేషన్ కార్డుని తప్పనిసరిగా చేయడం దుర్మార్గమని,రైతును నిర్ణయించడానికి రేషన్ కార్డును ప్రామాణికం కాదని గతంలో చెప్పిన రేవంత్ రెడ్డి, మోసపూరిత మార్గదర్శకాలతో రైతులను ఇబ్బంది పెట్టడాన్ని బొక్క నరసింహారెడ్డి ఖండించారు. రెండులక్షలకు మించి పైబడి ఉన్న రుణాన్ని బ్యాంకుకు రైతుముందుగా చెల్లించి తర్వాత అర్హతను బట్టి ఈ రెండు లక్షల రుణమాఫీ చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. రుణమాఫీ మార్గదర్శకాలను సవరించి ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేయాలని నరసింహారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రోడ్డు పనులు ప్రారంభం

ప్రజాపక్షం/రాజేంద్ర నగర్ : బండ్లగూడ జాగీర్ మున్సిఫల్ కార్పొరేషన్ 1వ డివిజన్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో 34లక్షల వ్యయంతో చేపట్టిన సిసి రోడ్డు పనులను సోమవారం స్థానిక కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ....ఎన్నో ఎళ్లుగా ఇందిరమ్మకాలనీలో రోడ్లు లేక ప్రజల నానా అవస్థలు పడ్డారన్నారు.ఈసీసీ రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకరావాలని ఆయన అధికారులను ఆదేశించారు.ఈసీసీ రోడ్డు పనులను నాణ్యత ప్రమాణాలను పాటింటి నాణ్యతలో ఏలాంటి రాజీ లేకుండా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆయన ఆదేశించారు.ఈకార్యక్రమంలో ఇందిరమ్మ కాలనీ అధ్యక్షులు ధర్నాడ లక్ష్మన్,స్థానిక నాయకులు కృష్ణ సాగర్,అజ్జుబాయ్,రామ్‌రెడ్డి,సాయి తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి అర్జీలు తక్షణమే పరిష్కరించాలి

అడిషనల్ కమిషనర్ నళిని పద్మావతి

ప్రజాపక్షం/హైదరాబాద్ : ప్రజావాణి అర్జీలను తక్షణమే పరిష్కరించాలని అడిషనల్ కమిషనర్ నళిని పద్మావతి అధికారులను అదేశించారు. సోమవారం జిహెచ్ఎంసిలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ విభాగాల ఉన్నతాధికారులు, అడిషనల్ కమిషనర్లు శ్రీవాస్తవ, సత్యనారాయణ, చంద్రకాంత్ రెడ్డి, పంకజ, సీసీపీ రాజేంద్రప్రసాద్ నాయక్, అడిషనల్ సీసీపీ గంగాధర్‌తో కలిసి ఆమె ప్రజలను నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా నళిని పద్మావతి మాట్లాడుతూ ప్రజావాణిలో ప్రజల నుండి స్వీకరించిన ఆర్జీలను నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించాలన్నారు. దీర్ఘకాలిక సమస్యలను సంబంధిత విభాగాల అధికారులకు పంపించడంతో పాటు అవి ఎప్పుడిలోగా పరిష్కారం అవుతుందో అర్జిదారుడికి తెలియజేయాలని కోరారు. ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం నేరుగా 64 విన్నపాలు రాగా, టెలిఫోన్ ద్వారా మరో 8 విన్నపాలు వచ్చాయని తెలిపారు. ఫిర్యాదులను సంబంధిత అధికారులకు పంపించి పరిష్కార వివరాలు పంపించాలని అడిషనల్ కమిషనర్ సత్యనారాయణ తెలిపారు. బస్తీ దవాఖానా, ఫుట్ పాత్ ఆక్రమణ, ఇంటి ముందు విగ్రహం ఏర్పాటు, వీధి కుక్కల సమస్యలపై వచ్చిన విన్నపాలను సంబంధిత అధికారులకు సిఫార్సు చేసినట్లు అడిషనల్ కమిషనర్ సత్యనారాయణ తెలిపారు. 6 జోన్లకు సంబంధించి మొత్తం 102 దరఖాస్తులు రాగా, కూకట్ పల్లి జోన్‌లో అత్యధికంగా 73 రాగా, శేరిలింగంపల్లి 15, చార్మినార్ 5, ఎల్ బి నగర్ 3, ఖైరతాబాద్ జూన్ లో 1 మాత్రమే విన్నపాలు వచ్చాయని తెలిపారు. ప్రజావాణిలో సి ఎంహెచ్ఓ డాక్టర్ పద్మజ, హెల్త్ జాయింట్ కమిషనర్ శైలజ, చీఫ్ వెటర్నరీ డాక్టర్ అబ్దుల్ వకీల్, ఎంటమాలజి డాక్టర్ రాంబాబు, ఇంజనీరింగ్ విభాగం డిప్యూటీ సితః కెఎస్ రెడ్డి, ఇరిగేషన్ ఎస్ఈ శంకరయ్య, హౌసింగ్ ఎస్ ఈ విద్యాసాగర్ అడ్మిన్ ఏఎంసి శారద, పర్యవేక్షకులు సురేష్ పాల్గొన్నారు.

భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

ప్రజాపక్షం/షాద్‌నగర్: భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకొని వివిధ అభివృద్ధి పనులకు రూ.190కోట్లు మంజూరు చేయనున్నట్లు తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రాఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వివరించారు. సోమవారం షాద్‌నగర్ మీదుగా జడ్చర్ల వెళ్తున్న ఇద్దరు మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మరోమంత్రి జూపల్లి కృష్ణారావుకు షాద్‌నగర్ బైపాస్ రహదారిపై స్థానిక శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం ఫలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ రూ.190కోట్లతో చటాన్‌పల్లి ఆర్ఓబి బ్రిడ్జి నిర్మాణం పనులు 15రోజుల్లో ప్రారంభించనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వాల హయాంలో బ్రిడ్జి నిర్మాణానికి రూ.90కోట్ల వ్యయం చేశారని, స్థానిక శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ చోరవతో రూ.190కోట్లకు పెంచడం జరిగిందని వివరించారు. వై జంక్షన్ తరహాలో త్వరలోనే పనులు చేసేందుకు చర్యలు ముమ్మరం చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా హైదరాబాద్ నుండి కర్నూల్ వరకు గ్రీన్ ఫీల్డ్ హైవే కోసం రూ.5కోట్ల అంచనాలు రూపొందించబడ్డాయని వివరించారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరుపున కేంద్ర మంత్రి నితీన్ గడ్కరీతో మాట్లాడటం జరిగిందని పేర్కొన్నారు. అందుకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందిస్తూ నిధులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని వివరించినట్లు తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సహకారంతో పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ పథకాలను రూపొందించడం జరుగుతుందని వివరించారు. డిఎస్సీ ఉద్యోగాలను త్వరలోనే ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు, బిఆర్ఎస్ నేతల మాటలు నమ్మితే నిరుద్యోగ విద్యార్థులు నష్టపోయో అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిరుద్యోగులకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ షాద్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారని, ఇందుకు నియోజకవర్గ ప్రజలు రుణపడి ఉంటారని తెలిపారు. సర్వతోముఖాభివృద్ధిగా షాద్‌నగర్‌ను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఇందుకు ప్రజలందరు సహకరించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నేతలు కొంకళ్ల చెన్నయ్య, దంగు శ్రీనివాస్ యాదవ్, బాబర్‌ఖాన్, రఘు, లింగారెడ్డిగూడ అశోక్, ఖదీర్, అందె మోహన్, ముబారక్‌లు ఉన్నారు.

రవాణా సౌకర్యం

మెరుగుపడితేనే అభివృద్ధి

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ప్రజాపక్షం/షాద్‌నగర్: రవాణా సౌకర్యం అభివృద్ధి సాధిస్తేనే ప్రాంతాలు అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించేందుకు అవకాశాలు ఉంటాయని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం జిల్లేడు చౌదరిగూడ మండల పరిధిలోని లాల్‌పహాడ్ వద్ద రూ.14.70కోట్లతో నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు బిటి రోడ్డును కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మెన్ దామోదర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, రాజు, బాబర్‌ఖాన్, సయ్యద్ సాధిక్ పాల్గొన్నారు.

రోగులపట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు

ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల వైద్యులు నిర్లక్ష్యం చేస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హెచ్చరించారు. సోమవారం ఉదయం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో వైద్యశాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మీ, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసులు ఉన్నారు.

రైతుల వలపోతల కంటే.. వడపోతలపైనే ఎక్కువ దృష్టి

ప్రజాపక్షం/హైదరాబాద్: రుణమాఫీ పథకం అమలు అంశంలో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాలను పరిశీలిస్తే రైతుల వలపోతల కంటే వడపోతలపైనే ఎక్కువ దృష్టి పెట్టిందని బిఆర్ఎస్ మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఒక మాట,అధికారంలోకి వచ్చిన తర్వాత మరో మాట అని ఎద్దేవా చేశారు.చెప్పేది ఒకటి, చేసేది ఒకటి అనే పద్ధతి చెయ్యి గుర్తు పార్టీకి అలవాటుగా మారిందని ఆయన సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతుకు రుణభారం తగ్గించే ప్రయత్నం కంటే కూడా ప్రభుత్వ భారం తగ్గించుకునే ప్రయత్నమే ఎక్కువగా కనిపిస్తున్నదని పేర్కొన్నారు. ఆహార భద్రత కార్డు, పిఎం కిసాన్ పథకం ప్రమాణికం అని ప్రకటించడం అంటేనే లక్షలాది రైతుల ఆశలపై నీళ్లు చల్లడమని చెప్పారు.

కాటమయ్య మోకులు మా ప్రభుత్వ హయాంలో తయారైనవే

కోడ్ వల్లే అప్పట్లో ఇవ్వలేక పోయాం : శ్రీనివాస్ గౌడ్

ప్రజాపక్షం / హైదరాబాద్ : కల్లుగీత కార్మికులకు సిఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన కాటమయ్య మోకులు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ హయంలో తయారైనవేనని, ఎన్నికల కోడ్ వల్ల అప్పట్లో తాము ఇవ్వలేక పోయామని మాజీ మంత్రి వి .శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మాజీ ఎమ్మెల్యే బి .భిక్షమయ్య గౌడ్, .కల్లు గీత ఆర్థిక సహకార సంస్థ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్‌లతో కలిసి సోమవారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియా సమావేశం లో మాట్లాడారు. మోకుల తయారీకి 15 కోట్ల రూపాయలు అపుడే మం జూరు చేశామన్నారు. సర్వాయి పాపన్న జయంతి వచ్చే నెలలో రాబోతోందని, ..అయినా ట్యాంక్ బండ్‌పై పాపన్న విగ్రహ ఏర్పాటుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న జయంతి కల్లా విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెడతామన్నారని, .ఆ ఊసే లేదని విమర్శించారు. సర్వాయి పాపన్న తిరిగిన నాలుగు వేల ఎకరాల గుట్టలను పరిరక్షించేందుకు పురావాస్తు శాఖకు అప్పగించాలన్నారు. గీత కార్మికుల కు ఇస్తామన్న మోపెడలు వెంటనే ఇవ్వాలన్నారు.

కెసిఆర్ నాయకత్వంలో పని చేస్తా

ఎంఎల్ఎ కెవి వివేకానంద్

ప్రజాపక్షం / హైదరాబాద్ : బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ నాయకత్వంలోనే తాను పని చేస్తానని కుద్బుల్లాపూర్ ఎంఎల్ఎ కెపి వివేకానంద్ గౌడ్ అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ కె .సంజయ్ ,మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌లతో కలిసి సోమవారం తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. అభివృద్ధి చూసి ఎమ్మెల్యేలు వస్తున్నారని సిఎం అంటున్నారని, కానీ పార్టీ మారిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో అభివృద్ధి జరగడం లేదని అన్నారు. రాష్ట్రంలో అత్యధిక మెజారిటీతో తాను విజయం సాధించానని, ప్రజల విశ్వాసాన్ని వమ్ము చేయనని, ప్రతిపక్ష పాత్ర సమర్థంగా పోషిస్తానని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డికి మంచి అవకాశం వచ్చిందని, ...మంచి ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకోవాలని అన్నారు. హైడ్రా ఆలోచన మాని త్వరలో గడువు ముగియ బోతున్న హైదరాబాద్ శివారు స్థానికసంస్థల ఎన్నికలను సకాలంలో నిర్వహించాలన్నారు. సిఎం రేవంత్ రెడ్డి మాటలకు చేతలకు పొంతన లేదని విమర్శించారు. కడియం శ్రీహరిపై అనర్హత వేటు వేయాలని తాను పిటీషన్ వేశానన్నారు. ఆ .ఎమ్మెల్యేలపై కచ్చితంగా అనర్హత వేటు పడుతుందన్నారు.

నకిలీ ఎలక్ట్రిక్ వైర్ల గౌడామ్‌పై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి

రూ.77 లక్షల సొత్తు స్వాధీనం

ప్రజాపక్షం/హైదరాబాద్: రాష్ట్ర వ్యాప్తంగా నకిలీ ఎలక్ట్రిక్ వైర్లను తయారు చేసి సరఫరా చేస్తున్న గౌడాన్‌పై సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. ఈ సందర్భంగా ఆయా బ్రాండ్ కంపెనీల పేర్లతో ఉన్న రూ.77 లక్షల విలువైన నకిలీ వైర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ డిసిపి వైవిఎస్ సుధీంద్ర కతనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రాజస్థాన్‌కు చెందిన దయారామ్ చౌదరి వ్యాపారం నిమిత్తం ఐదేళ్ల క్రితం హైదరాబాద్‌కు వచ్చాడు. తన సొంత బావ నరేందర్ చౌదరితో కలిసి అఫ్జల్‌గంజ్‌లోని గౌలిగూడ సమీపంలో 'పవన్ ఎంటర్ ప్రైజెస్' పేరుతో ఎలక్ట్రిక్ దుకాణం ఏర్పాటు చేశారు. వచ్చే ఆదాయం సరిపోకపోవడంతో నకిలీలకు తెర లేపాడు. బ్రాండ్ కేబుల్స్‌కు సంబంధించిన ఎలక్ట్రిక్ కేబుల్ హోలోగ్రాములు, సీరియల్ నెంబర్లను, లేబుల్స్‌లను సేకరించారు. ఆ తరువాత ఈ లేబుల్స్‌ను నకిలీ ఎలక్ట్రిక్ కేబుల్స్‌కు అతికించి అక్రమంగా విక్రయిస్తున్నారు. బేగంబజార్ పోలీసు స్టేషన్ పరిధిలో ఈ నకిలీ వైర్ల గౌడాన్‌ను ఏర్పాటు చేశాడు. ఇక్కడి నుంచే రాష్ట్రంలోని పలు జిల్లాలకు నకిలీ ఎలక్ట్రిక్ వైర్లను విక్రయిస్తున్నాడు. విశ్వసనీయ సమాచారం అందుకున్న సెంట్రల్ జోన్ ఇన్‌స్పెక్టర్ ఎన్.రామకృష్ణ, ఎస్ఐ జి.నగేష్‌లు తమ సిబ్బందితో కలిసి సోమవారం ఉదయం నకిలీ వైర్ల గౌడాన్‌పై దాడి చేశారు. ఈ సందర్భంగా రూ.77 లక్షల విలువైన పలు ప్రముఖ కంపెనీలు ఫినోలెక్స్, వి గార్డు, పాలీక్యాబ్ వైర్, యాంకర్ వైర్, గోల్డ్ మెడల్, జిఎం కంపెనీ వైర్ల పేర్లతో ఉన్న నకిలీ వైర్ బిండళ్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు దయారామ్ చౌదరిని పోలీసులు అరెస్టు చేయగా నరేందర్‌చౌదరి పరారీలో ఉన్నాడు. బేగంబజార్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బస్సు ప్రారంభించిన ఎమ్మెల్యే



ప్రజాపక్షం/నర్వ : ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మక్తల్ ఎమ్మెల్యే బస్సును ప్రారంభించారు. సోమవారం మండలంలోని యాంకి గ్రామంలో ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సు ఆత్మకూర్ నుండి అమరచింత, నాగల్ కడుమూర్ ,నాగిరెడ్డిపల్లి యాంకీ నర్వ , పాతర్చేడ్, రాజుపల్లి రాయికోడ్ కు వెళ్లేందుకు పచ్చ జెండా ఊపి ఎమ్మెల్యే ప్రారంభించారు. అలాగే ప్రయాణికుల మేరకు కొద్దిదూరం బస్సు నడిపి ప్రయాణికులు సంతోషపరిచారు. ప్రయాణికులు చదువుకునే విద్యార్థుల కష్టాలు చూసి ఏర్పాటు చేయడం జరిగిందని అనడంతో ఆయా గ్రామ ప్రజలు, విద్యార్థులు సంతోషపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, శ్రీనివాస్ రెడ్డి, పోలీసు చంద్రశేఖర్ రెడ్డి, కృష్ణరెడ్డి మండల అధ్యక్షులు చెన్నయ్య సాగర్, తదితరులు ఉన్నారు.

బాలల హక్కుల పరిరక్షణకు కృషి

ప్రజాపక్షం/వనపర్తి టౌన్ : బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వనపర్తి జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి వై.జానకి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బాలల హక్కులు అనే అంశంపై జరిగిన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బాలలు చెడును దూరం చేసి విజ్ఞానాన్ని పొందే మార్గంలో పయనించాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం బాలలకు ఎన్నో హక్కులు కల్పించిందని, వాటి పరిరక్షణకు కృషి చేద్దామన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగంలో మంచి చెడులు ఉన్నాయని వాటిలో మంచిని మాత్రమే గుర్తించి ముందడుగు వేయాలని సూచించారు. నేటి సమాజంలో విజ్ఞానం చరవాణి రూపంలో అరిచేతిలోకి విజ్ఞానం వచ్చిందని సమాజానికి ఉపయోగపడే అంశాలు మాత్రమే పరిగణలోకి తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎన్. బాలనాగయ్య, సఖి కేంద్రం లీగల్ కౌన్సిల్ , న్యాయవాద సంఘం ఉపాధ్యక్షులు డి. కృష్ణయ్య, న్యాయవాది నరేందర్ బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తారాబాయి, తదితరులు పాల్గొన్నారు.

రూ.56 కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణ పనులు

జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అభివృద్ధి చేస్తారు : మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

బాలానగర్‌లో డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు హాజరైన మంత్రులు

ప్రజాపక్షం/బాలానగర్ : యువకుడు, అభివృద్ధి చేయాలనే మంచి పట్టుదల ఉన్న ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అని ఆయన జడ్చర్ల నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తారని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. సోమవారం ఈ మేరకు సుమారు 56 కోట్ల రూపాయలకు బాలానగర్ నుండి గంగాపూర్ గ్రామం వరకు ఉన్న 28 కిలోమీటర్ల డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు ఆర్‌అండ్‌బి రాష్ట్ర శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మహబూబ్‌నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ, స్థానిక శాసనసభ్యులు జానంపల్లి అనిరుద్ రెడ్డి, మహబూబ్‌నగర్, దేవరకద్ర ఎమ్మెల్యేలు శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్‌లు ముఖ్య అతిథులుగా హాజరై శంకుస్థాపన చేశారు. తాసిల్దార్ కార్యాలయ నిర్వహించి శంకుస్థాపన చేశారు. తాసిల్దార్ కార్యాలయ సమీపంలో ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని పూజా కార్యక్రమాలు నిర్వహించి ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని పూజా కార్యక్రమాలు నిర్వహించి శంకుస్థాపన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వన మహోత్సవంలో భాగంగా ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటి నీరు పోశారు. అంతకుముందు జడ్చర్ల నియోజకవర్గంలోని వివిధ రోడ్ల శంకుస్థాపనలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన మంత్రులకు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో రాయికల్ ప్లాజా దగ్గర ఘన స్వాగతం పలికారు. బాలానగర్ నుండి గంగాపురం వరకు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్‌రెడ్డి సహకారంతో 56 కోట్లతో నూతనంగా వేస్తున్న డబుల్ రోడ్డు శంకుస్థాపన చేయడం పట్ల మండల వాసులు కాంగ్రెస్ నాయకులు, హర్షం వ్యక్తం చేస్తున్నారు.

భూ కబ్జాలపై కఠిన చర్యలు

జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి

ప్రజాపక్షం/బాలానగర్ : భూ కబ్జాలపై, గతంలో అన్యాక్రాంతమైన భూములపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి స్పష్టం చేశారు. సోమవారం ఈ మేరకు ఆమె బాలానగర్ తాసిల్దార్ కార్యాలయంలో మాట్లాడారు. చట్టంలో ఉన్న లొసుగులను ఆసరాగా చేసుకుని కొంతమంది భూ కబ్జాలకు పాల్పడుతున్నారని తెలిపారు. అలాంటివి ఏవైనా విలేకరుల దృష్టికి వస్తే తమ దృష్టికి తేవాలని ఆమె సూచించారు. అలాగే పత్రికలో వచ్చిన కథనాలపై అధికారులు వెను వెంటనే చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులకు సూచించారు. మండలంలో ఏవైనా అవకతవకలు, అలాగే అన్యాక్రాంతమైన భూములు ఉంటే పత్రిక విలేకరులు తమ వార్తల రూపంలో అధికారుల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో నవీన్, తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ లిఖిత రెడ్డి అధికారులు ఉన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో అధిక ఆదాయం

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ప్రజాపక్షం/కల్వకుర్తి : రైతులు తమపొలాలలో ఆయిల్ ఫామ్ పంటను సాగుచేస్తే అధిక ఆదాయం పొందవచ్చని ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి అన్నారు. సోమవారం కల్వకుర్తి మున్సిపాలిటి పరిధిలోని సిలార్‌పల్లిలో వనమహోత్సవం సందర్భంగా మెగా ఆయిల్‌ఫామ్ ప్లాంటేషన్‌లోభాగంగా సత్యనారాయణ వ్యవసాయక్షేత్రంలో ఆయిల్‌ఫామ్ మొక్కలు నాటారు. ఆయిల్‌ఫామ్‌పంట ఒకసారి నాటుకుంటే నాల్గో సంవత్సరంనుండి 30సంవత్సరాలవరకు రైతులకు స్థిరమైన ఆదాయం వస్తుందన్నారు. చీడ, పీడలబెడద తక్కువగా ఉంటుంది. అకాల వర్షాలు వడగండ్లు ఈపంటపై ఎలాంటి ప్రభావంచూపదు. అంతర పంటలతో రైతులు అదనపు ఆదాయాన్ని పొందవచ్చు. ఆయిల్‌ఫామ్‌చట్టం 1993 ప్రకారం ఈ పంటను ఎలాంటి మధ్యవర్తులు లేకుండా ప్రభుత్వం నిర్ణయించిన ధరప్రకారం ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది. ఈపంట ఒక మొక్కపూర్తిధర 193రూపాయలు కాని ప్రభుత్వం కేవలం 20రూపాయలకే రైతులకు సబ్సిడి రూపంలో అందిస్తుంది. డ్రిప్పుకూడా రైతుకు ఎస్సి ఎస్టిరైతులకు వందశాతం సబ్సిడి, సన్నచిన్నకారు రైతులకు 90శాతం సబ్సిడి అదేవిధంగా ఐదు ఎకరాలపై బడిన రైతులకు 80శాతం సబ్సిడి ప్రభుత్వం అందిస్తుంది. ఈవిధంగా డ్రిప్పు, మొక్కలు నాలుగు సంవత్సరాల పంట నిర్వహణకై ఒక ఎకరానికి ప్రభుత్వంనుండి 50వేల198రూపాయలు సబ్సిడిరూపంలో అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మాజీసర్పంచ్ ఆనంద్ కుమార్, జిల్లెల్ల మాజీసర్పంచ్ జిల్లెల్లరాములు, సతీష్‌కుమార్, జిల్లా ఉద్యానపట్టుపరిశ్రమ అధికారి డి.చక్రపాణి, కల్వకుర్తి ఉద్యాన అధికారి ఇమ్రాన, నాగర్‌కర్నూల్ ఉద్యాన అధికారి కె.చంద్రశేఖర్, కొల్లాపూర్ ఉద్యాన అధికారి లక్ష్మణ్, అచ్చంపేట ఉద్యాన అధికారి సౌమ్య, ప్రజాప్రతినిధులు, రైతులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులకు పరిష్కారం చూపాలి

జిల్లా కలెక్టర్ బదావత్‌సంతోష్

ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి : ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కారంచూపాలని జిల్లా కలెక్టర్ బదావత్‌సంతోష్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి సమావేశమందిరంలో అదనపు కలెక్టర్ కె.సీతారామారావుతోకలిసి ఆయన ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి ఆయా శాఖలకు సంబంధించిన ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా వెనువెంటనే పరిష్కరించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ఫిర్యాదులను పరిష్కరించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, పరిష్కారంకాని వాటికి ఉన్నతాధికారులకు సంబంధితవ్యక్తికి సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి 49ఫిర్యాదులు వచ్చినట్లు సంబంధిత అధికారులు తెలిపారు.

చాకలి ఐలమ్మ విగ్రహ ఆహ్వానపత్రిక

ప్రజాపక్షం/వంగూర్: మండలపరిధిలోని పోల్కంపలి గ్రామంలో ఈనెల 28న తెలంగాణవీరనారి చాకలి ఐలమ్మవిగ్రహాప్రతిష్ట ఆహ్వాన కార్యక్రమానికి మండల రజకసంఘం నాయకులు సోమవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేడాక్టర్ వంశీకృష్ణను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానపత్రికను అందజేశారు.

రోడ్లపై వింతచేపలు

ప్రజాపక్షం/పెద్దకొత్తపల్లి : ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు వింతచేపలు రోడ్లపైపాకుతున్న సంఘటన కొల్లాపూర్ నియోజకవర్గం పెంట్లవెల్లి మండలంలో నెలకొంది. పెంట్లవెల్లినుంచి మంచాలకట్టకువెళ్లేదారిలో పాకుతున్న చేపలు కనిపించడంతో ప్రజలు, రైతులు గుంపులుగావచ్చి చూస్తున్నారు. మత్స్యకారులు తెలిపిన వివరాలప్రకారం ఈచేపను గురికచేప అంటారని, 25సెంటిమీటర్ల పొడుగు పెరుగుతుందని చెట్లనుసైతం ఎక్కే స్వభావం ఈచేపకు ఉంటుందని మత్స్యకారులు తెలిపారు.

అంకితభావంతో పనిచేయాలి

ప్రజాపక్షం/వంగూర్ : అంకితభావంతో పనిచేసినప్పుడే మంచిగుర్తింపు వస్తుందని జిహెచ్ఎం సీతారాంరెడ్డి అన్నారు. బదిలీపై మార్చాల ప్రభుత్వ పాఠశాలకు వెళుతున్న ఉపాధ్యాయుడు నర్సింహ్మకు సోమవారం పోల్కంపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులు ఆయనకు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా జిహెచ్ఎం సీతారాంరెడ్డి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా విద్యార్థులకు విద్యాబోధనతోపాటు పాఠశాల అభివృద్ధికి నిరంతరం కృషిచేశారన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండల కార్యదర్శి జంగయ్య, పాఠశాల ఉపాధ్యాయులు పరుషరాములు, తదితరులు స్తులు పాల్గొన్నారు.

మధుయాష్కిగౌడ్‌ను కలిసిన మాజీ ఎంపిపి

ప్రజాపక్షం/పెద్దకొత్తపల్లి : టిపిసిసిస్టార్ క్యాంపెయిన్ చైర్మన్, మాజీ పార్లమెంట్‌సభ్యులు మధుయాష్కిగౌడ్‌ను తననివాసంలో మంత్రి జూపల్లికృష్ణారావు ప్రధాన అనుచరులు రాజా,పెద్దకొత్తపల్లి మాజీ ఎంపిపి సూర్యప్రతాప్‌గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ ఎంపిపివెంట కాంగ్రెస్‌పార్టీ నాయకులు వంగరాజశేఖర్‌గౌడ్, గడ్డిగోపుల నాగేంద్రం, కోటి, పవన్‌కుమార్‌గౌడ్ ఉన్నారు.

విద్యుత్ సరఫరా సమస్యలపై అన్నదాతల ఆందోళన

ప్రజాపక్షం/పెబ్బేరు : పెబ్బేరు మండల పరిధిలోని గుమ్మడంలోని 33/11 కెవి సబ్‌స్టేషన్ పరిధిలో చీటికి మాటికి విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నారని రైతు సంఘం అధ్యక్షులు కావలి కురుమన్న అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాపర్ల గ్రామానికి వెళ్లే ఫీడర్ లైన్‌లో నిరంతరం సమస్యలు ఉత్పన్నమై సరఫరా, అంతరాయం కలుగుతుందని దీని వల్ల రైతులు , గృహ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గుమ్మడం గ్రామానికి చెందిన రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు పెద్ద ఎత్తున పెబ్బేరు తరలివెళ్లి సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్ కార్యాలయంలో వినతి పత్రం ఇచ్చి సమస్యలను త్వరగా పరిష్కరించి నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరా చేయాలన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిఫ్ నిధులు విడుదల చేయాలి

ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి : రాష్ట్రంలో ఉన్న పెండింగ్ స్కాలర్‌షిప్స్, ఫీజురీయింబర్స్‌మెంట్ నిధులు విడుదలచేయాలని ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో తలపెట్టిన చలో సెక్రటేరియట్ ముట్టడిలో విద్యార్థిసంఘం నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. ఈసందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శి ప్రేమ్‌కుమార్, ఉపాధ్యక్షులు నరేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్ బకాయిలు విడుదలకాకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గత మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయని కాంగ్రెస్‌ప్రభుత్వం ఇప్పటివరకు నిధులు విడుదల చేయలేదన్నారు. రాష్ట్రంలో ఫీజురీయింబర్స్‌మెంట్‌కింద దాదాపు రూ.8000కోట్లు బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని 2021నుంచి 2024 విద్యా సంవత్సరాలకు సంబంధించిన ఫీజుబకాయిలు గత ప్రభుత్వం సకాలంలో చెల్లించకపోవడంతో బకాయిలు పేరుకుపోయాయని అన్నారు. విద్యాసంవత్సరం పూర్తయిన విద్యార్థులు ధృవపత్రాలకోసం కళాశాలలకు వెళితే యాజమాన్యాలు ఫీజులుచెల్లిస్తేనే ధృవపత్రాలు ఇస్తామంటూ చెబుతున్నారన్నారు. తల్లిదండ్రులు అప్పులుచేసి మరీ ఫీజులుకట్టే పరిస్థితి ఉన్నదన్నారు. ఇప్పటికైనా రాష్ట్రప్రభుత్వం వెంటనే స్కాలర్‌షిప్స్, ఫీజురీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆఫీస్‌బేరర్లు ఇటిక్యాల రామకృష్ణ, గ్యారనరేష్, రఘురామ్, నాగజ్యోతి, ప్రవీణ్, రాజు, రాష్ట్రనాయకులు చైతన్యయాదవ్, శివ, మచ్చరమేష్, రామరపువెంకటేష్, అన్వర్, వంశీ, లక్ష్మణ్, సంతోష్, మురళి, అంజి, హరీష్, నరేష్, శరత్, పార్థసారథి, జోసెఫ్, ప్రీతమ్, తదితరులు పాల్గొన్నారు.

బ్యాచ్‌పాన్ పాఠశాలపై చర్యలు

ప్రజాపక్షం/కల్వకుర్తి : పట్టణంలో అనుమతిలేకుండా నడిపిస్తున్న బ్యాచ్‌పాన్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని సోమవారం పిడిఎస్‌యు,ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పాఠశాలముందు ధర్నా చేశారు. ఈసందర్భంగా పిడిఎస్‌యు రాష్ట్రనాయకులు సంతోష్, ఎస్ఎఫ్ఐ కల్వకుర్తి ఇంచార్జీ లక్కతిలు మాట్లాడుతూ సిబిఎస్ఇ అనుమతిలేకున్నా సిబిఎస్ఇ సిలబస్ అనిప్రచారం చేసుకొని బోర్డులుపెట్టుకొని వేలరూపాయల ఫీజులు వసూలుచేస్తున్నారన్నారు. ఢిల్లీపబ్లిక్ స్కూల్‌పేరుమీద అనుమతిలేకుండా బ్యాచ్‌పాన్ స్కూల్‌అని బోర్డు పెట్టుకున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాఠశాల స్కూల్‌బోర్డు తీయించాలని, అదేవిధంగా విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో అర్జున్, నితిన్, పవన్ పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు తగదు

ప్రజాపక్షం / వీపనగండ్ల : నిరుద్యోగ సమస్యను పరిష్కారం చేయకుండా ఆందోళన చేస్తున్న నిరుద్యోగులపై అక్రమ కేసులు బనాయించి అరెస్టులు చేయడం తగదని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి మధుగని రామకృష్ణ, బీజేవైఎం జిల్లా కార్యదర్శి మహేష్ యాదవ్ అన్నారు. నిరుద్యోగులు సచివాలయం ముట్టడి పిలుపులో భాగంగా గ్రామాల్లోని నిరుద్యోగులను పలువురిని పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగ సమస్యను పరిష్కారం చేయకుండా ఆందోళన చేస్తున్న నిరుద్యోగులపై అక్రమ కేసులు బనాయించి అరెస్టులు చేయడం తగదన్నారు. వెంటనే నిరుద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు దామోదర్ , శేఖర్ , ఆశోక్ , రాకేష్ , నిరుద్యోగులు, సహదేవుడు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

20 రోజులుగా భగీరథ నీళ్లు లేక ఇక్కట్లు

ప్రజాపక్షం / వీపనగండ్ల : గ్రామంలోని 400 ఇండ్లకు పైగా 20 రోజులుగా మిషన్ భగీరథ నీళ్లు రాక ఇబ్బందులు పడుతున్న అధికారులు పట్టించుకోవడం లలేదని కాల్వరాల గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రమేష్ గౌడ్ , అఖిల్‌లు అన్నారు. గ్రామంలో మంచినీటి కోసం పడుతున్న ఇబ్బందుల విషయాన్ని పలుమార్లు గ్రామ ప్రత్యేకాధికారికి, పంచాయతీ కార్యదర్శి తెలిపిన ఏ మాత్రం పట్టించుకోవటం లేదని వాపోయారు. మహమ్మదాపురం ట్యాంక్ నుండి గ్రామానికి పైపులైన్ ద్వారా నీటి సరఫరా కావాల్సి ఉండగా గ్రామంలోని సగభాగం నీటి సరఫరా అవుతుండగా మరికొంత భాగం పైపులైన్ బాగు లేకపోవడంతో సుమారు 400 ఇండ్ల వరకు 20 రోజులుగా నీటి సరఫరా కాకపోవడంతో ప్రజలు వ్యవసాయ బావులను ఆశ్రయించి నీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, పైప్లైన్ బాగు చేయించి నీటి సరఫరా చేయాలని గ్రామ ప్రత్యేక అధికారికి పంచాయతీ కార్యదర్శికి పలుమార్లు మొరపెట్టుకున్న స్పందించడం లేదని తెలిపారు. మిషన్ భగీరథ నీళ్ల కోసం పడుతున్న ఇబ్బందుల గురించి మిషన్ భగీరథ ఈఈ మెగారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఆయన సోమవారం గ్రామంలో పర్యటించి ఈ సమస్యను నాలుగు రోజుల్లో పరిష్కరిస్తామని హామీనిచ్చినట్లు రమేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ ఉదయ్ కుమార్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డే నర్సింహ, మూగి వెంకటయ్య, ఎల్లస్వామి ఉన్నారు.

గ

ప్రజాపక్షం
మహానగరి
మేడ్చల్ మల్కాజ్‌గిరి — వికారాబాద్
హైదరాబాద్ | మంగళవారం | 16 జులై, 2024

విద్యార్థులకు సర్టిఫికెట్‌ల వితరణ

ప్రజాపక్షం/కొడంగల్ : కంప్యూటర్ శిక్షణ పొంది పరీక్షలో ఉత్తిర్ణులైన విద్యార్థులకు సోమవారం కొడంగల్ పట్టణంలో ఏఎస్ కంప్యూటర్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ పద్మనాభరెడ్డి సమక్షంలో టిపిసిసి సభ్యులు మహ్మద్ యూసుఫ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ చేతుల మీదుగా విద్యార్థులకు సర్టిఫికెట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మిషన్ కింద వేసవి కాలంలో శిక్షణ పోందిన 150 విద్యార్థులకు పరీక్షలు నిర్వహించగా అందులో 103 విద్యార్థులు ఉత్తీర్ణులైయ్యారని తెలిపారు. నేటి కాలంలో విద్యతో పాటు కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో అవసరమని అన్నారు. అనంతరం విద్యార్థులకు వివిధ కోర్సులకు సంబందించిన సర్టిఫికెట్ లను అందజేశారు. కార్యక్రమంలో ల్యాబ్‌స్టెంట్ రాణి, ముస్తాన్‌ల తదితరులు పాల్గొన్నారు.

మగురమ్మల దేవాలయ నూతన కమిటీ

ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి: గోకుల్‌నగర్ మాతా జగజ్జననీ మగురమ్మల దేవాలయ నూతన కమిటీని సోమవారం ఎన్నికున్నారు. అధ్యక్షుడుగా కంకణా ల రాజు, ప్రధాన కార్యదర్శిగా కృష్ణారెడ్డి, కోశాధికారిగా విఎస్ఎన్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా అసిరెడ్డి వెంకటరెడ్డి, మారా భిక్షూపతి, సహాయ కార్యదర్శులు ఎన్నికయ్యారు. సోమవారం గోకుల్‌నగర్ సంక్షేమ సంఘ అధ్యక్షుడు, కోశాధికారి శ్రీరంగల సమక్షంలో నూతన కమిటీ సభ్యులు ఆలయంలో ప్రమాణ స్వీకారం చేసారు.

డబుల్ బెడ్ రూమ్‌లను కేటాయించాలి

ప్రజాపక్షం/నాగారం : నాగారం, రాంపల్లికి చెందిన వారికి 10 శాతం డబుల్ బెడ్ ఇళ్లను కేటాయించాలని జిల్లా కలెక్టర్‌కు మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి సర్వే నంబర్‌లో 258లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్‌లను నాగారం, రాంపల్లికి చెందిన నిరుపేద స్థానికులకు కేటాయించాలని వినతి పత్రంలో కోరారు. ఈ విషయంపై స్థాని కులు హైకోర్టు ఆశ్రాయించగా 10 శాతం కేటాయించాలని ఉత్తర్వులు జారీ చేశారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కిషోర్,వేణు,అక్కాల సురేష్, సతీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఐలా కమిషనర్‌కు అభినందనలు

ప్రజాపక్షం/చర్లపల్లి : చర్లపల్లి ఐలా(ఇండస్ట్రీయల్ ఏరియా లోకల్ అథారిటీ)కి కమిషనర్‌గా నూతనంగా పదవీ బాధ్యత్యలు చేపట్టిన అత్తి ప్రభాకర్‌ను ఐలా చైర్మన్ జక్కా రోషిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలు వాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. ఐలా అభివృద్ధి గూర్చి చైర్మన్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రభాకర్ చర్లపల్లి, ఉప్పల్, నాచారం, మల్లాపూర్, మౌలాలీ, పోచారం, కుషాయిగూడలకు కమిషనర్‌గా వ్యవహరించానున్నారు.ఈ కార్యక్రమంలో సిన్మాయాస్ వైస్‌చైర్మన్ పిఎస్ఎస్‌ప్రసాద్, జాయింట్ సెక్రెటరీ హనుమాన్‌ప్రసాద్ పాల్గొన్నారు.

ఫిర్యాదులకు సత్వర పరిష్కారం

ప్రజాపక్షం/వికారాబాద్‌ప్రతినిధి : ప్రజావాణికి వాచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సోమవారం వికారాబాద్ కలెక్టర్ కార్యా లయలంలో ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులలో విద్యావైద్యం, బిసి, గిరిజన, సంక్షేమం, విద్యుత్, పంచాయతీ పింఛన్లు, మున్సిపలిటీ, ధరణి ,భూసర్వే తదితరల అంశాలకు సంబంధించి 84 ఫిర్యాదులు వచ్చాయని ,అ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్ ,లింగ్యానాయక్ , ట్రిని కలెక్టర్ ఉమా హరతి ,డిఆర్‌డిఓ వాసు చంద్ర తధితరులు పాల్గొన్నారు.

మంచినీటి పైపులైన్ వేయాలని వినతి

సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్

ప్రజాపక్షం/జగద్గిరిగుట్ట : జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మక్దుం నగర్ పొలాలబస్తీలో కొన్ని వీధులలో మంచినీటి పైపులైన్ వేయలేదని పలువురు స్థానికులు తెలిపారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ మాట్లాడుతూ కాలనీవాసులు ప్రధాన రహదారిపై ఉన్న పైపులైన్ నుంచి కనెక్షన్ తీసుకోవడం వల్ల నీళ్లు ఎక్కువగా రావట్లేదని దానివల్ల కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారని, వెంటనే గల్లీలలో మంచినీటి పైప్ లైన్ వేయాలని సోమవారం ప్రజావాణిలో వాటర్ వర్క్స్ మేనేజర్ ఝాన్సీకి వినతిపత్రం అం దజేశారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్, సీపీఐ కార్యవర్గ సభ్యులు శ్రీని వాస్, కృష్ణ, సిపిఐ నాయకులు ఇమామ్, ప్రభాకర్, శంకర్, అశోక్, వీరారెడ్డి పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాపక్షం/దమ్మాయిగూడ : ఉపాధ్యాయ వృత్తి సమాజంలో ఎంతో గౌరవ ప్రదమైనదని అలాగే ఉద్యోగ రీత్యా విరమణ బదిలీలు సహజమని కౌన్సిలర్ కొత్త సురేఖభాస్కర్‌గౌడ్ అన్నారు. దమ్మాయిగూడ మున్సి పాలిటీ పరిధిలోని బండ్లగూడ పాఠశాలలో బదిలీ అయిన ఉపాధ్యాయులకు కౌన్సిలర్ కౌన్సిలర్, ప్రధానో పాధ్యాయులు సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయును శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అశోక్, సత్యనారాయణ, శివ, నాయకులు భాస్కర్ గౌడ్, మడ్డి పాండుగౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కొడంగల్‌లో : బదిలిపై వెళ్తున్న ఉపాధ్యాయురాలికి గ్రామ యువకులు ఘన సన్మానం చేసి వీడ్కోలు పలికారు. కొడంగల్ మున్సిపల్ పరిధిలోని కొండరెడ్డిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఎన్నో ఎళ్లుగా పాఠాలు బోదిస్తున్న పూర్ణిమ ఇటీవలే బదిలిపై ఇతర పాఠశాలకు వెళ్లడంతో సోమవారం ఆ గ్రామ యువ కులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతు విద్యార్థులకు విద్యాబోదనలతో పాటు సంస్కారం, సమయపాలన, క్రమశిక్షణ నేర్పించిన ఉపాధ్యాయురాలికి ఏళ్లవేళల రుణపడి ఉంటామన్నారు. గురుకుల ఎంట్రెన్స్, పరీక్షలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని దాదాపు పదుల సంఖ్యలో విద్యార్థులను గురుకుల పాఠశాలకు పంపడంలో మేడం కృషి ఎంతో ఉందని వారు పాఠశాలకు చేసిన సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో గ్రామస్థులు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

సురక్షిత డ్రైవింగ్‌తో ప్రమాదాలకుచెక్

ప్రజాపక్షం/శామీర్‌పేట: వాహనాలను వేగంగా నడపకుండా సురక్షితమైన డ్రైవింగ్ చేసినప్పుడే ప్రమాదాలను నివారించవచ్చునని శామీర్‌పేట ఎస్ఐ మునిందర్ అన్నారు. సోమవారం మూడుచింతలపల్లి మండలం ఉద్దెమర్రిలో వాహనాలను ఆపి తనిఖీ చేశారు. ఆయన మాట్లా డుతూ ప్రతి వాహనాదారుడు తమ వాహనానికి సంబందించిన పత్రాలను అందుబా టులో పెట్టుకోవాలన్నారు. ఆర్‌సి, ఇన్సూరెన్స్, పోల్యూషన్, డ్రైవింగ్ లైసన్‌లను తప్పక కలిగి ఉండాలన్నారు. ట్రాఫిక్ రూల్స్‌ను ప్రతి ఒక్కరు తప్పకుండా పాటించాలన్నారు. చలాన్లు పెండింగ్‌లో ఉన్నవారు వెంటనే చెల్లించాలని సూచించారు. ఎఎస్ఐ అమృత, సిబ్బంది లావణ్య, రాజు పాల్గొన్నారు.

'డబుల్‌బెడ్'లు కేటాయించకుండా గుడిసెలు ఖాళీ చేయించారు

నిరుపేదలకు మంజూరు చేయాలని ప్రజావాణిలో వినతి

ప్రజాపక్షం/మేడ్చల్‌ప్రతినిధి: డబుల్ బెడ్ రూంల నిర్మాణం పూర్తి కాగానే తిరిగి ఇళ్లను కేటాయిస్తామని నమ్మించి ఇళ్లను ఖాళీ చేయించి ఇప్పటి వరకు ఇళ్లను మాత్రం మంజూరు చేయలేదని, ఇప్పటికైనా తమకు ఇళ్లను కేటాయించాలని ప్రజావాణిలో రాంపల్లి గ్రామ బాధితుల పక్షాన నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి సోమవారం వినతిపత్రం సమర్పించారు. చైర్మన్ తెలిపిన వివరాల ప్రకారవ దీనికి సంబంధించిన నాగారం మున్సిపాలిటీ రాంపల్లి గ్రామం పరిధిలోని సర్వే నంబరు 258 ప్రాంతంలో ఉన్న 52 ఎకరాల స్థలంలో చాకలి, మంగళి, కుమ్మరి, వడ్డెర,మాల, మాదిగ, వడ్రంగి మొదలైన కులవృత్తులతో జీవనం సాగిం చే నిరుపేదలు తమ కుటుంబాలతో అనేక సంవత్సరాలుగా గుడిసెలు వేసుకొని జీవనం గడుపుతున్నారు. 2017లో అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ స్థలంలో డబుల్ బెడ్ రూంలు నిర్మిస్తామని, నిర్మాణాలు పూర్తి కాగానే ఇక్కడ ఉన్న వారందరికి తిరిగి ఇళ్లు కేటాయిస్తామని, స్థానికులకు 10 శాతం ఇస్తామని అధికారులు నమ్మించి నిరుపేదలు ఉంటున్న గుడిసెలను బలవంతంగా ఖాళీ చేయించారన్నారు. కాగా ఈ డబుల్ బెడ్‌రూంల నిర్మాణాలు పూర్తి కాగానే ఈ స్థలంలో గుడిసెలు ఖాళీ చేయించిన పేద కుటుంబీకులకు ఇళ్లను మంజూరు చేయకుండా స్థానికేతరులకు మంజూరు చేసారని, ఇప్పటికైనా అధికారులు ఈ విషయంలో ఇళ్ల స్థలాలను డబుల్‌బెడ్ రూంల నిర్మాణానికి ఇచ్చిన పేద కుటుంబీకులకు డబుల్ బెడ్‌రూంలను మంజూరు చేయాలని చైర్మన్ చంద్రారెడ్డి కలెక్టర్‌ను కోరారు. ఈ విషయంలో ఇప్పటికే హైకోర్టులో పిటిషన్ సైతం దాఖలు చేసామని ఆయన తెలిపారు.

అమ్మమాట–అంగన్‌వాడీ బాట

కౌన్సిలర్ పీసరి బాలమణి కృష్ణారెడ్డి

ప్రజాపక్షం/దుండిగల్ : దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ అంగన్వాడీ కేంద్రంలో మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వ హించారు. అనంతరం కౌన్సిలర్ మాట్లాడుతూ కార్యక్రమ ఉద్దేశం నేడు స్థానికంగా ప్రైవేట్‌గా ప్లే స్కూల్ ఏర్పాటు చేసి అధిక ఫీజులు వాసులు చేసి పట్టి పీడిస్తున్న కమర్షియల్ విద్యా వ్యవస్థ బారిన పడకుండా ప్రభుత్వం నిర్వహిస్తున్న అంగన్వాడీ సెంటర్లకు (బాల్ బడి) పిల్లల్ని పంపించడం వల్ల నైపుణ్యం గల టీచర్లు, పౌష్టికాహారం అందుతుందన్నారు. అదే విధంగా మహిళలు (గర్భిణీ)లు, బాలింతలు) బాలబాలికలు తీసుకోవడం వలన ఆరోగ్య భారత్ నిర్మాణంలో భాగస్వాములు కావాలన్నారు.నూతనంగా చేరిన పిల్లలకు అన్నప్రాసన అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కృష్ణారెడ్డి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ప్రభావతి, శ్రీధర్ అంగన్‌వాడీ సూపర్‌వైజర్, కే.రేణుక టీచర్స్ కే.సరిత, డి.లలితబాయి పాల్గొన్నారు.

శామీర్‌పేటలో: అమ్మమాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని శామీర్‌పేట ఎంపిడిఓ మమత బాయి అన్నారు. సోమవారం శామీర్ పేట మండల కేంద్రంలో అంగన్‌వాడి చిన్నారులతో అమ్మ మాట.. అంగన్‌వాడి బాట నిర్వహించారు. ఎంపిడివో మమతబాయి మాట్లాడుతూ 3 సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్‌వాడిలో చేర్పించాలన్నారు. 5 సంవత్సరాలు నిండిన పిల్లలు బడిబట ఉండకుండా బడిలో విద్యనభ్యసించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో శామీర్‌పేట పంచాయతి కార్యదర్శి మౌనిక, ఐసిడిఎస్ సూపర్ వైజర్ పద్మ, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడి టీచర్స్ నిర్మల, రమాదేవి, శకుంతల, పప్పి, భవాణి, తదితరులు పాల్గొన్నారు.

కిరణ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో కీచక డాన్స్ మాస్టర్

ఒకటవ తరగతి విద్యార్థినితో అసభ్య ప్రవర్తన
పోలీసుల అదుపులో నిందితుడు

పజాపక్షం/బోడుప్పల్ : మేడ్చల్ జిల్లా బోడుప్పల్ కార్పొరేషన్‌లో దారుణం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే, బోడుప్పల్ కిరణ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో కిచక డాన్స్ మాస్టర్ వెకిలి చేష్టలు బయటపడ్డాయి. అదే స్కూల్‌లో చదువుతున్న ఒకటవ తరగతి విద్యార్థినితో అసభ్యంగా ప్రవర్తించినట్లు తెలిసింది. ఇలా జరిగిన వెంటనే ఆ విద్యార్థి ఇంటికి వెళ్లి వారి తల్లిదండ్రులకు తెలిపింది. పాఠశాలకు రెండు రోజులు సెలవులు రావడంతో సోమవారం తల్లిదండ్రులు పాఠశాలకు చేరుకుని డాన్స్ మాస్టర్‌కు దేహశుద్ధి చేశారు. వేరే వ్యక్తుల సమాచారం మేరకు పోలీసులకు డాన్స్ మాస్టర్‌ను, పాఠశాల ప్రిన్సిపాల్‌ను అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు. ఎన్ని చట్టాలు తీసుకువచ్చిన చిన్నారులపై దాడులు ఆగడంలేదని పలువురు తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. నిందితున్ని కఠినంగా శిక్షించాలని పలువురు కోరుతున్నారు. ఈ విషయమై కొందరూ ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకున్నట్లు విస్వశనీయ సమాచారం. పోలీసులు కేసు నమోదు చేస్తారో...లేదో వేచి చూడాలి మరి.

కొత్త చట్టాలపై అవగాహన అవసరం

పేట్‌బషీరాబాద్ ఎసిపి రాములు

ప్రజాపక్షం/శామీర్‌పేట: కేంద్ర ప్రభుత్వం రూపొందించిన కొత్త నేర చట్టాలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని పేట్‌బషీరాబాద్ ఎసిపి రాములు అన్నారు. సోమవారం శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో కొత్త నేర న్యాయ చట్టాలపై ప్రజలకు, యువకులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసిపి రాములు మాట్లాడుతూ నేర న్యాయ వ్యవస్థలో కేంద్ర ప్రభుత్వం నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టిందన్నారు. జూలై 1 నుంచి మూడు కొత్త నేర చట్టాలు అమల్లోకి వచ్చాయని పేర్కొన్నారు. ఎక్కడి నుంచైనా ఎఫ్ఐఆర్ నమోదు చేసే అవకాశం ఉందన్నారు. పోలీస్‌స్టేషన్‌కు వెళ్లకుండానే ఆన్‌లైన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేసుకోవ చ్చాన్నా రు.పిల్లల్ని అమ్మడం, కొనడం, ఘోరమైన నేరంగా పరిగణించారని చెప్పారు. సామూహిక అత్యాచారానికి మరణశిక్ష లేదా జీవితఖైదు విధించే దిశగా చట్టంలో మార్పులు చేశారన్నారు. నూతన చట్టాలలో సెక్షన్‌లను ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్, ఎస్ఐలు మునిందర్, అనిత, హారిక, పరుషరామ్, హెడ్‌కానిస్టేబుల్స్, సిబ్బంది పాల్గొన్నారు.

చిలక వాగు నాలపై అభ్యంతరం లేదు

ఎంఐఎం పార్టీ నేత ఆది శహరి

ప్రజాపక్షం/తాండూరు : చిలక వా గు నాలపై తాను ఏలాంటి కబ్జాలకు పాల్పడలేదని, అయిన నాలా ని ర్మాణం తాను పూర్తి స్థాయి సహకా రం అందజేస్తానని తాండూరు ఎంఐ ఎం పార్టీనేత ఆది శహరీ పేర్కొ న్నారు. చిలకవాగు నాలపై తనకు ఏలాంటి అభ్యంతఱం లేదని, తాను ఎక్కడ కూడా కబ్జాకు పాల్పడ లేదని, బయట వచ్చే పూకార్లను ఆయన కొట్టి పారేశారు. చిలక వాగు నాలలో తన సొంత స్థలం పోయిన కూడా సహకరించడానికి సిద్ధంగా ఉన్నాని తెలిపారు.పట్టణంలోని కొన్ని ప్రాంతాలు వరదలు వచ్చినపప్పుడుల్లా ముంపుకు గురవుతు న్నాయని తమ దృష్టికి రావడం జరిగిందని పేర్కొన్నారు. గతంలో రెవెన్యూ ధికారులు అనేక మార్లు చిలక వాగుపై సర్వేలు చేశారని, సర్వేనంబర్ 52లో తాము ఎలాంటి స్థలం కబ్జాకు గురికాలేదని తెలిపారు.తమ వద్ద అందుకు సంబంధించిన అధారాలు ఉన్నాయన్నారు. గతంలో నాలా ఉన్న ఆదారంగా నాలాతీస్తే దానికితాను పూర్తి స్థాయిలో మద్దతు ఇస్తానని పేర్కొన్నారు.

బోడుప్పల్ నగర మేయర్‌గా అజయ్

డిప్యూటీ మేయర్‌గా కొత్త స్రవంతి కిషోర్ గౌడ్

ప్రమాణస్వీకారం చేయించిన కీసర ఆర్‌డిఓ

ప్రజాపక్షం/బోడుప్పల్ : మేడ్చల్ జిల్లా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మేయర్ ఎన్నిక నిర్వ హించారు. ఈ ఎన్నికలో 26 మంది కార్పొరేటర్లు పాల్గొనగా 6వ డివిజన్ కార్పొరేటర్ తోట కూర అజయ్ యాదవ్‌ను బోడుప్పల్ మేయర్‌గా, డిప్యూటీ మేయర్ 4వ డివిజన్ కార్పొరేటర్ కొత్త స్రవంత్రి కిషోర్‌గౌడ్‌ను ఎన్నుకున్నారు. అనంతరం ఆర్డిఓ వెంకట ఉపేందర్ రెడ్డి సమక్షంలో నూతన మేయర్, cr మేయర్ లుగా ప్రమా ణస్వీకారం చేశారు. కార్పొరేషన్ కార్యాలయం నుంచి మేయర్, డిప్యూటీ మేయర్లు ర్యాలీగా బయ లుదేరి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బాణాసంచా పేల్చి మిఠాయిలు తిని సంబరాలు చేసుకున్నారు. అనంతరం మేయర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ.. తన మొదటి సంతకం బోడుప్పల్ లో తైబజార్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. బోడుప్పల్‌లో పెండింగ్ లో ఉన్న ఎన్నో అభివృద్ధి పనులు పూర్తి చేస్తానని మేయర్ హామీ ఇచ్చారు. బోడుప్పల్ కాంగ్రెస్ ఆధ్యక్షుడు, కార్పొరేటర్ పోగుల నర్సింహారెడ్డికి, కార్పొరేటర్లకు ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్ యాద వ్, మాజీ ఎమ్మెల్యేలు మలిపెద్ది సుదీర్ రెడ్డి, మైనంపల్లి హనుమంతు రావు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

షాదీఖాన నిర్మాణాన్ని చేపట్టాలి

ఎంఐఎం ఆధ్వర్యంలో ధర్నా



ప్రజాపక్షం/కొడంగల్ : కొడంగల్ పట్టణంలోని శిథిల్యావస్థకు చేరిన షాదిఖానాను నిర్మించాలని సోమవారం ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నియో జకవర్గ ఇన్‌చార్జి ఎస్‌బి గుల్షన్ మాట్లాడుతు తాండూర్‌లో రోడ్‌లో ఉన్న శిథిలావస్థకు చేరిన ఉర్దూఘార్ (షాదిఖానా)ను తోలగించి నూతనంగా నిర్మించాలని డిమాండ్ చేస్తూ గత ప్రభుత్వ హాయంలో వినతి పత్రాలు ఇచ్చిన హామీలు ఇవ్వడమే తప్ప ఎలాంటి పనులకు నోచుకోవడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇక్కడి ఎంఎల్ఏగా ఉన్న రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం సంతోషకరమని కాని కొడంగల్ అభివృద్ధికి వేల కోట్లు మంజురు చేశారని కాని అందులో నియోజకవర్గ కేంద్రంలోని ముస్లీంకు సంబందించిన షాదిఖానా నిర్మాణానికి నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటని ఆరోపించారు. అధికారికి పలుమార్లు విన్నవించిన కూడా నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. తాండూర్ ప్రదాన రహదారిపై బైఠాయించి సిఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ దాదాపు గంట పాటు ధర్నా రాస్తారోకో చేయడంతో భారీగా ట్రాఫీక్‌కు అంతరాయం కలిగింది. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని ఆందోళన కారులను సముదాయించి ట్రాఫీక్ క్లియర్ చేశారు. అక్కడి నుంచి కడ కార్యాలయానికి నినాదాలతో వెళ్లి పలు డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని కడ ఇన్‌చార్జి వెంకట్‌రెడ్డికి అందజేశారు. దీనిపై స్పందించిన వెంకట్‌రెడ్డి షాదిఖానాను పరిశీలించి సిఎంతో చర్చించి నిర్మాణానికి నిధులు కేటాయించేందుకుత కృషి చేస్తామని హామి ఇచ్చారు. కార్యక్రమంలో ఎండీ సర్తాజ్, హూసేన్, షేక్ రోమాన్, ఎండీ మూర్తాజా, ఎండీ అజార్, ఎండీ అబీద్, షేక్ అహ్మద్‌లతో పాటు నాయకులున్నారు.

నల్ల బ్యాడ్జిలతో పెన్షన్‌దారుల నిరసనలు

ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి: పెన్షన్‌దారులు గత ప్రభుత్వంతో పాటు ప్రస్తుత ప్రభుత్వాధినేతలకు వినతిపత్రాలిచ్చినా ఫలితం లేక పోవటంతో సోమవారం తెలంగాణా ప్రభుత్వ పెన్షన్‌దారులు మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జిలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా 33 సంఘాలతో తెలంగాణా ప్రభుత్వ పెన్షన్ దారుల జాయింట్ యాక్షన్ కమిటీ తమ దీర్ఘకాలిక అపరిష్కృత సమస్యలను రాష్ట్రంలో నూతన ప్రభుత్వ దృష్టికి తీసకొని వచ్చి నెలలు గడుస్తున్నా ఏ మాత్రం పట్టించు కోవటం లేదని వారు వాపోయారు. సమస్యల పరిష్కారానికి గాను తాము ఉద్యమ బాట కొనసాగించటం తప్ప మరో మార్గం లేదన్న భావంతో నల్ల బ్యాడ్జిలతో నిరసనలు చేసామని, ఈ నెల 30న ఉదయం 11 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఇందిరాపార్కు ధర్నా చౌక్ వద్ద, మౌన దీక్ష చేస్తామని వారు తెలిపారు.

సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాపక్షం/దుండిగల్ : దుందిగల్ మునిసిపాలిటీ పరిధి డిపోచంపల్లి 6వ వార్డులోని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సహాయ సహకారంతో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను కౌన్సిలర్ బొంగునూరి రమాదేవితో కలిసి ప్రారంభిం చిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ అనంతరం వారు వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధికి ఎల్లవేలలా కృషి చేస్తామన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా పనిచేస్తామన్నారు. వర్షాకాలం నేపథ్యంలో నిర్మాణ పనుల్లో జాప్యం లేకుండా పూర్తి చేయాలని నాణ్యతలో రాజీ పడొద్దు అని వీలైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్ ను సూచించారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న డి.పోచంపల్లి బీఆర్ఎస్ నాయకులు వేణు గౌడ్ మాతృమూర్తిని వారి నివాసమునకు వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య, యోగాక్షేమ విషయాలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మహేందర్ యాదవ్, సాయి యాదవ్, మాజీ సర్పంచ్ తలారి యాదగిరి, మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ కొల్తూర్ మల్లేష్ ముదిరాజ్, పాక్స్ డైరెక్టర్ వెంకటేష్ యాదవ్, నాయకులు వెను గౌడ్, దుందిగల్ మున్సిపల్‌యూత్‌వైస్ ప్రెసిడెంట్ కొక్కండ శ్రీధర్, రాజు, గణేష్, మహేష్, మల్లేష్, క్రిష్ణ, శివ, సందీప్ యాదవ్; కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

దశదిన కార్యక్రమంలో పాల్గొన్న శంభీపూర్ క్రిష్ణ

గాగిల్లాపూర్ మాజీ సర్పంచ్ క్రీ.శ.లద్దిపీర్ల నరసింహ గౌడ్ దశదిన కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కుంటి నాగరాజు, గాలి అనిల్ కుమార్; కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మహిళా మోర్చా మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలిగా తిరువేంగల్ లక్ష్మి

ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి: మేడ్చల్ జిల్లా మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలిగా నాగారం మున్సిపల్ కౌన్సిలర్ తిరువేంగల్‌ల క్ష్మి, ప్రధాన కార్యదర్శులుగా సుజాత నాయ క్, సంధ్యారెడ్డిలను బిజెపి జిల్లా అధ్యక్షుడు విక్రమ్‌రెడ్డి నియమించారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ రానున్న స్థానిక ఎన్నికలతో పాటు అన్ని ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల విజయానికి పాటు పడుతానని లక్ష్మి తెలిపారు.

క్రీడ

చరిత్ర సృష్టించిన శుభ్‌మన్ గిల్!

టీమిండియా తాత్కలిక సారథి శుభ్‌మన్ గిల్ చరిత్ర సృష్టించాడు. విదేశీ గడ్డపై ఓ ద్వైపాక్షిక సిరీస్‌లో వరుసగా నాలుగు విజయాలు సాధించిన తొలి భారత కెప్టెన్‌గా రికార్డ్ సాధించాడు. జింబాబ్వే పర్యటనలోని ఐదు టీ20ల సిరీస్‌ను 4–1తో కైవసం చేసుకోవడం ద్వారా ఈ ఫీట్ సొంతం చేసుకున్నాడు. ఈ పర్యటనను ఓటమితో ప్రారంభించిన టీమిండియా.. తర్వాత వరుసగా నాలుగు మ్యాచ్‌లు గెలిచింది. ఆదివారం జరిగిన ఆఖరి మ్యాచ్‌లో 42 పరుగులతో గెలిచి ఈ పర్యటనను విజయంతో ముగించింది. భారత టీ20 జట్టుకు 14వ కెప్టెన్ అయిన శుభ్‌మన్ గిల్.. రోహిత్ శర్మ(50), ధోనీ(42), విరాట్ కోహ్లీ(32), హార్దిక్ పాండ్యా(10), సూర్యకుమార్ యాదవ్(5) తర్వాత అత్యధిక విజయాలు సాధించిన భారత కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ రికార్డ్ సాధించాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 167 పరుగులు చేసింది. సంజూ శాంసన్(45 బంతుల్లో ఫోర్, 4 సిక్స్‌లతో 58) హాఫ్ సెంచరీతో రాణించగా.. శివమ్ దూబే(12 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 26) మెరుపులు మెరిపించాడు. జింబాబ్వే బౌలర్లలో బ్లెస్సింగ్ ముజరబని రెండు వికెట్లు తీయగా.. సికందర్ రాజా, బ్రాండన్ మవుతా తలో వికెట్ తీసారు. అనంతరం లక్ష్యచేధనకు దిగిన జింబాబ్వే ముఖేష్ కుమార్ ధాటికి 125 పరుగులకే కుప్పకూలింది. జింబాబ్వే బ్యాటర్లలో డియోన్ మైర్స్(32 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 34), మరుమని(24 బంతుల్లో 5 ఫోర్లతో 27), ఫరాజ్ అక్రమ్(13 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 27) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో ముఖేష్ కుమార్ నాలుగు వికెట్లు తీయగా.. తుషార్ దేశ్‌పాండే, వాషింగ్టన్ సుందర్, అభిషేక్ శర్మ తలో వికెట్ పడగొట్టారు. శివమ్ దూబే(2/25) రెండు వికెట్లు తీసాడు.

తప్పుచేశా.. క్షమించండి : హర్భజన్

దేశంలో 1.2 బిలియన్ దివ్యాంగులకు టీమిండియా దిగ్గజ స్పిన్నర్ హర్భజన్ సింగ్ క్షమాపణలు చెప్పాడు. ఎవరి మనోభావాలను కించపర్చడం తన ఉద్దేశం కాదని, తెలియక జరిగిన తప్పుకు మన్నించాలని కోరాడు. వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ 2024 టైటిల్ నెగ్గిన జోష్‌లో హర్భజన్ సింగ్‌తో పాటు యువరాజ్ సింగ్, సురేశ్ రైనా చేసిన ఓ ఇన్‌స్టాగ్రామ్ రీల్‌పై దివ్యాంగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దేశం మొత్తం హీరోలుగా పరిగణించే వ్యక్తులు ఇంతలా దిగజారుతారా? అని మండిపడుతున్నారు. ప్రస్తుతం ఈ వ్యవహారం సోషల్ మీడియా వేదికగా తీవ్ర చర్చనీయాంశమైంది. వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ 2024 టైటిల్ గెలిచిన అనంతరం యువరాజ్ సింగ్, హర్భజన్ సింగ్, సురేశ్ రైనా.. బాలీవుడ్ మూవీ 'బ్యాడ న్యూస్'లోని తౌబా తౌబా హుక్ స్టెప్‌ను ఇమిటేట్ చేస్తూ రీల్ చేశారు. ఇందులో వారు నడుము పట్టుకుని, కుంటుకుంటూ నడుస్తూ కనిపించారు. ఈ వీడియోను సోషల్ మీడియా వేదికగా షేర్ చేస్తూ.. '15 రోజుల లెజెండ్స్ క్రికెట్ తర్వాత మా శరీరాలు కూడా తౌబా తౌబా అయ్యాయి. శరీరంలో ప్రతీ అవయవం నొప్పిగా ఉంది. ఇది మా వెర్షన్ 'తౌబా తౌబా' అంటూ రాసుకొచ్చారు. ఈ వీడియోను బాలీవుడ్ నటులు విక్కీ కౌశల్, కరణ్‌కు ట్యాగ్ చేశారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. దీనిపై అభిమానులు సానుకూలంగా కామెంట్లు చేయగా.. దివ్యాంగుల హక్కుల కార్యకర్తలు మాత్రం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇది దివ్యాంగుల మనోభావాలను దెబ్బతీయడమేనని విమర్శిస్తున్నారు. ఎవరి మనోభావాలను దెబ్బతీయాలని ఆ వీడియో తీయలేదని, 15 రోజులు ఆడిన తర్వాత నొప్పులతో తమ శరీరాలు అలా అయ్యాయని చెప్పే ప్రయత్నం చేశామన్నాడు. తెలియక జరిగిన తప్పుకు మన్నించాలని కోరాడు. ఎవరి మనోభావాలను దెబ్బతీయడం మా ఉద్దేశం కాదు. ప్రతీ ఒక్కరిని మేం గౌరవిస్తాం. ఈ టోర్నీ ఆడిన తర్వాత మా నొప్పుల బాధను తెలియజేసేందుకే ఈ వీడియో చేశాం. ఎవర్ని కించపర్చడం మా ఉద్దేశం కాదు. ఎవరైనా మేం తప్పు చేశామని భావిస్తే వారందరికి మా క్షమాపణలు. ఈ విషయాన్ని ఇక్కడితో వదిలేయండి.'అని సుదీర్ఘ పోస్ట్‌లో రాసుకొచ్చాడు.

ధోనీ జిడ్డు బ్యాటింగ్‌తోనే 2019 ప్రపంచకప్‌లో

టీమిండియా ఓడింది: గంగూలీ

భారత క్రికెట్‌లో అత్యంతగా బాధపెట్టే సందర్భం ఏదైనా ఉందా? అంటే అది 2019 వన్డే ప్రపంచకప్ సెమీఫైనల్ ఓటమి. న్యూజిలాండ్‌తో జరిగిన ఆ మ్యాచ్‌లో భారత్ 18 పరుగుల తేడాతో ఓడి టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఆ టోర్నీ అసాధారణ ప్రదర్శనతో సెమీఫైనల్ చేరిన టీమిండియా.. తప్పక గెలవాల్సిన ఆ మ్యాచ్‌లో మాత్రం దారుణంగా విఫలమైంది. వర్షం కారణంగా రెండు రోజుల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లకు 239 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య సాధనకు దిగిన భారత్.. మ్యాట్ హెన్రీ ధాటికి 24 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. రిషభ్ పంత్, హార్దిక్ పాండ్యా ఆచితూచి ఆడుతూ ఇన్నింగ్స్ నిర్మించే ప్రయత్నం చేశాడు. కానీ భారీ షాట్స్ ఆడే క్రమంలో ఇద్దరూ ఔటయ్యారు. దాంతో భారత్ 92 పరుగులకే 6 వికెట్లు కోల్పోయిన టీమిండియా ఓటమి అంచున నిలిచింది. ఈ పరిస్థితుల్లో రవీంద్ర జడేజా, మహేంద్ర సింగ్ ధోనీ అసాధారణ బ్యాటింగ్‌తో టీమిండియా శిబిరంలో ఆశలు రేకెత్తించారు. టీమిండియా 221 పరుగులకే కుప్పకూలి టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఈ మ్యాచ్‌కు కామెంటేటర్‌గా వ్యవహరించిన సౌరవ్ గంగూలీ.. ధోనీ వ్యూహాన్ని తీవ్రంగా తప్పుబట్టాడు. ధోనీ ఏం చేస్తున్నాడో తనకు అర్థం కావడం లేదన్నాడు. మాటలు రావడం లేదని తన వ్యాఖ్యానంలో చెప్పుకొచ్చాడు. అతని జిడ్డు బ్యాటింగ్ కారణంగానే ఈ మ్యాచ్‌లో టీమిండియా ఓటమిపాలైందని చెప్పుకొచ్చాడు. ధాటిగా ఆడాల్సిన స్థితిలో సింగిల్స్ తీయడం ఏంటని అసహనం వ్యక్తం చేశాడు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి. ధోనీ రనౌట్ కాకుంటే మ్యాచ్ గెలిపించేవాడని అతని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. అప్పటికే భారత్ 10 బంతుల్లో24 పరుగులు చేయాలి. ధోనీ ఔటవ్వకపోయి ఉంటే... ఫలితం భారత్‌కు అనుకూలంగా ఉండేది. చివరి 10 బంతుల్లో మూడు సిక్స్‌లు బాదినా టీమిండియా సునాయసంగా గెలిచేది.

రీల్

గేమ్ ఛేంజర్,దేవర.. రెండింటిలోనూ ఒకటే!

ప్రస్తుతం టాలీవుడ్ లో తెరకెక్కుతున్న ప్రెస్టీజియస్ ప్రాజెక్టుల్లో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న 'గేమ్ ఛేంజర్', మ్యాన్ ఆఫ్ మాసెస్ జూ.ఎన్టీఆర్ నటిస్తున్న దేవర సినిమాలపై ఎలాంటి అంచనాలు క్రియేట్ అయ్యాయో అందరికీ తెలిసిందే. గేమ్ ఛేంజర్ సినిమాను తమిళ స్టార్ డైరెక్టర్ శంకర్ తెరకెక్కిస్తుండగా, దేవర సినిమాను కొరటాల శివ డైరెక్ట్ చేస్తున్నారు. ఈ రెండు సినిమాలపై కూడా అభిమానులు పూర్తి కాన్ఫిడెంట్ గా ఉన్నారు.

అయితే, ఈ రెండు సినిమాల్లోనూ ఓ పాయింట్ సిమిలర్ గా ఉండటం ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్ గా మారింది. ఈ రెండు సినిమాల్లో కూడా హీరోలు రెండు విభిన్న పాత్రల్లో నటిస్తున్నారు. గేమ్ ఛేంజర్ లో రామ్ చరణ్ తండ్రి, కొడుకు పాత్రల్లో నటిస్తున్నాడు. తండ్రిగా రైతు పాత్రలో, కొడుకుగా ఐఏఎస్ ఆఫీసర్ పాత్రలో చరణ్ యాక్ట్ చేస్తున్నాడు. అటు దేవర సినిమాలోనూ తండ్రీకొడుకుల పాత్రలో తారక్ కనిపిస్తాడు.

ఇక ఈ రెండు సినిమాల్లోనూ తండ్రికి అన్యాయం చేసినవారిపై కొడుకు పగతీర్చుకునే అంశాన్ని మనకు చూపించబోతున్నారు. ఈ రెండు సినిమాల నేపథ్యం వేరైనా, కథలోని పాయింట్ ఒకటే అని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ఇక గేమ్ ఛేంజర్ మూవీ సింగిల్ పార్ట్ లో వస్తుండగా, దేవర రెండు పార్ట్ లలో రిలీజ్ కానుంది.

'రాజమౌళి ఫ్యాన్స్'కి సర్ ప్రైజింగ్ న్యూస్ ?

'మహేష్ బాబు' బర్త్ డే సందర్భంగా ఆగస్టు 9న రాజమౌళి మహేష్ బాబు సినిమా అప్ డేట్ రాబోతోందని ఇప్పటికే వార్తలు వైరల్ అయ్యాయి. ఆ రోజున ఈ మూవీ కాస్ట్సెస్ట్ వీడియోని రిలీజ్ చేస్తారని బాగా ప్రచారం జరుగుతుంది. ఈ ప్రచారం గోల ఎలా ఉన్నా.. ఇప్పుడు మరో వార్త రాజమౌళి ఫ్యాన్స్ కి ఫుల్ కిక్ ను ఇస్తోంది. ఇంతకీ, ఆ వార్త ఏమిటో తెలుసా ?, ఈ పాన్ వరల్ సినిమాను రాజమౌళి మూడు భాగాలుగా తెరకెక్కించబోతున్నారని.. మొదటి భాగంలో మహేష్ హీరో కాగా, మిగిలిన భాగాల్లో మరో ఇద్దరు స్టార్స్ నటిస్తారని ఈ వార్త సారాంశం. గ్రాఫిక్స్ కు అధిక ప్రాధాన్యం ఉన్నందున రాజమౌళి ఈ నిర్ణయం తీసుకున్నారట. మరి ఇది నిజమో.. కాదో.. చూడాలి. ఇక తాను ఈ సినిమా మ్యూజిక్ వర్క్ ను ఆగస్టులో స్టార్ట్ చేస్తా' అని ఎం.ఎం. కీరవాణి చెప్పిన సంగతి తెలిసిందే. మరోవైపు క్యారెక్టర్ ఆర్టిస్ట్ ల ఎంపిక విషయంలో రాజమౌళి టెస్ట్ షూట్స్ చేస్తున్నాడు. అన్నట్టు ఈ సినిమా ఈ సెప్టెంబర్ నుంచి రెగ్యులర్ షూటింగ్ జరుపుకోనుందని ఇండస్ట్రీ టాక్. ఇప్పటికే మహేశ్ వర్క్ షాప్పు హాజరవుతుండగా.. అల్యూమినియం ఫ్యాక్టరీలో సెట్స్ నిర్మాణం కూడా జరుగుతోంది.



'విశ్వం' కోసం ప్రభాస్ వాయిస్ ఓవర్ ?

యాక్షన్ హీరో గోపీచంద్ కొత్త చిత్రం 'విశ్వం' పై ఓ క్రేజీ న్యూస్ వినిపిస్తోంది. శ్రీను వైట్ల దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాలో గోపీచంద్ పాత్రను ప్రభాస్ తన వాయిస్ ఓవర్ తో పరిచయం చేయబోతున్నారు. సినిమాలో గోపీచంద్ పాత్ర గురించి కొన్ని చోట్ల ఓ వాయిస్ ఓవర్ వస్తూ ఉంటుందని.. ఈ వాయిస్ ఓవర్ ను ప్రభాస్ చెప్పబోతున్నాడని టాక్. పైగా ప్రభాస్ వాయిస్ ఓవర్ సినిమా పై బలమైన ముద్రను వేస్తోందని తెలుస్తోంది.గోపీచంద్ ప్రభాస్ మంచి స్నేహితులు. అందుకే, ప్రభాస్ 'విశ్వం' సినిమా కోసం తన వాయిస్ ను వినిపించబోతున్నాడు. ఇప్పటికే ప్రేక్షకుల్లో 'విశ్వం' సినిమాకి మంచి బజ్ ను క్రియేట్ చేసింది. ఈ సినిమాలో కావ్య తాపర్ హీరోయిన్ గా నటిస్తోండగా.. చేతన్ భరద్వాజ్ ఈ సినిమాకు సంగీతాన్ని అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టిజి.విశ్వప్రసాద్ ప్రొడ్యూస్ చేస్తున్నారు

దూకుడు' యుఎస్ డిస్ట్రిబ్యూటర్ హరీష్ సజ్జ కన్నుమూత

సినీ పరిశ్రమలో మరో విషాదం నెలకొంది. అమెరికాలో పలు బ్లాక్ బస్టర్ చిత్రాలకు డిస్ట్రిబ్యూటర్ గా వ్యవహరించిన ఫికస్ కు చెందిన హరీష్ సజ్జ ఆకస్మికంగా మృతిచెందారు. గుండెపోటు కారణంగా హరీష్ సజ్జ మరణించారు.2006లో జూ.ఎన్టీఆర్ నటించిన రాఖీ సినిమాతో డిస్ట్రిబ్యూటర్ గా మారిన హరీష్ సజ్జ దశాబ్ద కాలం పాటు సక్సెస్ ఫుల్ డిస్ట్రిబ్యూటర్ గా పలు సినిమాలను రిలీజ్ చేశారు. దూకుడు, సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు, రోబో, రేసుగుర్రం, 1నేనొక్కడినే, జనతా గ్యారేజ్ వంటి పలు బ్లాక్ బస్టర్ చిత్రాలను ఆయన డిస్ట్రిబ్యూట్ చేశారు. దూకుడు సినిమాతో అమెరికాలో తొలి 1 మిలియన్ డాలర్ మూవీని అందుకున్నారు.ఇటీవల కాలంలో ఆయన డిస్ట్రిబ్యూషన్ కు దూరంగా ఉంటూ వచ్చారు. అట్లాంటాలో నివాసముంటున్న హరీష్ సజ్జ హార్ట్ ఎటాక్ తో మృతి చెందారనే వార్త తెలుసుకుని పలువురు డిస్ట్రిబ్యూటర్లు, సినీ ప్రముఖులు సంతాపం తెలిపారు.

డికె శివకుమార్‌కు సుప్రీంలో ఎదురుదెబ్బ

ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో పిటిషన్ కొట్టివేత

న్యూఢిల్లీ : కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆదాయానికి మించిన ఆస్తుల వ్యవహారంలో తనపై నమోదైన సిబిఐ కేసును కొట్టేయాలంటూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. దీనిపై కర్ణాటక హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల్లో తాము జోక్యం చేసుకోలేమని ధర్మాసనం వెల్లడించింది. డికె పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు తెలిపింది. 2013–18 మధ్య అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో శివకుమార్ మంత్రిగా వ్యవహరించారు. ఆ సమయంలో డికె సంపాదనలో రూ.74 కోట్లు లెక్కకు మించిన ఆదాయం ఉందని ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలోనే ఆయన నివాసం, ఆఫీసుల్లో ఐటి శాఖ సోదాలు జరిపి కొంత మొత్తాన్ని స్వాధీనం చేసుకుంది. అనంతరం ఈ వ్యవహారంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మనీలాండరింగ్ దర్యాప్తు చేపట్టింది. ఇడి విచారణ ఆధారంగా 2020లో సిబిఐ ఆయనపై కేసు నమోదు చేసింది. ఈ కేసును సవాల్ చేస్తూ శివకుమార్ 2021లో కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. అప్పట్లో దీనిపై ఉన్నత న్యాయస్థానం కొంతకాలం మధ్యంతర స్టే విధించింది. ఈ క్రమంలోనే సిబిఐ కేసును కొట్టేయాలంటూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను గతేడాది అక్టోబరులో హైకోర్టు కొట్టేసింది. అంతేగాక.. దీనిపై దర్యాప్తు చేసి మూడు నెలల్లోగా నివేదిక అందివ్వాలని సిబిఐని ఆదేశించింది. ఈ తీర్పుపై డికె సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. ఆయనకు ఎలాంటి ఉపశమనం లభించలేదు. ఆయన క్వాష్ పిటిషన్‌ను కోర్టు సోమవారం కొట్టేసింది.

డిగ్రీల వల్ల ఉపయోగం లేదు..

పంక్చర్ షాప్ తెరవండి: బిజెపి ఎమ్మెల్యే



భోపాల్: ఒక బిజెపి ఎమ్మెల్యే విద్యార్థులకు వింత సలహా ఇచ్చారు. డిగ్రీల వల్ల ఏ ఉపయోగం లేదన్నారు. ఈ నేపథ్యంలో పంక్చర్ షాప్ తెరుచుకోవాలని స్టూడెంట్స్‌కు సూచించారు. బిజెపి పాలిత మధ్యప్రదేశ్‌లో ఈ సంఘటన జరిగింది. గుణ అసెంబ్లీ నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే పన్నాలాల్ షాక్యా ఆదివారం 'పిఎం కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్' ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాగా, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. డిగ్రీలు పొందడం వల్ల ఏమీ లాభం లేదని తెలిపారు. విద్యార్థులు జీవనోపాధి పొందేందుకు మోటార్‌సైకిల్ పంక్చర్ రిపేర్ దుకాణాన్ని తెరవాలని సూచించారు. 'మేం ఈరోజు పిఎం కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ప్రారంభిస్తున్నాం. ఈ కాలేజీ డిగ్రీలతో ఏమీ జరుగదు. ఒక వాక్యాన్ని గుర్తుంచుకోవాలని నేను ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేస్తున్నా. డిగ్రీలకు బదులుగా, జీవనోపాధి కోసంమోటార్‌సైకిల్ పంక్చర్ రిపేర్ షాప్ తెరవండి'అని అన్నారు.ఈవీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో బిజెపి ఎమ్మెల్యే వ్యాఖ్యలపై విమర్శలు వెల్లువెత్తాయి.

అడవులను కూడా వదల్లేదు: చంద్రబాబు

అమరావతి: గత ఐదేళ్లలో వైసిపి నేతలు సహజ వనరులను దోపిడీ చేశారని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్వజమెత్తారు. అడవులను కూడా గత ప్రభుత్వం ధ్వంసం చేసిందని అన్నారు. గత ప్రభుత్వంలో సహజవనరుల దోపిడీపై సచివాలయంలో చంద్రబాబు శ్వేతపత్రం విడుదల చేశారు. వైసిపి హయాంలో భూములు, ఖనిజాలు, అటవీ సంపదను దోచేశారని విమర్శించారు. 'కొత్త విధానం ఏర్పాటు చేసుకొని మరీ దోపిడీ చేశారు. విశాఖ, ఒంగోలు, చిత్తూరులో భూకబ్జాలకు పాల్పడ్డారు. ఇళ్ల నిర్మాణం పేరుతో దందా చేశారు. 23 పార్టీ కార్యాలయాల పేరుతో అక్రమాలకు పాల్పడ్డారు. వైసిపి నేతలు, కార్యకర్తలకు అసైన్డ్ భూములు అప్పగించారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టం పేరుతో భూ దోపిడీకి కుట్రపన్నారు.'' అని చంద్రబాబు మండిపడ్డారు.

ముందే స్థలం కొని.. అనేక రెట్ల పరిహారం

'విశాఖలోని రామానాయుడు స్టూడియో భూములు కొట్టేసేందుకు విఫలయత్నం చేశారు. వృద్ధాశ్రమానికి ఇచ్చిన హయగ్రీవ ల్యాండ్స్‌ను కూడా కొట్టేశారు. దస్పల్లా భూములను కాజేసి ఇళ్లు కట్టారు. మాజీ ఎంపి ఎంవివి అనేక భూ అక్రమాలకు పాల్పడ్డారు. ఒంగోలులో నకిలీ పత్రాలతో రూ.101 కోట్ల ఆస్తి కాజేసేందుకు యత్నించారు. ఒంగోలు భూ కబ్జాలపై కేసులు నమోదు చేసి విచారణ చేపట్టాం. తిరుపతి, రేణిగుంటలోని మఠం భూములను కొట్టేశారు. తిరుపతి జిల్లాలో భూ అక్రమాలకు లెక్కే లేదు. 22ఏ పెట్టి భూ అక్రమాలు చేశారు. చిత్తూరులో 782 ఎకరాలు కాజేసేందుకు ప్రయత్నించారు. పుంగనూరులో 982 ఎకరాలను పట్టా చేయించుకున్నారు. పేదవారి అసైన్డ్ భూములను లాక్కున్నారు. హౌసింగ్ కాలనీ ఎక్కడ రావాలో వైసిపి నేతలే నిర్ణయించేవారు. ముందే స్థలం కొనేవారు.. అనేక రెట్ల పరిహారం కొట్టేసేవారు. గ్రామాల్లో ఉండే ఖాళీ భూములను ఆక్రమించారు. నివాసయోగ్యం కాని ఆవ భూములను ఇళ్లకు కేటాయించారు. అక్రమంగా భవనాలు కట్టేశారు. ప్రశ్నించే వారిపై దాడులు చేశారు. 13,800 ఎకరాలను వైకాపా ప్రభుత్వం ఆ పార్టీ నేతలకు ధారాదత్తం చేసింది. వైసిపి నేతలు తక్కువ ధరకు 40 వేల ఎకరాలు కొన్నారు. అధికారులను బెదిరించి భూములకు పట్టాలు తెచ్చుకునేవారు. '' అని చంద్రబాబు ఆరోపించారు.

గుజరాత్‌లోని ల్యాండ్ గ్రాబింగ్ చట్టాన్ని తెస్తాం

'భూహక్కు పత్రం పేరుతో ప్రచారానికి రూ.13 కోట్లు ఖర్చు చేశారు. భూముల రీసర్వే పేరుతో జగన్ చిత్రం ముద్రించుకున్నారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టం మేరకు ప్రైవేటు వ్యక్తులను నియమించవచ్చు. ఎంతో అహంభావంతో ల్యాండ్ టైటిలింగ్ చట్టం తెచ్చారు. ఆ చట్టం దురుద్దేశాలను ప్రజలు గ్రహించారు. ఒకసారి భూములను చెక్ చేసుకోవాలని ప్రజలను కోరుతున్నా. భవిష్యత్‌లో భూ కబ్జా చేయాలంటే భయపడేలా చేస్తాం. భూములు, ఆస్తులు కబ్జాకు గురైతే ప్రభుత్వానికి ఫిర్యాదు చేయాలి. గుజరాత్‌లో ఉన్న ల్యాండ్ గ్రాబింగ్ చట్టాన్ని ఇక్కడా తీసుకొస్తాం. తాము భూమి యజమానులమని కబ్జాదారులే నిరూపించుకోవాలి.'' అని చంద్రబాబు అన్నారు.

ఇసుక దందాలో రూ.9,750 కోట్లు కొట్టేశారు

'మైనింగ్, క్వారీ లీజుల్లో అనేక అక్రమాలకు పాల్పడ్డారు. బెదిరింపులు, భారీ జరిమానాలతో అనేక గనులు కొల్లగొట్టారు. ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్ నిబంధనలకు తూట్లు పొడిచారు. నిబంధనలు ఉల్లంఘించి గనులు తవ్వేశారు. అధికారులను డిప్యుటేషన్‌పై తెచ్చుకొని అక్రమాలకు పాల్పడ్డారు. ఇసుక తవ్వకాల్లో ప్రైవేట్ ఏజెన్సీలను తెచ్చారు. అక్రమంగా భారీ యంత్రాలు వాడారు. తవ్వకాల కోసం నదులు, కాలువలపై రోడ్లు వేశారు. ఇసుక దందాను ప్రశ్నించే వారిపై అట్రాసిటీ కేసులు పెట్టారు. కృష్ణా, గుంటూరు, గోదావరి జిల్లాల్లో భారీ ఇసుక దందాలు జరిగాయి. వైకాపా నేతలకు కప్పం కట్టలేక అనేక మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇసుక దందాలో రూ.9,750 కోట్లు కొట్టేశారు.

అడవులను మింగిన అనకొండలను శిక్షిస్తాం

పర్యావరణాన్ని దెబ్బతీస్తే భావితరాలు దెబ్బతింటాయని చంద్రబాబు అన్నారు. ప్రకృతి సంపద ప్రజలకు చెందాలన్నారు. 'గనుల బాధితులు ముందుకు రావాలి. ప్రభుత్వానికి ఫిర్యాదు చేయాలి. అమరావతి రోడ్డుపై ఉన్న మట్టిని తవ్వుకొని పోయారు. ఎర్రచందనం దొంగ రవాణా కోసం అక్రమాలకు పాల్పడ్డారు. ఎర్రచందనాన్ని అక్రమంగా చైనాకు పంపారు. ఎర్రచందనం టాస్క్‌ఫోర్స్ సిబ్బందిని తగ్గించారు. స్మగ్లర్లను ప్రోత్సహించారు. రుషికొండలో రూ.500 కోట్లతో ప్యాలెస్ కట్టారు. రుషికొండ కట్టడాలు.. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడమే. భీమిలి ఎర్రమట్టి దిబ్బల్ని పూర్తిగా మింగేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ భూముల పరిరక్షణకు ప్రజలంతా కలిసి రావాలి. భూగర్భ ఖనిజ సంపద సమాజహితానికి వినియోగించాలి. అడవులను మింగేసిన అనకొండలను శిక్షిస్తాం.'' అని చంద్రబాబు అన్నారు.

అమెరికాలో రాజకీయ హింస ముప్పు

అమెరికా దేశంలో రాజకీయ హింస ముప్పు పెరుగుతోందని, దానిని చల్లబర్చడానికి ఇదే సరైన సమయమని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ అన్నారు. మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై కాల్పులపై వైట్ హౌజ్‌లోని ఓవల్ ఆఫీస్ నుంచి బైడెన్ ప్రసంగించారు. దేశంలో రాజకీయ ప్రయోజనాలు ఎంత ఉచ్ఛస్థితికైనా వెళ్లే అవకాశం ఉందని, కానీ హింసకు దారితీసే వరకు దిగజారొద్దని హెచ్చరించారు. ఇలాంటి ఘటనలు సర్వ సాధారణంగా మారేందుకు ఎట్టి పరిస్థితుల్లో కూడా అనుమతించేది లేదని స్పష్టం చేశారు. మిల్వాకీలో రం రిపబ్లికన్ పార్టీ నేషనల్ కన్వెన్షన్ ప్రారంభం కానున్నట్లు బైడెన్ గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ట్రంప్ అధ్యక్ష అభ్యర్థిత్వాన్ని ఆయన పార్టీ అధికారికంగా ఖరారు చేయనుంది. దీంతో ఆ కార్యక్రమంలో తనతో పాటు డెమోక్రాటిక్ పార్టీపై విమర్శలు ఉంటాయని తెలిపారు. దేశ భవిష్యత్తుపై వారి ప్రణాళికలేంటో కూడా వివరిస్తారని అన్నారు. మరోవైపు తాను కూడా ఎన్నికల ప్రచారంలో భాగంగా దేశవ్యాప్తంగా పర్యటిస్తున్నట్లు బైడెన్ తెలిపారు. ఈ నేపథ్యంలో రాజకీయ వేడి రాజుకోవడం సహజమని గుర్తుచేశారు. కానీ అది శ్రుతిమించకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. మనం శత్రువులం కాదని, సహోదరులమని బైడెన్ పేర్కొన్నారు. చివరకు మన విభేదాలను బ్యాలెట్ బాక్సుల ద్వారా తేల్చుకుంటామని వివరించారు. ఈ ఘటనపై వేగంగా, సమగ్ర దర్యాప్తు జరుపుతామని హామీ ఇచ్చారు. కాల్పులకు తెగబడిన దుండగుడి లక్ష్యం, అతడి గుర్తింపునకు సంబంధించి ప్రజలు తొందరపడి ఎలాంటి అంచనాలకు రావొద్దని విజ్ఞప్తి చేశారు.

16 నెలల గరిష్ఠానికి చేరిన ద్రవ్యోల్బణం

ధరల పెరుగుదలే కారణమన్న మంత్రిత్వ శాఖ..!

న్యూఢిల్లీ : దేశంలో టోకు ద్రవ్యోల్బణం 16 నెలల గరిష్ఠ స్థాయికి చేరింది. ఈ ఏడాది జూన్ నాటికి టోకు ద్రవ్యోల్బణం 3.36 శాతానికి చేరగా& అంతకు ముందు నెల మే మాసంలో 2.61శాతంగా ఉన్నది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం.. ఏప్రిల్‌లో టోకు ద్రవ్యోల్బణం 1.26 శాతంగా నమోదైంది. ఆహార పదార్థాలు, ముఖ్యంగా కూరగాయలు, తయారీ వస్తువుల ధరలు గణనీయంగా పెరిగిన నేపథ్యంలో టోకు ద్రవ్యోల్బణం పెరుగుదలకు కారణమైంది. టోకు ధరల సూచీ (WPI) ఆధారంగా జూన్‌లో ద్రవ్యోల్బణం 3.36 శాతంగా ఉందని, ఈ నెలలో ధరలతో ద్రవ్యోల్బణం సైతం పెరిగిందని వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. ఆహార పదార్థాలు, ఆహార ఉత్పత్తి, ముడి చమురు, పెట్రోల్, సహజ వాయువు, ఇతర వస్తువుల పెరుగదలతో పదార్థాల ద్రవ్యోల్బణం జూన్‌లో 10.87శాత